21-4Pg1exHMNWJQE.qxd:21-4Pg1exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1

వనిత గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-4-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 79 పేజీలు: 16 వెల: 6.50

భారతీయ పోరుడి సూట్‌కేసులో **బంగారు ఇటుకలు**

నిర్బంధ హిందీపై ఏకమవుతున్న థాకరేలు 5లో



## నేడు భారత్‌కు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన కుటుంబంతో కలిసి సోమవారం న్యూఢిల్లీకి చేరుకోనున్నారు అయితే, భారత పర్యటనలో ఎక్కువ దృష్టి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు జైపూర్ మరియు ఆగ్రాలోని పర్యాటక ప్రదేశాల సందర్శనలపై ఉంటుంది, వాన్స్ ముగ్గురు పిల్లలు కుమారులు ఇవాన్ మరియు వివేక్ మరియు కుమార్తె మిరాబెల్ వారి తల్లి ఉషా తన మూలాలను గుర్తించిన దేశానికి పరిచయం చేయడం కోసమే అన్నట్లుగా పర్యటన సాగుతోంది. ఈ పర్యటనలో ముఖ్యంగా ప్రధాని మోడీతో సమావేశం ఆతర్వాత సాయంత్రం ప్రధానమంత్రి అధికారిక నివాసంలో ఆతిథ్యం ఇవ్వనున్న విందు మాత్రమేనని అధికారవర్గాలు తెలిపాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా అనేక మంది క్యాబినెట్ మంత్రులు మరియు భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకులు ఈ విందుకు హాజకానున్నారు. వాన్స్ ఇప్పుడు షెడ్యూల్ కంటే కొన్ని గంటలు ఆలస్యంగా రాజధానికి విమానంలో చేరుకుంటారని భావిస్తున్నారు దీనివల్ల కొన్నిసమావేశాలు ఇకపై ప్రణా >>2

# ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

- అంతర్జాతీయ స్థాయికి ఏపి ● సుపరిపాలనతో సూపర్‌సిక్స్ అమలు చేస్తాం
- లక్ష్యాలకు ధీటుగా అమరావతి, పోలవరం నిర్మాణం ● జన్మదిన వేడుకల్లో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సిఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. లక్ష్యాలకు అనుగుణంగా అంతర్జాతీయస్థాయిలో ఎపిని ప్రగతిపథంలో ముందజన నిలుపుదామన్నారు.పది నెలల మన ప్రభుత్వ పాలనలో మనం ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు.రాజధాని అమరావతిని, పోలవరం ప్రాజెక్టును అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా నిర్మించుకుందామన్నారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తన 75వ జన్మదినం సందర్భంగా అభినందనలు తెలిపిన పార్టీ క్యాడర్‌కు, మంత్రులకు, ఎంఎల్‌ఏ, వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులకు ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రజలు అండతోను తమ ప్రభుత్వం అనుకున్న గమ్యాన్ని చేరుకుంటుందన్నారు. అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే. మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవు తున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.

ఈ లక్ష్యాలనువేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. అసాధారణ, వేగ వంతమైన పనితీరు చూపితే తప్ప...విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పని చేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. పీపుల్ ఫస్ట్ విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సిఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. 2029 కల్లా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో 11 వేలకు పైగా ఈవీ బస్సులను ప్రవేశ పెట్టాలని భావిస్తున్నట్టు, అలాగే రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లపైనా రూఫ్ టాప్ సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్ధతుల వైపు తీసుకువెళ్లాలని సిఎం సూచించారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి..వారిని ప్రోత్సహించాలన్నారు. ఏపి పంటలకు ఎంత మొత్తంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు...వాటి ప్రభావం వంటి అంశాలపై సమాచారం సేకరించాలన్నారు. మితిమిరినస్థాయిలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలన్నారు. పురుగు మందులతో పాటు డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు. తద్వారా తక్కువ ఎరువులు, పురుగు మందులతో సాగు సాధ్యం అవుతుందని >>2

# గుజరాత్‌లో మంత్రి నారాయణ

### అమరావతి నిర్మాణంలో భాగంగా పలు కట్టడాలు, నగరాల సందర్శన

### అమ్మదాబాద్‌లో గిఫ్ట్ సిటీ, సెప్ట్, సబర్మతి రివర్ ఫ్రంట్ పరిశీలన..

### మంత్రి వెంట సిఆర్‌డిఎ, ఎడిసి అధికారులు



ఏక్తానగర్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహం వద్ద మంత్రి నారాయణ, అధికారుల బృందం

**విజయవాడ ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్నారు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ..అమరావతిలో భారీ భవనాల నిర్మాణాల కోసం ముంబయి, ఢిల్లీలో పర్యటించారు...తాజాగా గుజరాత్‌లో రెండు రోజుల పర్యటనకు వెళ్లారు మంత్రి నారాయణ...ఈ పర్యటనలో మంత్రివెంట సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు,అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు ఉన్నారు.మొదటి రోజు ఉదయం అహ్మదాబాద్ చేరుకున్న మంత్రి బృందానికి గుజరాత్ రాష్ట్ర అధికారులు ఘన స్వాగతం పలికారు. అహ్మదాబాద్ నుంచి బస్సులో ఏక్తానగర్ చేరుకున్నారు..ఏక్తానగర్‌లో ప్రపంచంలోనే అతిపెద్దదైన సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని పరిశీలించారు. 597 అడుగుల ఎత్తుతో ప్రపంచంలోనే అతి భారీ విగ్రహం నిర్మాణం ఏ విధంగా జరిగింది, ఎలాంటి సాంకేతికత ఉపయోగించారు, విగ్రహం తయారీలో ఎలాంటి నిర్మాణ సామాగ్రి ఉపయోగించారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత స్థానిక అధికారులతో పాటు పటేల్ విగ్రహ నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా పూర్తి సమాచారాన్ని మంత్రి బృందానికి వివరించారు. నర్మదా నది ఒడ్డున ఉన్న ఈ విగ్రహం నిర్మాణం అధ్యయనం ద్వారా అమరావతిలో నిర్మించదలచిన పలువిగ్రహాలపై ఒక స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహంతోపాటు మరికొంతమంది ప్రముఖుల భారీ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దాంట్లో భాగంగానే వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించింది మంత్రిబృందం. విగ్రహం పరిశీలనతో పాటు దానికి అనుగుణంగా నిర్మించిన మరిన్ని కట్టడాలను మంత్రి బృందం పరిశీలించింది.

ఆ తర్వాత మధ్యాహ్నం ఏక్తానగర్ నుంచి అహ్మదాబాద్ శివారులోని గాంధీనగర్ జిల్లాలో ఉన్న గిఫ్ట్ సిటీని మంత్రి బృందం సందర్శించింది. దేశంలోనే మొదటి ఇంటర్నేషనల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సెంటర్‌గా గిఫ్ట్ సిటీ ఉంది.మొత్తం 866 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గిఫ్ట్ సిటీలో ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)తో పాటు అనేక సంస్థలు, కంపెనీలు, బ్యాంక్‌లు, ఫిన్ టెక్ సంస్థలు >>2

# క్రీడల కోటా 3%కి పెంపు

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ, ఏప్రిల్ 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో స్పోర్ట్స్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం మూడు శాతానికి పెంచింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విడుదల చేశారు.అర్హత కలిగిన ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎపిపిఎస్‌సి, సెలక్షన్ బోర్డులు నిర్వహించే పరీక్షలతో సంబంధం లేకుండా రాష్ట్రస్థాయి కమిటీ ఆమోదించిన తుది మెరిట్ ఆధారంగా సంబంధిత శాఖలు నియమిస్తాయని పేర్కొన్నారు. సంబంధిత శాఖల నుంచి క్రీడా కోటాలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ రాగానే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఎమ్‌డి క్రీడాకారుల నుంచి దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ప్రస్తుతం రెండు శాతంగా ఉన్న రిజర్వేషన్‌ను మూడు శాతానికి పెంచారు. మొత్తం 65 ఆటల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఈ రిజర్వేషన్ వర్తిస్తుంది. ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగం సంస్థలు, యూనిఫాం సర్వీస్ అయిన పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖల్లో హారిజెంటల్‌గా రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎపిపిఎస్‌సి, సెలక్షన్ బోర్డులు నిర్వహించే పరీక్షలతో సంబంధం లేకుండా రాష్ట్రస్థాయి కమిటీ ఆమోదించిన తుది మెరిట్ ఆధారంగా సంబంధిత శాఖలు నియమిస్తాయని పేర్కొన్నారు. సంబంధిత శాఖల నుంచి క్రీడా కోటాలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ రాగానే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఎమ్‌డి క్రీడాకారుల నుంచి దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. దరఖాస్తు పంపే క్రీడాకారులు అతను పాల్గొన్న క్రీడ పేరు, సాధించిన మెడల్స్ వంటి వివరాలను నింపాలి.

ఇలావచ్చిన దరఖాస్తులను స్క్రీనింగ్‌కమిటీ ఉంటుందని ఉత్తర్వుల్లోపేర్కొన్నారు. ఈ కమిటీకి ఛైర్మన్‌గా శాప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎఒ) ఉంటారు. ఈ కమిటీ 30రోజుల్లో మెరిట్ జాబి తాను సిద్ధం చేసి రాష్ట్రస్థాయి కమిటీకి వెంటనే అందించాలి. యువజన,సర్వీసులు, స్పోర్ట్స్ శాఖ ప్రత్యేక >>2



## శ్రీహరికోట నుంచి ప్రయోగాల జాతర

### నాలుగు రాకెట్ ప్రయోగాలకు సిద్ధమైన ఇస్రో

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రాకెట్ ప్రయోగాల వేగం పెంచింది. శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి మే, జూన్, జులై నెలల్లో నాలుగు విభిన్న రాకెట్ ప్రయోగాలకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. రాకెట్ల అనుసంధానం పనులు ఒకేసారి చేసుకునే సౌలభ్యాలు షార్‌లో ఉన్నందున ప్రయోగాల పరంపర వేగంగా జరగడానికి ఉపయోగపడుతుంది. తాజాగా శనివారం సాయంత్రం ఇస్రో ప్రకటించిన మేరకు >>2



### పేలుడు సామగ్రి ఘటనపై
## సమగ్ర విచారణ
### - హోంమంత్రి అనిత


**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** బాపట్ల జిల్లాలో భారీగా పేలుడు పదార్థాలు దొరికిన ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. తక్షణం ఈ సంఘటనపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు.హోంమంత్రి అనిత కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఆమె ప్రమాద అంశంపై బాధ్యులను వదిలిపెట్టేది లేదన్నారు. గ్రానైట్ వ్యాపారం ముసుగులో జిలెటెన్ స్టిక్స్ అక్రమ రవాణా చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించామ >>2

## 'ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశాన వాటిక'

### కుల భేదాలకు స్వస్తి పలకండి: మోహన్ భగవత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ఏప్రిల్20:** కుల భేదాలకు స్వస్తి పలకాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ ప్రజలకు పిలుపునిచ్చారు. "ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశానవాటిక' అనే సూత్రానికి అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. దీన్ని పాటిస్తూ సామాజిక సామరస్యానికి కృషి చేయా లని ఆయన కోరారు.

అలీగఢ్‌లో 5 రోజుల పర్యటనలో ఉన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, హిందూ విలువల ప్రాముఖ్యతను చెప్పారు. 'ఈ ప్రపంచంలో శాంతి సాధించడానికంటే ముందు, భారత్ సామాజిక ఐక్యత సాధించడం అవసరం. హిందూ సమాజానికి పునాదిగా



భావించే సంస్కారం (విలువలు), సాంస్కృతిక విలువలు, సంప్రదాయం, నైతిక సూత్రాల పేరుతో ఆ చీకటి లోయల లోతుల్లో పాతుకుపోయిన ఈ సమాజ ఆలోచన తీరును >>2

### తారెత్తిస్తున్న
## ఎండలు
### అల్లాడుతున్న జనం

**విజయవాడ,ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాడ్పుల రోజురోజు ఎక్కువవుతున్నాయి. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి ఉంది.నగరాల్లో ఎటు చూసిన రోడ్లు నిర్మానుష్యంగా కన్పిస్తున్నాయి. ఎండ తీవ్రతకు వృద్ధులు, చిన్నారులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. కీలకంగా మధుమేహం.,రక్తపోటు తదితర ఆరోగ్య సమస్యలతో ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రుల్లో రోగులు అల్లాడుతున్నారు. ఏసీలు ఉన్న వారికి సైతం చల్లదనం నుంచి ఉపశమనం లభించడం లేదు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్లనుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. వడగాడ్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి బయటకు వెళ్లేటపుపడు తలకు టోపీ, ఖర్చీఫ్ కట్టుకోవాలని, గొడుగు ఉపయోగించాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఈ మేరకు >>2

## శ్రీవారి ఆదాయం పెంపునకు కసరత్తు

### డిపాజిట్ల వడ్డీలపై ఫోకస్

### ఆన్‌లైన్ విరాళాలపైనా ప్రత్యేక దృష్టి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న వంతమైన దేవుడుగా ఖ్యాతి చెందిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆదాయం కూడా అదే స్థాయిలో గణనీయంగా చేకూరుతోంది. ఏటేటా భక్తులు మొక్కుబడులుగా కానుకల రూపంలో హుండీకి సమర్పించే ఆదాయం భారీగా వస్తుండటం విశేషం. ఏడుకొండల వెంకన్నకు భక్తులు సమర్పించే కానుకలు, డిపాజిట్ల ద్వారా వడ్డీ ఆదాయాన్ని మరింత పెంచుకోవాలని ఆలో చన చేసి, అందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే ఈ విషయంలో టిటిడి పాలక మండలి, అధికారులు ఏకాభిప్రాయంతో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా తగినవిధంగా నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. గతనెలలో టిటిడి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమో దించిన సందర్భంలోనూ టిటిడి ఛైర్మన్ బిఆం `నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ప్రధానంగా టిటిడికి ఏఏ రూపాలలో ఆదాయం సముపార్జించుకోవచ్చునే దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు. అదే సమ యంలో అనవసర ఖర్చులు, ఇతరత్రా వాటికి నిధులు పంపకం తగ్గించుకోవాలని తెలిపారు. 2025-26 వార్షిక బడ్జెట్‌ను 5,258.68కోట్ల రూపాయలతో ఆమోదించారు. ఈ ఆదాయం గత బడ్జెట్ కంటే 78.83కోట్లు రూపాయలు ఎక్కువే. తిరుమలేశుని దర్శనానికి ప్రపంచం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పించుకునే కానుకల ద్వారా 1,729 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని లెక్కలేశారు.



ఇక దేవదేవుడు శ్రీవారికి సంబంధించిన బంగారుఆభరణాలు, నగదు వివిధ బ్యాంకుల్లో చేసిన డిపాజిట్‌లపై వడ్డీ రూపంలో 1,310 కోట్లు రూపాయలు ఆదాయం లభిస్తుంది. భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించడంతోబాటు వసతి సౌకర్యం మరింత సులభతరం చేసేందుకు ఇప్పటికే కార్యాచరణ అమలు చేసేందుకు అధికారులు వ్యూహాత్మకంగా పనిచేస్తున్నారు. కానుకల డిపాజిట్లపై వడ్డీఆదాయాన్ని మరింత పెంచుకునేందుకు యోచన చేస్తున్నారు. వడ్డీకాసులవాని ఆదాయానికి భద్రతతోబాటు అదనపు ఆదాయం రాబట్టేలా శ్రద్ధ చూపుతున్నారు. గత ఏడాది ఏప్రిల్‌వరకు వివిధ బ్యాంకుల్లో బంగారుడిపాజిట్లు 11,329 కిలోల వరకు ఉన్నాయి. వీటి విలువ 8,496 కోట్లు రూపాయలు వుంటుందని అంచనా. >>2

### బైపాస్‌లో కొంతవరకే
## అనుమతి
### ప్రధాని పర్యటనకు ట్రాఫిక్ ఆంక్షలు

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంతానికి మే 2న ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా విజయవాడ బైపాస్‌లో కొంత దూరం రాకపోకలకు అధికారులు అనుమతించనున్నారు. రాజధాని ప్రాంతం మీదుగా వెళుతున్న ఈ రోడ్డులో ట్రాఫిక్ రద్దీని నియంత్రించే దిశలో వాహనాలకు అనుమతిస్తారు.గొల్లపూడి నుంచి కాజవరకు నిర్మిస్తున్న విజయవాడ బైపాస్ నాలుగో ప్యాకేజీలో ఇరువైపులా >>2

# జిల్లాల వారీగా 'టీచర్' ఖాళీలు

### మెగా డిఎస్సీ షెడ్యూలు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినినిధి:** మెగా డీఎస్సీ - 2025 నోటిఫికేషన్‌ను ఇప్పటికే విడుదల చేసిన ప్రభుత్వం ఇందుకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని విడుదల చేసింది. తాజాగా ఈ ఏయే విభాగాల్లో ఎన్ని పోస్టులు ఉన్నది వివరిస్తూ సమాచార పత్రాన్ని విడుదల చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ "ఎక్స్' ఖాతా ద్వారా డీఎస్సీ షెడ్యూల్‌ను ప్రకటించారు. మొత్తం 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ 2025 ద్వారా భర్తీ చేస్తారు.మెగా డిఎస్సీ పూర్తి సమాచారం, ప్రభుత్వ ఉత్తర్వులు, ఉపాధ్యాయ ఖాళీల వివరాలు, పరీక్షల షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామ రాజు వెల్లడించారు. ఏప్రిల్ 20 మే 15 వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేయడానికి అవకాశం ఉంది. మే 20 నుంచి నమూనా పరీక్షలు, 30 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు, రెండు రోజుల తర్వాత ప్రాథమిక కీ విడుదల చేయడంతోపాటు ఏడురోజులపాటు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. గడువు ముగిసిన మరుసటి రోజే తుది కీ విడుదల చేయనున్నారు. ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటన విడుదల చేస్తారు. ఇక ఖాళీలు వివరాలకు వస్తే జువెనైల్ సంక్షేమ విభాగం పాఠశాలల్లో విశాఖ పట్నం జిల్లాలో ఎస్జీటీ 4, పిఇటి 1, ఏలూరులో ఎస్జీటీ 6, పిఇటి 1ఖాళీ, >>2

21-4pg2exHMNWJQE.qxd:21-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





అమెరికా పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీకి బోస్టన్ లోగాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం చెబుతున్న ప్రవాస భారతీయులు

# రారెత్తిస్తున్న ఎండలు

>> ఆదివారం ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. అకస్మాత్తుగా పిడుగులతో పడే వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**31 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు**

ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా 31మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 20మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. తీవ్ర వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళంలో 4, విజయనగరంలో 16 పార్వతీపురం మన్యంలో 11 మండలాలు ఉన్నాయి. వడగాడ్పులు వీచే జాబితాలో శ్రీకాకుళం1, విజయనగరం 8, మన్యం 4, అల్లూరి1, విశాఖ1, అనకాపల్లి5 మండలాలు ఉన్నాయి. ఆదివారం నంద్యాల జిల్లా ఔకులో 42.6 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరి, చిత్తూరు జిల్లా నగరి, ప్రకాశం జిల్లా పునుగోడులో 42.5డిగ్రీల సెల్షియస్, నెల్లూరు జిల్లా మనుబోలులో 42.4డిగ్రీలు, పల్నాడుజిల్లా వినుకొండ, వైఎస్ఆర్ జిల్లా ఉప్పలూరులో 42.2 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఎండతీవ్రంగా ఉండి బయటకు వెళ్లేప్పుడు తలకు టోపీ, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు ఉపయోగించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు. ఆకస్మాతుగా పిడుగులతో పడే వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల క్రింద నిలబడరాదన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# శ్రీహరికోట నుంచి ప్రయోగాల జాతర

>> మే నెలలో పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా భారత శాస్త్రవేత్తలు రూపొందించిన ఇఒఎస్09 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. మే నెలలోనే గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన టివి-డి2 ప్రయోగం జరపనున్నారు. జూన్ మాసంలో జిఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ద్వారా ఇస్రో, నాసా సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహ ప్రయోగం ఉంటుంది. జూలైలో భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ ద్వారా బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ నాలుగురాకెట్ల అనుసంధానం పనులు శ్రీహరికోటలో హుషారుగా జరుగుతున్నాయి. పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ భవనం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇక్కడ రాకెట్ నిర్మాణాలు వేగం పుంజుకున్నాయి. కొన్ని ఉపగ్రహాలను ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరు వద్దనున్న యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో త్వరితగతిన రూపొందించి శ్రీహరికోటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రాకెట్ నిర్మాణ పరికరాలు కూడా తమిళనాడులోని మహేంద్రగిరి నుంచి శ్రీహరికోటకు తరలి వస్తున్నాయి.

# బైపాస్‌లో కొంతవరకే అనుమతి

>> వాహనాలు వచ్చి వెళ్లేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని సభకు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు తదితర జిల్లాల నుంచి వచ్చే బస్సులు, ఇతర వాహనాలు విజయవాడహైదరాబాద్ హైవేలో గొల్ల పూడి వద్ద నుంచి కృష్ణా నదిపై నిర్మించిన కొత్త వంతెన మీదుగా వచ్చి వెంకటపాలెం, సీడ్ యాక్సెస్ రోడ్ వంతెన దాటాక సర్వీస్ రోడ్డు మీదుగా సీడ్ యాక్సెస్ రోడ్డులోకి వెళతాయి. సభ అయ్యాక అదే మార్గంలో తిరుగు ప్రయాణ మవుతాయి. కృష్ణా నదిపై మూడేసి వరుస రహదారులతో రెండు వంతెనలు నిర్మించగా.. ఇందులో ఒకటి సిద్ధమైంది. ఇక .. గుంటూరు వైపు నుంచి వచ్చే బస్సులు, వాహనాలను కాజ సమీపంలో విజయవాడ బైపాస్ మీదుగా హాయ్ ల్యాండ్ రోడ్, రైల్వే లైన్ దాటాక నిడమర్రు రోడ్ వరకు అనుమతిస్తారు. అక్కడి నుంచి నిడమర్రు మీదుగా ప్రధాని సభవైపు వాహనాలు వెళతాయి. పెద్దఎత్తున ప్రజలు ఈ సభకు హాజరుకానుండటం, అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు ఉండనున్న నేపథ్యంలో విజయవాడ బైపాస్‌లో ఇరువైపులా కొంత భాగం వరకు ఆ ఒక్కరోజు మాత్రమే వాహనాలను అనుమతించనున్నామని ఎన్‌హెచ్‌ఎఐ అధికారులు తెలిపారు.

# ఒకే బావి, ఒకే శ్మశాన వాటిక

>> నిర్మూలించాలి. కుల విభేదాలకు పూర్తిగా స్వస్తి పలకాలి" అని మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. 'నైతిక విలువలను పాటిస్తూ మన సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోవాలి. అన్ని వర్గాల వారిని ఇళ్లలోకి ఆహ్వానించాలి. ఈ విషయంలో ఎలాంటి భేదాలు చూపకూడదు. అట్టడుగు స్థాయి నుంచి సామరస్యాన్ని, ఐక్యతను వ్యాప్తి చేయాలి. సంస్కారం అనే పునాదిపై మన కుటుంబ వ్యవస్థ, దాని విలువలు రూపుదిద్దుకున్నాయి. ఇది సమాజంలో ప్రాథమిక యూనిట్‌గా ఉంటోంది. జాతీయవాదం, సామాజిక ఐక్యత పునాదులను మరింత బలోపేతం చేసేందుకు అన్ని పండుగలను సామూహికంగా నిర్వహించడం ఎంతో కీలకం" అని మోహన్ భగవత్ పేర్కొన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో వర్ష బీభత్సం

**శ్రీనగర్, ఏప్రిల్ 20:** జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. శనివారం రాత్రంతా కురిసిన భారీ వర్షం ధాటికి పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. రాంబన్ జిల్లాలో సంభవించిన వివిధ ప్రమాదాల్లో ఐదుగురు మృతిచెందారు. ఇళ్లు, వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. పెద్దఎత్తున రాళ్లు పడటంతో జమ్మూశ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. దీనితో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆకస్మిక వరదల కారణంగా దోడా జిల్లాలోని ధరమ్ కుండ్ గ్రామంలో 40 ఇళ్లు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని, శిథిలాల కింద చిక్కుకున్న 100 మందిని కాపాడారు. మరోవైపు పెద్ద ఎత్తున రాళ్లు పడటం సహా ఓ చోట స్వల్పంగా ధ్వంసం కావడం వల్ల జమ్మూశ్రీనగర్ జాతీయ రహదారిని అధికారులు మూసివేశారు. ఎస్ఎస్‌జీ, ముఘల్, సింథాన్ రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. వాతావరణం మెరుగుపడే వరకు ప్రయాణికులెవరూ ఈ మార్గాలను వినియోగించవద్దని జమ్మూకశ్మీర్ ట్రాఫిక్ పోలీసులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొండచరియల కారణంగా రోడ్లపై వాహనాలు చిక్కుకున్న దృశ్యాలు అందులో ఉన్నాయి. రాంబన్‌లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడం బాధించిందని సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. ప్రజలంతా చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

>> సిఎం అన్నారు. ఈ విధానాల అమలుకు పంటలు, రైతులు, ప్రాంతాల వారీగా సమాచారం సేకరించి..వాటిని డాటా ఎనలటిక్స్ ద్వారా విశ్లేషించి రైతులకు సూచనలు చేయాలని సిఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పీ4 పథకానికి మంచి స్పందన వస్తుందన్నారు. పేదరిక నిర్మూలనకు మనం నిర్దేశించిన ఈపథకంలో భాగస్వాములు కావడానికి ఎందరో అత్యంత ఉత్సాహంగా, స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. ఇది మనం సాధించాలను లక్ష్యానికి మంచి ప్రోత్సాహకంగా ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలు, బహుజనుల ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. దళితుల హక్కులు కాపాడాలని స్థిరచిత్తంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు, పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నానని సిఎం తెలిపారు. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయని అలానే రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వివరించారు. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అలానే వారికి 8 లక్షల ఎకరాలను టిడిపి ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టిడిపి అని చంద్రబాబు వివరించారు. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయని అలానే రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వివరించారు. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అలానే వారికి 8 లక్షల ఎకరాలను టిడిపి ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమం ఇస్తున్న ప్రభుత్వం మాది. రాజ్యాంగం ఒక పుస్తకంకాదు పవిత్ర గ్రంథం. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అంబేద్కర్ దశ దిశ చూపించారు. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషిచేస్తున్నాం. స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం 2047 విజన్ తయారు చేశామన్నారు. ప్రజలు ఇచ్చే ప్రతి సూచన ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

>> శికలో భాగం కావని తెలుస్తోంది. 22,23 తేదీలలో సౌదీ అరేబియాకు వెళ్లనున్నందున మోడీ కూడా ఈ వారం బిజీ షెడ్యూల్‌లో ఉన్నారు. వాన్స్ రాకతో విమానాశ్రయంలో ఆయనకు గౌరవ వందనం ఏర్పాటుచేస్తారు. వాన్స్ వచ్చిన కొన్ని గంటల తర్వాత సెంట్రల్ ఢిల్లీలోని భారతీయ తయారీ హస్తకళలు మరియు వస్త్రాల కోసం ఒక అవుట్‌లెట్‌లో షాపింగ్‌కు వెళ్లాలని భావిస్తున్నారు, ఈనెల 18న ప్రారంభమైన వారం రోజుల రెండు దేశాల పర్యటనలో భారతదేశం రెండోదేశపర్యటనగా నిలుస్తోంది. ఇప్పటికే ఆయన ఇటలీకి వెళ్లారు. ఉపాధ్యక్షుడుగా వాన్స్‌కు భారత్ తొలిపర్యటన. ఫిబ్రవరిలో పారిస్‌లో జరిగిన యాక్షన్ సమ్మిట్ సందర్భంగా మోడీ మరియు వాన్స్ చివరిసారిగా కలుసుకున్నారు. జూలై వరకు ప్రస్తుతం నిలిపివేయబడిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం భారతదేశం యుఎస్ చర్చలు మరియు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క పరస్పర సుంకాలు న్యూఢిల్లీలో వాన్స్ అధికారిక సంభాషణలలో ఉంటాయని భావిస్తున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గత వారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భారతదేశం మరియు యుఎస్ సమగ్ర వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని మరియు వాన్స్ పర్యటన సందర్భంగా "అన్ని సంబంధిత సమస్యలు" చర్చించబడతాయని అన్నారు. ' ఫిబ్రవరి 13న మోడీ అమెరికా పర్యటన సందర్భంగా విడుదల చేసిన భారత్‌అమెరికా సంయుక్త ప్రకటన ఫలితాలను అమలు చేయడంలో పురోగతిని సమీక్షించడానికి ఈ పర్యటన ఇరుపక్షాలకు ఒక అవకాశం అని పేర్కొన్నారు.

ప్రాంతీయ మరియు ప్రపంచ పరిణామాలపై కూడా ఇరుపక్షాలు అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటాయని అది తెలిపింది. మోడీ ఆతిథ్యం ఇచ్చిన విందు తర్వాత, వాన్స్ సోమవారం రాత్రి న్యూఢిల్లీ నుండి జైపూర్‌కు వెళ్తారు. 22న వాన్స్‌కు రాజస్థాన్ గవర్నర్ మరియు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. రాజస్థాన్‌లో వాన్స్ కుటుంబం అమెర్ ఫోర్ట్, జంతర్ మంతర్, సిటీ ప్యాలెస్ మరియు హవా మహల్‌లను సందర్శించనున్నారు. అదేరోజు వాన్స్ రాజస్థాన్ అంతర్జాతీయ కేంద్రంలో ప్రసంగిస్తారు, తరువాత రాజకీయ మరియు వ్యాపార నాయకులతో కొన్ని సమావేశాలు సమావేశాలు నిర్వహిస్తారు. 23న వాన్స్ తాజ్ మహల్‌ను సందర్శించడానికి ఆగ్రాకు వెళతారు. రైసినా సంభాషణ కోసం న్యూఢిల్లీకి వెళ్లిన మొదటి సభ్యురాలు నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ భారతదేశానికి చేసిన పర్యటన తర్వాత వాన్స్ పర్యటన జరుగుతోంది. పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాన్స్ చేస్తున్న మూడవ విదేశీ పర్యటన ఇది. ఫిబ్రవరిలో వాన్స్ పారిస్ మరియు మ్యూనిచ్‌లను సందర్శించారు, వాక్ స్వాతంత్ర్యం మరియు రక్షణ ఖర్చులపై సెన్సార్‌షిప్ కోసం యూరోపియన్ మిత్రదేశాలను విమర్శిస్తూ బహిరంగ కార్యక్రమాలలో ఆయన చేసిన వ్యాఖ్యలు మితవాద శక్తులకు మద్దతుగా భావించడంతో దుమారం రేపాయి. వాన్స్ తన భార్య ఉషాచిలుకూరితోపాటు వాల్ట్జ్‌తో మార్చిలో గ్రీన్‌ల్యాండ్‌ను సందర్శించాడు.

## 3%కి పెంపు

>> ప్రధాన/ముఖ్య కార్యదర్శి ఛైర్మన్‌గా ఉండే ఈ కమిటీకి శాప్ ఎమ్‌డి కన్వీనర్ మెంబర్‌గా ఉంటారు. ఇందులో సభ్యులుగా జిఎడి ప్రత్యేక ప్రధాన/ముఖ్యకార్యదర్శి, అదేవిధంగా సంబంధితశాఖ ప్రత్యేక ప్రధాన/ముఖ్యకార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ 15 రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయాలి. ఈ జిఓ విడుదల పట్ల శాప్ ఛైర్మన్ రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారనితెలిపారు.

## సమగ్ర విచారణ

>> న్నారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడితో ఫోన్ చేసి మాట్లాడినట్లు హోంమంత్రి వెల్లడించారు. టన్నుల కొద్దీ పేలుడు సామాగ్రి ఉన్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీకి నిఘావిభాగం అధికారులకు సమాచారంతో పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు స్పష్టం చేసారు. టన్నుల కొద్దీ జిలెటెన్ స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నరన్నారు 2023లో వినుకొండ వద్ద పేలుడు సామాగ్రి బ్లాస్ట్‌కు దీనికి లింక్ ఉందా అన్నదానిపై తేల్చాల్సి ఉందన్నారు. భారీ పేలుడు పదార్థాలు లభ్యం కావడం వెనుక రాజకీయ కుట్రకు ఉందే అనే అనుమానాలపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-04-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.అష్టమి సా.6.53
ఉత్తరాషాఢ మ.12.33
వర్జ్యం సా.4.34-6.10
దు.మ.12.32-మ.1.22, 2)మ.3.03-3.53
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారాఫలం

**మేషం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారంతో ఊరట చెందుతారు.

**వృషభం :** మీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారాలలో అనూహ్య లాభాలురాగలవు.

**మిథునం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తప్పవు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. సోదరుల కలయిక.

**కన్య :** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మీనం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీవారి ఆదాయం పెంపునకు కసరత్తు

>> దేవుని నగదు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో 18వేల కోట్లకు చేరాయి.

**బ్యాంకుల్లో డిపాజిట్లపై అదనపు ఆదాయంకోసం..**

తాజాగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో ఉన్న శ్రీవారి ఖాతాల డిపాజిట్లపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ప్రైవేటు బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లు తిరిగి వెనక్కుతీసుకుని ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలని ఆలోచన చేశారు. దీనిపై గత ఏడాదిలోనే మాజీ టిటిడి ఇఒ నిమ్మగడ్డ రమేశ్‌తోబాటు ఆర్‌బిఐ విశ్రాంత డిప్యూటీ గవర్నర్ గాంధీ, చెన్నై ఇండియన్ బ్యాంకు విశ్రాంత ఛైర్మన్ సుందరరాజన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా విశ్రాంత ఎండి రమేశ్‌తో నిపుణుల కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ నివేదిక సమర్పించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే డిపాజిట్లు చేయాల్సి వస్తే భారీగా వడ్డీ ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని, కొన్ని ప్రైవేట్ బ్యాంకులతో పోలిస్తే వడ్డీ తక్కువ లభిస్తుందని తెలిపారు.

ఇప్పటికే ఆర్‌బిఐ నిబంధనల మేరకు ప్రభుత్వరంగ, ప్రైవేట్ సెక్టార్‌లోని బ్యాంకులు పనిచేస్తున్నందున భద్రత విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వ దేవాదాయచట్టాలు ప్రైవేటు బ్యాంకుల్లో పెట్టుబడులు చేసుకోవచ్చని చెబుతున్న అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రప్రభుత్వ సెక్యూరిటీల్లోనేగాక కేంద్రప్రభుత్వ సెక్యూరిటీల్లోకూడా పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని కమిటీ సూచించింది. పేమెంట్‌గేట్‌వే, ఆన్‌లైన్ డొనేషన్ కలెక్షన్లు, నగదుమేనేజ్‌మెంట్ వంటి సేవలను టిటిడి వినియోగించుకోవాలని ఆలోచిస్తోంది.

**వెంకన్న ఆదాయం సమకూరేదిలా!**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏటేటా ఆదాయం భారీగా రెట్టింపవుతోంది. హుండీకానుకల ద్వారానే 1,729 కోట్ల రూపాయలు ఆదాయంవస్తుంది. ఇక తిరుమలేశుని లడ్డూలు, వడలు, ఇతరత్రా ప్రసాదాల విక్రయాలు ద్వారా 600కోట్లు రూపాయలు ఆదాయం చేకూరుతుంది. విఐపి బ్రేక్ దర్శనాలు, ఎస్ఇడి దర్శనాలు(రూ.300)టిక్కెట్ల ద్వారా 310కోట్లు రూపాయలు ఆదాయం వస్తుందని అంచనా. 2016-17లో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకంటే ఆదాయం గణనీయంగా పెరిగింది. హుండీ కానుకల ద్వారా ఆ ఏడాది 1,110కోట్లు రూపాయలు, వడ్డీల ద్వారా 762.58కోట్లు, ప్రసాదాల ద్వారా 165కోట్ల రూపాయలు గడించింది. గడచిన నాలుగేళ్లలోనూ వరుసగా హుండీ ఆదాయం గణనీయంగా చేకూరింది. 2022-23లో హుండీ కానుకల ద్వారా వెయ్యికోట్లు రికార్డుస్థాయి చేరింది. వడ్డీల రూపంలో 668.51కోట్లు లభించింది. 2023-24లో హుండీ ద్వారానే ఆదాయం 1,611కోట్లు రూపాయలు గడించారు. వడ్డీల రూపంలో 1,068కోట్లు, 2024-25లో హుండీ ఆదాయం ద్వారా 1,671కోట్ల రూపాయలు అనూహ్యంగా గణనీయంగా రికార్డుస్థాయి ఆదాయం చేకూరింది. వడ్డీల రూపంలో 1,253కోట్లు రూపాయలు లభించింది.




ట్రంప్ తీరుకు నిరసనగా అమెరికా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్న ఉద్యోగులు

# ట్రంప్ తీరుపై అమెరికా వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా మరోసారి దేశవ్యాప్తంగా ఆందోళనకారులు నిరసనలు చేపట్టారు. నగర వీధుల్లోకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ అధ్యక్షుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యూయార్క్‌లోని ప్రధాన గ్రంథాలయం వెలుపల జనం గుమిగూడి, అమెరికాలో రాజులు ఎవరూ లేరు, ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి, ఫాసిజం వద్దు అంటూ నినాదాలు చేశారు. తాత్కాలిక వలసదారులకున్న చట్టపరమైన నివాస హోదాను రద్దు చేయడం, వారిని బహిష్కరించడంపై నిరసనకారులు మండిపడ్డారు. ఎలాంటి భయం లేదు వలసదారులకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా డొనాల్డ్ ట్రంప్ పాలన సాగుతోందని మండిపడ్డారు. ట్రంప్ తన తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్1 విద్యార్థి వీసా ముగిసినప్పటికీ అమెరికాలోనే ఉంటున్న పాలస్తీనాకు చెందిన విద్యార్థిని లెకా కోర్డియాను అక్కడి అధికారులు అరెస్టు చేశారు. మరో పాలస్తీనా విద్యార్థిని కూడా అంతకు ముందు అదుపులోకి తీసుకున్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే వీసా రద్దు అవుతున్న వారిలో ఎక్కువ మంది భారతీయ విద్యార్థులే ఉంటున్నారు. ఇప్పటివరకు మొత్తంగా వీసా రద్దుల్లో దాదాపు 50శాతం మంది భారతీయులవేనని అమెరికన్ ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోషియేషన్ తెలిపింది. ట్రంప్ పని తీరును నిరసిస్తూ ఇటీవల అమెరికా ప్రజలు దేశమంతటా ర్యాలీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. న్యూయార్క్ నుంచి అలస్కా దాకా వీధుల్లోకి వచ్చిన జనం హ్యాండ్సాఫ్ అంటూ నినదించారు. రిపబ్లికన్ పార్టీ పాలన ప్రారంభమయ్యాక జరిగిన అతి పెద్ద నిరసనగా ఇది నిలిచింది. పౌర హక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూ సంస్థలు, న్యాయవాద సంఘాలు, సీనియర్ సిటిజన్లు, ఎన్నికల సంస్కరణల సంఘాల ఆధ్వర్యంలో 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో చేపట్టిన ఈ హ్యాండ్సాఫ్ ఆందోళనలకు ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది. అయితే శాంతియుతంగానే ప్రజలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తాజాగా మరోసారి ట్రంప్‌నకు వ్యతిరేకంగా ప్రజలు నిరసనలకు దిగడం గమనార్హం.

# బెంగళూరులో కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్ హత్య

**కుటుంబ సభ్యులపై అనుమానాలు.. అదుపులో అనుమానితులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్ (68) ఆదివారం నాడు బెంగళూరులోని తన ఇంట్లో హత్యకు గురయ్యారు. నగరంలోని హెచ్ఎస్ఆర్ లే అవుట్‌లో వుంటున్న ఓం ప్రకాష్ ఆదివారం ఉదయం తన ఇంట్లో రక్తపు గాయాలతో పడి వుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేబట్టారు. ఆయన వున్న గది అంతా రక్తంతో నిండిపోవడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారు. మొదట అనుమానాస్పద మృతిగా భావించిన పోలీసులు ఆ తరువాత ఆయన ఒంటిపై వున్న తీవ్రమైన గాయాలను పరిశీలించాక హత్యగా నిర్ధారించారు. కుటుంబ సభ్యులే ఓం ప్రకాష్‌ను హత్య చేసి వుంటారని భావిస్తున్న పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. 1981 బ్యాచ్‌కు చెందిన కర్నాటక కేడర్ అధికారి ఓం ప్రకాష్ 2015 నుంచి 2017 వరకు ఆ రాష్ట్ర డిజిపిగా పనిచేశారు. అంతకు ముందు ఆయన ఫైర్ సర్వీస్, హోంగార్డుల విభాగం బాస్‌గానూ పనిచేశారు. బిహార్ రాష్ట్రంలోని చంపరాన్ ప్రాంతానికి చెందిన ఆయన ఎంఎస్‌సి (జియోలాజి) చదివారు. కాగా ఓం ప్రకాష్ హత్యోదంతం కర్నాటకలో కలకలం రేపింది. వివిఐపిలు వుండే హెచ్ఆర్ఎస్ లే అవుట్ ప్రాంతంలో నివసించే ఓం ప్రకాష్‌ను బయటివారు హత్యచేసి వుండరని, కుటుంబ కలహాలు, ఆస్తి గొడవల కారణంగా కుటుంబ సభ్యులే అంతమొందించి వుంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఓం ప్రకాష్ భార్య పల్లవిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆయన మృతదేహంపై బలమైన గాయాలు వుండడంతో పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. ఘటనా స్థలిని బెంగళూరు పోలీసు కమిషనర్ సహా ఇతర పోలీసు ఉన్నతాధికారులు సందర్శించారు.

# జిల్లాల వారీగా 'టీచర్' ఖాళీలు

>> వైఎస్సార్ కడప జిల్లాలో ఎస్జీటీ 3 ఖాళీలున్నాయి. ఏపీ రెసిడెన్షియల్, ఆదర్శ, సాంఘిస, బీసీ, గిరిజన సంక్షేమ గురుకులాల్లో పోస్టులు రాష్ట్ర, జోన్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. వీటిలో ప్రిన్సిపల్ పోస్టులు పూర్తిగా రాష్ట్రస్థాయి క్యాడర్ లో భర్తీ చేస్తారు. ఇందులో అత్యధికంగా 1718టీజీటీ పోస్టులున్నాయి. ప్రిన్సిపాల్ 52, పీజీటీ 273, పీడీ 13, పీఈటీ 172 ఖాళీలు భర్తీ చేయనున్నారు. దివ్యాంగ పాఠశాలల్లో బధిరుల పాఠశాలల్లో 11, అంధుల పాఠశాలల్లో 20 ఖాళీలు భర్తీ చేయనున్నారు. జిల్లాస్థాయి పోస్టులు గమనిస్తే ఈ స్థాయిలో పోస్టులు కర్నూలు జిల్లాలో అత్యధికంగా 2,645, విజయనగరం జిల్లాలో అతి తక్కువగా 446 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉన్నాయి. ఇందులో ఎస్జీటీ పోస్టులు 5,945. ఇందులో అత్యధికంగా కర్నూలు జిల్లాలో 1,217, అత్యల్పంగా ప్రకాశం జిల్లాలో 106 ఉన్నాయి. వీటిలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో సోషల్ 1,329, ఇంగ్లిష్ 1,032 పోస్టులు ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్ పీఈటీ పోస్టులు 1,664 భర్తీ చేయనున్నారు.

కర్నూలు 2645, చిత్తూరు 1473, తూ.గో. 1241, కృష్ణా 1208, గుంటూరు 1143, ప.గో. 1035, అనంతపురం 807, విశాఖ పట్నం 734, వైఎస్సార్ కడప 705, నెల్లూరు 668, ప్రకాశం 629, శ్రీకాకుళం 458, విజయనగరం 446 ఉన్నాయి.

**గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీలు**

గిరిజన ఆశ్రమ పాఠశాల్లోలని పోస్టులను జిల్లా స్థాయిలో భర్తీ చేయనున్నారు. వీటిలో మొత్తం 881 పోస్టులు ఉన్నాయి. ఇందులో ఎస్జీటీలే అత్యధికంగా 601 పోస్టులున్నాయి. ఇందులో విశాఖపట్నంలో అత్యధికంగా 400, అత్యల్పంగా కడప, అనంతపురం జిల్లాలో 4 పోస్టులు ఉన్నాయి.

# గుజరాత్‌లో మంత్రి నారాయణ

>> ఉన్నాయి. గిఫ్ట్ సిటీని నేషనల్ హైవేస్‌తో పాటు రైల్వే, మెట్రో రైల్వే లైన్‌లకు కనెక్ట్ చేసారు. గిఫ్ట్ సిటీకి సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు అక్కడ కార్యకలాపాల గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా గుజరాత్ అధికారులు వివరించారు...గిఫ్ట్ సిటీలో ఉన్న ఆటోమేటెడ్ చెత్త సేకరణ విధానం, 5.5 కిలోమీటర్ల పొడవుతో 8 సర్వీస్‌లకు సంబంధించిన పైపులు వెళ్లే యుటిలిటీ టన్నెల్ ను మంత్రి బృందం పరిశీలించింది.. గిఫ్ట్ సిటీ సందర్శన తర్వాత మంత్రి నారాయణ బృందం అహ్మదాబాద్ లోని పర్యావరణ ప్రణాళిక, సాంకేతిక కేంద్రీయ విశ్వవిద్యాలయం(సీఇపీటీ) సందర్శించింది..ఈ యూనివర్శిటీ సహజ మరియు అభివృద్ధి చెందిన పర్యావరణం, సంబంధిత విభాగాలలో వివిధ కోర్సులను అందిస్తోంది..రాజధానిలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన అంశాలపై యూనివర్శిటీ అధికారులతో మంత్రి బృందం చర్చించింది..ఇప్పటికే అమరావతిని బ్లూ గ్రీన్ సిటీగా నిర్మించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది ప్రభుత్వం...మాస్టర్ ప్లాన్ కు తగిన విధంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. మొదటి రోజు సాయంత్రం మంత్రి నారాయణ బృందం సబర్మతి రివర్ ఫ్రంట్ ను సందర్శించింది...అహ్మదాబాద్ లోని సబర్మతి నది ఒడ్డున అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని రివర్ ఫ్రంట్ గా పిలుస్తారు. సబర్మతి నదీ తీర ప్రాంతం అభివృద్ధి కోసం గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేకంగా సబర్మతి రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను కూడా ఏర్పాటుచేసింది. నదీ తీరాన్ని రక్షించడంతో పాటు పర్యావరణ హితంగా ఉండేలా ,ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఎంతో అద్భుతంగా రివర్ ఫ్రంట్ ను అభివృద్ధి చేసింది. అమరావతి కూడా కృష్ణా నది ఒడ్డున నిర్మిస్తుండటంతో, రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించారు..దీనికోసం సబర్మతి రివర్ ఫ్రంట్ ను ఏవిధంగా అభివృద్ధి చేసారనే దానిపై అధ్యయనం చేసారు..ముందుగా సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రివర్ ఫ్రంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొదటి రోజు పర్యటన ముగిసిన తర్వాత అహ్మదాబాద్‌లోనే రాత్రికి బస చేసారు మంత్రి నారాయణ, అధికారులు. సోమవారం ఉదయం స్పోర్ట్స్ సిటీని సందర్శిస్తారు...స్పోర్ట్స్ సిటీ సందర్శనలో భాగంగా నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంను మంత్రి బృందం సందర్శించనుంది.

21-4Pg3exHMNWJQE.qxd:21-4Pg3exHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1



## నేడు అంగన్‌వాడీల ధర్నా

### సమస్యలు పరిష్కరించాలంటూ సిఎంకు బహిరంగ లేఖ రాసిన అంగన్‌వాడీల సంఘం

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** అంగన్ వాడీల సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ ఈనెల 21న విజయవాడ ధర్నా చౌక్‌లో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఎపి అంగన్ వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ వెల్లడించింది.సీఎం చంద్రబాబు తమ సమస్యలపై వెంటనే కీలక నిర్ణయంతీసుకోవాలని యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బేబీరాణి, కారుసాల సుబ్బారావమ్మలు కోరారు.ఆ మేరకు సిఎం చంద్రబాబునాయుడుకు బహిరంగ లేఖ రాశారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, అంగన్‌వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ఎపి అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. మినీ వర్కర్లకు ఖాళీ పోస్టుల్లో ప్రమోషన్లు ఇవ్వాలని, మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్స్‌తో సమానంగా వేతనాలు ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని, అదనపు హెల్పర్‌ను కేటాయించాలని గ్రేడ్ సూపర్ వైజర్ పోస్టుల్లో మినీ వర్కర్లకి అవకాశం కల్పించాలని సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారుగా 6830 మినీ అంగన్‌వాడీ సెంటర్లుగా నడుస్తున్నాయని, మినీ వర్కర్లు ఏజెన్సీ ప్రాంతాల్లో ,మారుమూల గ్రామాల్లోని పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారాన్ని వండి పెట్టడం, ఆరోగ్యం, ప్రీస్కూల్ విద్య అందిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

# నిరంతర విద్యార్థి చంద్రబాబు


### చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాల సంపుటాల ఆవిష్కరణ సభలో కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి అచ్చెన్నాయుడు, డిప్యూటీ స్పీకరు రఘురామ


సిఎం నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాల సంపుటాలను ఆవిష్కరిస్తున్న నేతలు

**విజయవాడ,ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి అభిమానులు ఉన్న ఏకైక రాజకీయ నాయకుడు చంద్రబాబు అని పలువురు టీడీపీ నేతలు ప్రశంసించారు.ఆయనను రాజకీయంగా వ్యతిరేకించే వారుసైతం అభిమానిస్తారన్నారు. శ్రీకృష్ణుడికి గోపికల మీద ఎంత ప్రేమ ఉంటుందో అలాగే తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులందరూ చంద్రబాబును ప్రేమిస్తారని అభిప్రాయపడ్డారు. 1995-2003, 2004 -2014 సంవత్సరాల మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, విపక్షనేతగా ప్రసంగాలను రెండు సంపుటాలను శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు(రఘురామ),మంత్రి అచ్చెన్నాయుడు, తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు, తెనాలి శ్రావణ్ కుమార్, సీనియర్ పాత్రికేయుడు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి ఈ రెండు పుస్తకాలు జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీడీ జనార్దన్ ప్రచురించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అమరావతి లాంటి మహానగర నిర్మాణ ప్రదాత చంద్రబాబు అని స్పష్టం చేశారు. చంద్రబాబు శ్రమదానం, జన్మభూమి లాంటి కార్యక్రమాలు చేపట్టి తనలో ఎంతో మార్పు తెచ్చారని గుర్తు చేశారు. ఆయన వద్ద వ్యక్తిగతంగా నేర్చుకున్న అంశాలు తనకు అమెరికాలో ఎంతో ఉపయోగపడిందని వివరించారు.

పుస్తకాలను తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, సీనియర్ పాత్రికేయులు, రచయిత విక్రమ్ పూల సంకలన పరిచారు. "స్వర్ణాంధ్ర ప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు "పేరుతో రెండు పుస్తకాలను ప్రచురించారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతి సభలో తాను ఉండడం గౌరవంగా భావిస్తున్నానని మంత్రి అచ్చెనాయుడు స్పష్టం చేశారు. అసెంబ్లీలో చంద్రబాబు చేసిన ప్రసంగాలు ప్రజలకు తెలియడం లేదని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు వ్యాఖ్యానించారు. ఇలాంటి ప్రయత్నం జనార్దన్, విక్రమ్ పులాలు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. సీఎం చంద్రబాబుకు ఏదైనా కొత్త విషయం చిన్న కుర్రాడు చెప్పినా శ్రద్ధాగా వింటూ టైం మర్చిపోయి నిత్య విద్యార్థిగా నేర్చుకుంటారని డిప్యూటీ స్పీకర్ రఘురామ వ్యాఖానించారు. టైం మేనేజ్‌మెంట్ విషయంలో ఒకరిద్దరికీ ఇబ్బంది కలిగినా రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందని తేల్చి చెప్పారు. నిజంగా టైం ట్రావెల్ చేయగల నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని రఘురామ కొనియడారు. ప్రస్తుతం టీ 20 మ్యాచెస్ ఎంత ఇంట్రెస్ట్‌గా చూస్తున్నారో అప్పట్లో ప్రెస్‌గ్యాలరీ నుంచి ఉమ్మడి ఏపీ అసెం బ్లీ సమావేశాలు కూడా అలాగే చూసే వాడినని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాల పుస్త కాల సంకలనకర్త విక్రమ్ పూల వెల్లడించారు.

# తిరుమల సమాచారం


### వెంగమాంబ భవనంలో అన్నప్రసాదం వితరణ

## భాష్యం విద్యాసంస్థల అధినేత విరాళం రూ.44లక్షలు

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు చేస్తున్న అన్నదానంలో స్వయంగా పాల్గొని వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదని సిఎం చంద్రబాబునాయుడు ఇప్పటికే విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదే నానుడిని చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ 44లక్షలు రూపాయలు విరాళం అన్నప్రసాదానికి అందించారు. ఈ విరాళాలతో ఒకరోజంతా భక్తులకు ఉదయం నుండి రాత్రివరకు నిరంతరాయంగా చంద్రబాబుపేరున అన్నప్రసాదం వడ్డించారు. ఇక్కడ టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దాత రామకృష్ణతో కలసి అన్నప్రసాద భవనంలో భక్తులకు అన్నప్రసా దాలను స్వయంగా వడ్డించారు. ఇక్కడ అన్నప్రసాదాల రుచిపై వాళ్ళు నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్, కర్నూలు భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులందరూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని, అన్నం మరింత బావుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ రాజేంద్ర, విఎస్‌ఒ అల్లంసురేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి జిఎల్‌ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

ఇలాంటి కార్యక్రమాల ద్వారా భావితరాలకు సంస్కారం నేర్పి నట్లు అవుతుందని, సమాజ హితం కోసం పనిచేసినట్లవుతుందని తెలిపారు. అనంతరం భక్తులతో కలసి స్వయంగా ఆ ముగ్గురు అన్నప్రసాదాలు స్వీకరించడం సంతోషం వ్యక్తం చేశారు.




## వెంకన్న దర్శనానికి 22గంటలు

### వేసవి సెలవులతో భారీగా పెరిగిన భక్తులు

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు పూర్తిస్థాయిలో ఆరంభానికి ముందే కలియుగవైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. ఆదివారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల రెండు కిలోమీటర్లు క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 22గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు.గదులు దొరకని భక్తులు ఆరుబయట, పార్కుల్లో, షెడ్లలో తలదాచుకుని విశ్రాంతి పొందుతున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 47 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 30వేలమంది భక్తులు అర్ధరాత్రి వరకు దర్శనంచేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరు మలేశునికి ఎంతో ముఖ్యమైన శనివారంరోజు స్వామి వారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీ స్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో గదుల కోసం సామా న్యభక్తులు నిరీక్షిస్తున్నారు. అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఏర్పాట్లను తనిఖీ చేశారు.

# సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**విజయవాడ,ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు పలువురు ప్రముఖులు,అభిమానుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైకాంగ్రెస్ పార్టీనేత,మాజీ సీఎం వైఎస్ జగన్ పలువురు మంత్రులు, కూటమి పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పలు చోట్ల అన్నదానాలు,రక్తదాన శిబిరాలు,మజ్జిగ పంపిణీలు చేస్తున్నారు.ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు.పాలు,రొట్టెలు పంపిణీ చేస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకంగా 75 కిలోల కేక్ కట్ చేయడం విశేషం. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, అశోక్ బాబు, టీడీ జనార్ధన్, ఏవీ రమణ, నన్నపనేని రాజకుమారి, వీవీవీ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజినరీ లీడర్ చంద్రన్న పేరిట ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను నేతలు వీక్షించారు. హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్‌లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్యమంత్రి చంద్రబాబుకు



పుట్టిన రోజు శుభాకాంక్షలు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) కార్యాలయం లో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. ఏపీ మంత్రులు పి,నారాయణ,రాంప్రసాద్‌రెడ్డి.బీసీ జనార్దన్‌రెడ్డి,వంగలపూడి అనిత.సవిత. నిమ్మల రామానాయుడు.నాదెండ్ల మనోహార్.కందుల దుర్గేష్, గుమ్మడి సంధ్యారాణి.కొలుసు పార్ధసారధి, సత్యకుమార్ యాదవ్, కేంద్రమంత్రులు కె.రామ్మోహ ననాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ,స్పీకరు అయ్యన్నపాత్రుడు,డిప్యూటీ స్పీకరు రఘురామ కృష్ణంరాజులు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.జదేశంలో ఆర్థిక పరిస్థితి ఐటీ మీద ఆధారపడడానికి ఐటి విప్లవం తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబే కారణమని తమ,తమ ప్రకటనల్లో వ్యాఖ్యానించారు.

**నా మిత్రుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రధాని నరేంద్రమోడీ:** సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. నా స్నేహితుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి చంద్రబాబు పనిచేస్తున్నారని, ఏపీ అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేస్తున్న ఆయన పనితీరు ప్రశంసనీయమని ప్రధాని కొనియాడారు. చంద్రబాబుకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానన్నారు.

**రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు కృషి కొనసాగాలి : గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ :** ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు కృషి కొనసాగాలని ఆకాంక్షించారు.

**అనితర సాధ్యుడు చంద్రబాబు : డీ సీఎం పవన్ కల్యాణ్:** సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థికంగా కుంగిపోయి, అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై శాంతిభద్రతలు క్షీణించి పోయిన రాష్ట్ర ప్రగతిని పునరుజ్జీవింపచేయడం చంద్రబాబు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యమని కొనియాడారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు విజన్ నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమన్నారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమన్నారు. వజ్రోత్సవ జన్మదిన శుభ సమయాన చంద్రబాబుకి సంపూర్ణ ఆయుష్షు, ఆనందం ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి జగన్ శుభాకాంక్షలు**

సీఎం చంద్రబాబుకు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ " ఎక్స్" వేదిక శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు మంచి ఆరోగ్యంతో చంద్రబాబు దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానని జగన్ ఆకాంక్షించారు.

**నాన్నకు జన్మదిన శుభాకాంక్షలు - మంత్రి నారా లోకేష్:** చంద్రబాబునాయుడికి ఆయన కుమారుడు, మంత్రి నారా లోకేశ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**శుభాకాంక్షలు తెలిపిన చిరంజీవి:** మాజీ కేంద్రమంత్రి ,మెగాస్టార్ చిరంజీవి"ఎక్స్ వేదికగా చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దార్శనికత,కృషి, పట్టుదల, అంకితభావం ఉన్న అరుదైన నాయకుడు మీరు అంటూ చంద్రబాబును మెగాస్టార్ చిరంజీవి కొనియాడారు.

**మీతోనే ఉంటాను : నారా భువనేశ్వరి**

చంద్రబాబునాయుడికి ఆయన సతీమణి నారా భువనేశ్వరి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు శుభాకాంక్షలండీ అంటూ ఎక్స్ వేదికగా ఇద్దరూ కలిసి ఉన్న ఫొటోను పోస్ట్ చేశారు. కాగా, చంద్రబాబు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు రంగాలకు చెందిన ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## శ్రీవారి సేవలో జడ్జి అరుణసారిక

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కుటుంబంతో కలసి న్యాయ మూర్తి అరుణసారిక దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆమె ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వెంకన్న ఆశీస్సులకు విశ్రాంత సిజెఐ ఎన్‌వి రమణ



**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్‌వి రమణ ఆదివారం రాత్రి తిరుమలకు వచ్చారు. పద్మావతి అతిథి గృహం వద్ద ఆయనకు రిసెప్షన్ డిప్యూటీ ఇఒ పి.హారీంధ్రనాథ్ సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువ బహుకరించారు. రాత్రికి తిరుమలలో బసచేయనున్న జస్టీస్ రమణ సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుంటారు.

## రోడ్డు ప్రమాదంలో పెయింటర్ మృతి

**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**కావలి రూరల్ మండలం గౌరవరం సమీపంలో రోడ్డుప్రమాదంలో పెయింటర్ చేజర్ల మల్లికార్జున (32), ఆదివారం మృతిచెందారు. బోగోలు మండలం ముంగమూరు గ్రామానికి చెందిన మల్లికార్జున కావలిలో పెయింట్ పనులు చేసుకుని మేస్త్రి దగ్గర డబ్బులు తీసుకుని తన నివాసానికి వెళ్లేందుకు గౌరవరం సర్వీసురోడ్డులో నుంచి మెయిన్‌రోడ్డుకు వెళుతుండగా వెనుకనుంచి బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయన భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్‌బోల్తా: ఇద్దరు దుర్మరణం

**మర్రిపాడు (నెల్లూరు), ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఇద్దరు యువతీ , యువకులు దైవదర్శనానికి వెళ్ళి తిరుగుప్రయాణంలో రోడ్డు ప్రమాద రూపంలో అనంతలోకాలకు వెళ్ళారు. తమ సమస్యలు, ఈతిబాధలు తీరాలని, కోరినకోర్కెలు నెరవేర్చుకోవాలని పెంచలకోనలోని నర్సింహస్వామిని ప్రార్థించి ఇంటికి వెళ్ళే లోపే వారి ప్రాణాలు అనంతలోకంలో కలిసిపోయాయి.ఈ విషాద సంఘటన జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు అటవీ ప్రాంతంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి సమీపంలో నెల్లూరు - ముంబాయి జాతీయరహదారిపై ఈరోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై వేగంగా ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. బద్వేల్ ప్రాంతానికి చెందిన మల్లు నర్సింహులు (26), ఝాన్సీ (26) మోటర్‌బైక్‌లో పెంచలకోనకు వెళ్ళి తిరిగి బద్వేల్ వైపు వెళుతుండగా జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఝాన్సీ అక్కడికక్కడే మృతిచెందగా మల్లు నర్సింహులు గాయాలతో ఉండగా చికిత్సకై బద్వేల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మర్రిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమ్మ ఆలయంలో నేడు హుండీల లెక్కింపు




**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** దుర్గమ్మ వారి ఆలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక హోమాలు, పూజాదికాలను ఇఓ కె రామ చంద్రమోహన్ నేతృత్వంలో ఆదివారం నిర్వహించారు. గణపతిహోమం, ఆయుష్‌హోమం, మృతు ్యంజయహోమం, నవగ్రహ హోమాలు పండితులు నిర్వహించారు.

**ఆదిత్యునికి పూజాదికాలు:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన సేవను పండితులు జరిపారు. ఆదిత్యహృదయం, సూర్యనమస్కారాలు, అరుణ పారాయణ, సూర్య అష్టకం, స్తుతి పఠిస్తూ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**మహామండపం నుండి తారురోడ్డు:** మహామండపం నుండి కనకదుర్గానగర్ వరకు తారురోడ్డు వేసే పనులను ఆదివారం ఇఓ కె రామ చంద్రమోహన్ పూజాదికాలు జరిపిన అనంతరం ప్రారంభించారు.

**సిసి కెమేరాలు ఏర్పాటు:** దుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తుల చెప్పులు భద్రపరిచే స్టాండ్, సెల్‌ఫోన్ కౌంటర్ల వద్ద నూతనంగా సిసి టివిలను ఏర్పాటు చేశారు.

**నేడు హుండీల లెక్కింపు:**

దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఈనెల 21 సోమవారం లెక్కిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం కళావేదికపై విజయవాడకు చెందిన శ్రీ నటరాజ నృత్యకళా నిలయ విద్యార్థులకు 15 మంది నాట్యాచార్యులు కెవస్ వాహిని నేతీత్వంలో అద్భుతంగా చేశారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటోలను అందించారు.

## సిఎం చంద్రబాబుకు మరింత శక్తి ప్రసాదించాలి

### 750 కొబ్బరికాయల మొక్కులు చెల్లించిన అభిమాని

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి, అన్నిరంగాల్లో ప్రగతి దిశగా పాలనసాగిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకు ఆయురారోగ్యాలు, శక్తిని ప్రసాదించాలని పార్టీ నాయకులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నారు. చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ, తిరుమల టిడిపి నాయకులు రాజుయాదవ్, వెంకీరాయల్, మధు,కుమార్ తదితరులతో కలసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేశారు. అఖిలాండం వద్ద 7.5కిలోల కర్పూరం వెలి గించి, 750 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గోవిందనామస్మరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌వర్మ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల ముందుకు నడిపించే శక్తిని చంద్రబాబునాయుడుకు కలగజేయాలని శ్రీవారిని



ప్రార్థించామన్నారు. అభివృద్ధి దార్శనికుడు చంద్రబాబు అన్నారు. ఆయనకు సంపూర్ణ ఆయుష్షును, శక్తిని ప్రసాదించాలని వేంకటేశ్వర స్వామిని ప్రార్థించామన్నారు.

# హృదయాన్ని,మేధస్సును కదిలించేది 'శ్రమ కావ్యం'

### సినీ గేయ రచయిత, కవి సుద్దాల అశోక్ తేజ

**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో:** హృదయాన్ని,మేధస్సును కదిలించేది శ్రమ కావ్యం గానం అని ప్రముఖ సినీ గేయా రచయిత సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు. శ్రమ ద్వారానే సామాజిక గమనం ఉంటుందని ఆయన కవిత గానం ద్వారా నొక్కి చెప్పారు. శ్రామికుల కృషిని అజరామం అను రీతిలో శ్రామికుల గురించి వివరిస్తూ సుద్దాల అశోక్ తేజ చేసిన కవిత గానం చప్పట్లతో మారుమ్రోగింది. విద్యార్థినుల నుంచి అనుహ్యా స్పందన లభించింది. ఆదివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సిఐటియు ,ఐద్వా, యూటీఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో సుద్దాల అశోక్ తేజ రచించిన శ్రమ కావ్యం



గానం పుస్తక పరిచయ కార్యక్రమం జరిగింది. కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత ఆచార్య రాజపాలెం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ జీవితం గురించి సాహితీ స్రవంతి నాయకురాలు డాక్టర్ ప్రగతి తెలియజేశారు .అనంతరం శ్రమ కావ్యం ఉద్దేశించి ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ప్రసూన, సిఐటియు నాయకులు ఆర్వి నాయుడు యుటిఎఫ్ జిల్లా నాయకులు లింగన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఒ.నల్లప్ప ,సిఐటియు రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ,మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం భాష, సామాజిక వేత్త బోస్ మానవతా రక్తదాతల తరిమెల అమర్నాథ్ రెడ్డి, కవి ఏలూరు వెంకన్న, అనంతపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్లీడరు రాచమల్లు హరినాథ్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, సిఐటియు జిల్లా నాయకులు రామిరెడ్డి, సినీ రచయిత , కవి సుద్దాల అశోక్ తేజ్ సతీమణి నిర్మల కూడా ఈ కార్యక్రమానికి హాజరై అశోక్ తేజ కవిత గానాన్ని ఆలకించింది.

## తిరుమల ఘాట్‌లో కారు దగ్ధం: భక్తులు సురక్షితం


**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తూ ప్రయాణిస్తున్న కారులో ఉన్నఫళంగా మంటలు వ్యాపించడంతో భక్తులు ఆందోళనతో దిగి బయటకు పరుగులు తీశారు. ఆదివారం ఉదయం ఈ సంఘటన తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో చివరమలుపు భాష్యకార్లసన్నిధి ప్రాంతంలో జరిగింది. తూర్పుగోదావరిజిల్లా రావులపాళెంకు చెందిన భక్తులు నలుగురు కారులో తిరుమలకు వస్తున్నారు. కారు ఘాట్‌లో భాష్యకార్లసన్నిధి మలుపువద్దకు రాగానే పొగలు వ్యాపించాయి. ఇంజిన్‌లో పొగలు రావడంతో డ్రైవర్ రోడ్డుపక్కన కారును ఆపివేశాడు. ఆయనతో సహా భక్తులు ప్రాణాలు కాపాడుకునేందుకు క్రిందకు దిగారు. దూరంగా పరుగులు తీశారు. కారులో మంటలు వ్యాపించడంతో పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఘాట్‌రోడ్డు భద్రతా సిబ్బంది, విజిలెన్స్,అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే కారులో ఉన్న భక్తుల లగేజీలు బూడిదయ్యాయి. రెండురోజుల వ్యవధిలో తిరుమలలో రెండోసంఘటన జరగడం, అగ్నికి కార్లు ఆహుతవడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. కాగా సుదూరం నుండి ఏకధాటిగా రావడంతోనే ఘాట్‌లో కారు ఇంజిన్‌లో మంటలు వ్యాపించాయనేది సమాచారం.



21-4Pg6exHMNWJQE.qxd:21-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1








జయచంద్ర(ఫైల్), మృతుడి వద్ద లభించిన చీటీ

# ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌కు యువకుడు బలి

## 6 లక్షలు అప్పు చేసి రైలు కింద పడి బలవన్మరణం

**హిందూపురం , ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో చిక్కి పరిగి మండలం పైడేటి గ్రామానికి చెందిన ఆదినారాయణప్ప కుమారుడు జయచంద్ర(23) అలియాస్ చిన్న అనే యువకుడు హిందూపురం పట్టణ సమీపంలో తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పూర్తిగా నష్టపోయినట్లు ఎవరు బెట్టింగ్ల జోలికి వెళ్లొద్దంటూ ప్రాధేయపడుతూ సెల్ఫీ వీడియోలో కోరినట్లు తెలిసింది. దీంతోపాటు ఇదే విషయాన్ని ఒక కాగితంలో రాసి తనలాగా ఎవరు బలి కావద్దంటూ విద్యార్థులకు చివరి సందేశం ఇచ్చాడు. డిగ్రీ వరకు చదువుకున్న ఆ యువకుడు ఇంటి వద్ద పాల వ్యాపారం చేసేవాడు. ఆన్‌లైన్ గేమ్ లకు అలవాటు పడి చివరకు భారీగా అప్పులు చేసి నష్టపోయాడు. దాదాపు ఆరు లక్షల రూపాయల అప్పు మొత్తం చెల్లిస్తాము.. నువ్వేం భయపడొద్దు అని తల్లిదండ్రులు ధైర్యం చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చివరికి ఆత్మహత్య చేసుకుని తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చి వెళ్లిపోయాడు.

# టిడిపి నేత జకీవుల్లా గుండెపోటుతో మృతి

## ఇద్దరు కొడుకులను కోల్పోయిన మాజీ ఎంపీ కె.ఎం.సైఫుల్లా



**అనంతపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త బ్యూరో:** మాజీ ఎంపీ కేఎం సైఫుల్లా తనయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే యం జకీఉల్లా (50) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సంఘటనతో కే యం సైపుల్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. కేఎం జకి ఉల్లా గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. జికివుల్లా మృతి తో అనంతపురం మాజీ రాజ్యసభ సభ్యుడు కేఎం సైపుల్ల ఇద్దరి కొడుకు లను కూల్పోయినట్లు అయింది. సైపుల్ల పెద్దకొడుకు కేఎం రహంతుల్లా గతంలో అనంతపురం అసెంబ్లీకి టిడిపి తరఫున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోవడంతో ఓటమి భరించలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. టిడిపిలో చురుకైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రహంతుల్లా అప్పట్లో ఆత్మహత్య చేసుకోవడం టిడిపి కార్యకర్తల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పుడు రహంతుల్లా సోదరుడు కేఎం జఖీవుల్లా టిడిపిలో ఉంటూ గత ఎన్నికల్లో అసెంబ్లీ టిక్కెట్లు ఆశించిన విషయం తెలిసిందే. అయినా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేసే నామినేటెడ్ పదవి వస్తుందని ఆశిస్తున్న నేపథ్యంలో ఆదివారం కే ఎం జఖీవుల్లా గుండె పోటుతో మృతి చెందారు. జఖీవుల్లా మృతదేహాన్ని ఆదివారంరాత్రి హైదరాబాదు నుంచి అనంతపురంకు తీసుకొచ్చి సోమవారం అనంతపురంలో అంత్యక్రియలు జరుగుతాయి అని బంధువులు తెలిపారు. ఇదిలా ఉండగా టిడిపి నాయకుడు జగివుల్ల మృతి విషయం తెలుసుకున్న అనంత వెంకట్రామిరెడ్డి సైపుల్లా కుటుంబాన్ని పరామర్శించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కూడా ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆలం నరస నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, సింగవరం రవీంద్రనాయుడు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,రాయల్ మురళీమోహన్, జయరాం నాయుడు, సైపుద్దీన్, ఫిరోజ్, కృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజా, తిమ్మారెడ్డి తదితరులు మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యుడు సైఫుల్ల ఇంటికి చేరుకొని జఖీఉల్లా కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నత్తనడకన సూర్యఘర్ పథకం

## 10 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్

### విద్యుత్, బ్యాంకు అధికారుల నిరాసక్తత

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పునరుత్పాదక ఇంధ విధానాన్ని విస్తృతంగా అందుబాటులో తీసుకురావలనే ఉద్దేశంతో కేంద్రం అమలు చేస్తున్న సూర్య ఘర్ యోజన పథకం నత్తనడకగా సాగుతోంది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 10 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్‌టాప్ సోలార్ చొరవగా పేరుగాంచిన ఈ పథకం అమలులో కొన్ని బ్యాంకులు, విద్యుత్ శాఖ అధికారులు మోకాలడ్డుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో శాంక్షను అయిన గృహాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోగా, విద్యుత్ శాఖకు చెందిన కొందరు అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. తమకు నెల నెలా వచ్చే విద్యుత్ బిల్లుల ఆదాయం పడిపోతుందనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూటరీ సంస్థతో సహా రెండు రాష్ట్రాల్లోని పలు విద్యుత్ పంపిణీ సంస్థలు సోలార్ విద్యుత్ విషయంలో ఆసక్తి చూపించడం లేదు. ఇందుకు ఎస్‌బిఐ తదితర బ్యాంకులకు చెందిన కొన్ని శాఖల అధికారులు కూడా రుణాలు ఇచ్చేందుకు కొర్రీలు వేస్తూ దరఖాస్తులను రిజక్ట్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరోపక్క అక్టోబర్ నాటికి ఈ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. 2027 మార్చి నాటికి కోటి ఇళ్లకు సౌరశక్తిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో కేంద్రం ఉంది. కాగా గృహ యజమానులకు సౌర ఫలకాలను అమర్చుకోవడానికి 40శాతం వరకు సబ్సిడీ ఇస్తారు. 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.75 శాతం సబ్సిడీ వడ్డీ రేటుతో రూ. 2 లక్షల వరకు పూచీకత్తు లేకుండా రుణాలను అందిస్తున్నాయి. రూ. 78వేల వరకు సబ్సిడీ లభించనుంది. రూ.6 లక్షల వరకు రుణం తీసుకునే ఛాన్స్ ఉంటుంది. రూ.2 లక్షల వరకు రుణాలకు ఎలాంటి ఆదాయ పత్రాలు అవసరం లేదు. మొత్తం ఖర్చులో 90 శాతం వరకు బ్యాంకు ఫైనాన్స్ సదుపాయం ఉంటుంది.

# ప్రతీ రైతుకు ప్రత్యేక ఐడి కార్డు

## కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి చతుర్వేది

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే తనదైన ప్రత్యేకమైన రైతు ఐడి కార్డులు ఇచ్చేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. రాబోయే మూడు సంవత్సరాలలో ఆరు కోట్ల మంది ఈ కార్డులను పొందనున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నిర్వహించే ఈ ఐడిలు, భూమి రికార్డులు, పశువుల యాజమాన్యం, నాటిన పంటలు మరియు పొందిన ప్రయోజనాలతో సహా వివిధ రైతు సంబంధిత డేటాకు అనుసంధానించబడతాయి. రైతుల విశ్వసనీయ డిజిటల్ గుర్తింపుగా సేవలందిస్తూ, ఇది దేశంలోని అగ్రిస్టాక్‌లో కీలకమైనదిగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేవేశ్ చతుర్వేది వెల్లడించారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే దిశగా ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా రైతులకు ఆధార్ తరహాలో ప్రత్యేక గుర్తింపు కార్డును అందించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనునట్లు తెలిపారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) మరియు కిసాన్ క్రెడిట్ కార్డ్ ప్రోగ్రామ్‌తో సహా వివిధ వ్యవసాయ పథకాలను రైతులకు ఎక్కువ ఇబ్బంది లేకుండా యాక్సెస్ చేయడంలో యూనిక్ ఐడి సహాయ పడుతుందని పేర్కొన్నారు. ఇది పంట రుణం మరియు పంట బీమాతో సహా రైతులకు సేవలు మరియు పథకాల డెలివరీని క్రమబద్ధీకరించడానికి రైతుకేంద్రీకృత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా రూపొందించబడుతోంది.

రైతుల ఐడీలు (రైతుల రిజిస్ట్రీ) కలిగి ఉండటంతో పాటు, అగ్రిస్టాక్‌లో జియోరిఫరెన్స్ చేయబడిన గ్రామ పటాలు మరియు పంట విత్తనాల రిజిస్ట్రీ ( డిజిటల్ పంట సర్వే ) కూడా దాని భాగాలుగా ఉంటాయని చెప్పారు. వ్యవసాయ రంగం డిజిటలీకరణ పైలట్ ప్రాజెక్టును మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌లో అమలు చేశామని, మరో 19 రాష్ట్రాలు ఇందులో భాగస్వామ్యం కావడానికి సమ్మతించాయని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ఆధార్ తరహా ఐడీ కార్డులను అందజేస్తామని చతుర్వేది తెలిపారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యతో వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ ఐడీ ద్వారా రైతులు తాము పండించిన పంటలను కనీస మద్దతు ధరకు అమ్ముకోవడానికి, కిసాన్ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకోవచ్చని వివరించారు.

# బిజెపితో సమరానికి మూడు పార్టీలు కుమ్మక్కు

## ఇది సిద్ధాంతపరమైన యుద్ధం: ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** బిజెపితో పోరాడేందుకు మూడు పార్టీలు కుమక్కు అయ్యాయని, ఈ ఎన్నికల్లో జరిగేది సిద్ధాంతపరమైన యుద్ధమని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపితో పోటీ పడేందుకు ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు అయ్యాయని అన్నారు. అసలు ఎంఐఎం పార్టీకి సెక్యూలర్, అంబేద్కర్ అనే పదాలు వాడే హక్కుందా అని ప్రశ్నించారు. అలాగే యాంటీ సెక్యూలర్ పార్టీ అయిన ఎంఐఎంకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం కరెక్టేనా అన్నారు. ఎంఐఎంకు మద్దతు ఇస్తున్న టిఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీ వాళ్లు సెక్యూలర్ అనే పదం వాడే హక్కుందా అని నిలదీశారు. అసదుద్దీన్‌కు లొంగిపోయి, ఎంఐఎంకు మద్దతు ఇచ్చేందుకేనా బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో నిలబ డటం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐ ఎం లేకుంటే బ్రతకలేదని అందుకే వారికి లొంగి పోయారని అన్నారు.

ఒక మతం కాదు దేశం గురించి ఆలోచించడమే సెక్యూలర్ భావజాలం అని అంబేద్కర్ చెప్పారని, ఎంఐఎంకు మద్దతు ఇస్తున్న బిఆర్ఎస్ కాంగ్రెస్‌లకు సెక్యూలర్ అనే పదం వాడే హక్కు లేదని అన్నారు. శనివారం జరిగిన ఓ మీటింగ్ లో ఎంఐఎం నేత అసదుద్దీన్ మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, కెసిఆర్‌తో పొత్తు ఉండి ఆయన కూడా అదే భాష వాడుతున్నారని చెప్పారు. ఆయన ఏం భాష మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదని, ఆయన చదువుకున్న చదువు ఇదేనా అని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం బిజెపి చేస్తున్న కార్యక్రమాలు అన్నింటికీ కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకంగా ఉన్నాయని ఆరోపించారు. ఇక ఇఆర్ఎస్ వాళ్లని ఎన్నికల్లో ఓటు వేయొద్దని పార్టీ పెద్దలు చెబుతున్నారని, వాళ్ల ఇంట్లో కూర్చొని ఎంఐఎంకు మద్దతు ఇస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. చదువుకున్న వాళ్లంతా ఓటువేసే ముందు ఆలోచించాలని, నిజంగా సెక్యూలర్ భావజాలం ఉంటే, దేశ భక్తి ఉంటే, భారతీయులు అందరూ ఒక్కటే అనుకుంటే ఆత్మ పరిశీలన చేసుకొని ఓటు వేయాలని సూచించారు. అలా ఓటు వేస్తే బిజెపి అభ్యర్థి గౌతమ్‌రావు కచ్చితంగా గెలుస్తారనే నమ్మకం తనకు ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో జరిగేది సిద్ధాంత యుద్ధమని, ఒక మతతత్వ పార్టీకి, సెక్యులర్ పార్టీకి జరుగుతున్న యుద్ధమని, అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

# వ్యవసాయ మార్కెట్లలో సెక్రటరీల కొరత

## అదనపు భారంతో ఇన్‌ఛార్జీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ కార్యాలయాల్లో కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రధానంగా సెక్రటరీల కొరత మార్కెట్లకు పెద్ద సమస్యగా తయారైంది. రైతులు పండించిన ఉత్పత్తులను సేకరించే వ్యవసాయ మార్కెట్లపై పర్యవేక్షణ కొరవడింది. రాష్ట్రంలోని పలు ప్రధాన మార్కెట్లు సైతం ఇన్‌చార్జీల పాలనలో కొనసాగుతున్నాయి. ఒక్కో సెక్రెటరీకి మూడు, నాలుగు మార్కెట్ల బాధ్యతలు అప్పగించడంతో పని ఒత్తిడితో సతమతం అవుతున్నారు. దీంతో మార్కెట్ కార్యదర్శులు అదనపు భారంతో సరియైన విధంగా బాధ్యతలను నిర్వర్తించలేక పోతున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేడరుకు చెందిన దాదాపు 400కు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సంబంధిత అధికారవర్గాల ద్వారా వెల్లడవుతోంది. ఈ విధంగా రాష్ట్రంలోని ఒక్క జగిత్యాల జిల్లాలో 13 వ్యవసాయ మార్కెట్లలో 48 పోస్టులు మంజూరు కాగా 12 మంది మాత్రమే పనిచేస్తున్నారు. మిగిలిన 36 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

మార్కెట్లలో సెక్రెటరీతో పాటు అసిస్టెంట్ సెక్రెటరీ, అటెండర్, జూనియర్ మార్కెట్ ఆఫీసర్, మార్కెట్ సూపర్‌వైజర్, అసిస్టెంట్ మార్కెట్ సూపర్‌వైజర్, ఎల్‌డీసీ, అకౌంటెంట్, టైపిస్టు వివిధ పోస్టులు ఉండాలి. పలు పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల పనిభారం అధికమై అధికారులు, సిబ్బంది సతమతమవుతున్నారు. ఫలితంగా రాష్ట్రంలోని పలు మార్కెట్‌లో పర్యవేక్షణ కరువైంది.

రెగ్యులర్ సెక్రెటరీలు ఉన్నట్లయితే ఎప్పటిప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటారు. పంట కొనుగోళ్లలో దళారుల ప్రమేయాన్ని నియంత్రిస్తారు. కానీ ఇన్‌చార్జీల పాలన ఉండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రైతాంగం చెబుతోంది. ఇన్‌చార్జీల పాలన కొనసాగు తుండడంతో మార్కెట్లలో వ్యాపారులు, అడ్తీదారులు, ఖరీదుదారులు, కమీషన్ ఏంజట్లదే ఇష్టారాజ్యంగా తయారైంది. వ్యవసాయ మార్కెట్లలో నిబంధనల మేరకు కొనుగోళ్లు, చెల్లింపుల ప్రక్రియ జరగాల్సి ఉండగా అడుగడుగున రైతులను నిలువు దోపిడీ చేస్తున్నట్లు అరోపణలు చోటు చేసుకుంటున్నాయి.

# ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లోని బోధన, బోధనేతర సిబ్బందికి ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి

## డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్(డిఎటిఎ)

### రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



సమావేశంలో ప్రసంగిస్తున్న డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్(డిఎటిఎ) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ మోయునుద్దీన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్(డిఎటిఎ) ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ మోయునుద్దీన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ప్రజాకవి జయరాజు, ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొఫెసర్ విజయ్, ప్రొఫెసర్ వెంకట దాసు మారేడు, ప్రొఫెసర్ స్వామి దాసు, ప్రొఫెసర్ శ్రవణ్ కుమార్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, ప్రొఫెసర్ ఎం. నరసయ్య, ప్రొఫెసర్ శోభారాణి, ప్రొఫెసర్ శ్రీశోభ, ప్రొఫెసర్ బాగయ్య, కోల జనార్దన్, డాక్టర్ వనమాల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమా వేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాలు ఇంజి నీరింగ్ విద్యను వ్యాపారంగా మార్చి లాభాలు గడిస్తున్నాయని, అధ్యాపకులకు సరైన జీతాలు చెల్లించడం లేదని, విద్యార్థులకు నాణ్యత విద్యను అందజేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేనేజ్‌మెంట్ బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరిం చడం లేదని, యుజీసీ, ఏఐ సీటీఈ, టిఎఎఫ్ఆర్‌సి లాంటి ప్రభు త్వరంగ సం స్థలను నిబంధ నలను పాటిం చడం లేదని, విద్యార్థులకు సరైన విద్యను గుణాత్మక విద్యను అందించడం లేదన్నారు. ఈ సమస్యలపై ప్రభు త్వ యూనివర్సిటీలు కనీసం స్పందించడం లేదని, ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యజ మాన్యంపై చర్యలు తీసుకోకుండా వారితో కుమ్మక్కై విద్యా ర్థులకు అధ్యాపకులకు నాన్ టీచింగ్ సిబ్బందికి అన్యాయం చేస్తున్నారని, ఈ అన్యా యాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న ఉపా ధ్యాయులు, విద్యార్థులను మేధావులను బుద్ధి జీవులను ఏకంచేసి పోరాడుతామని తెలియజేస్తున్నాము.

# తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో బంకర్

## స్థావరాలను కూడా గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని ముర్కరాజుగుట్టల అడవుల్లో మావోయిస్టుల బంకర్‌ను సిఆర్‌పిఎఫ్‌కు చెందిన కోబ్రా బలగాలు గుర్తించాయి ఛత్తీస్ గడ్‌లోని బీజాపూర్ జిల్లా పరిధిలో ముర్క రాజుగుట్ట అటవీ ప్రాంతంలో ఈ బంకర్‌ను 160 చదరపు అడుగుల విస్తీర్ణంలో భూగర్భంలో పటి ష్టమైన కాంక్రీట్‌తో నిర్మించారు. ఇక్కడి నుంచి నక్సల్స్ ఖిల్లా అబూజ్‌మడ్ సమీంపలోనే వుండడంతో సిఆర్‌పిఎఫ్ బలగాలతో పాటు ఛత్తీస్‌గఢ్ రిజర్వ్ బలగాలు ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. నక్సల్స్ ఏరివేత కోసం సాగుతున్న గాలింపులో భాగంగా కోబ్రా 208 బెటాలియన్ బలగాలకు ఈ బంకర్ కనిపించింది. జీడిపల్లి బేస్ క్యాంపు నుంచి గాలింపు చేబట్టిన బలగాలు దీనిని గుర్తించాయి. ఈ బంకర్‌లో విద్యుత్ ఉత్పత్తి కోసం ఆరు సౌర పలకాలు, ఆరు జెర్కెన్లు, రెండు సీలింగ్ ఫ్యాన్లు, నక్సల్స్ ధరించే యూనీఫాం వుండగా వాటిని భద్రతా బలగాలు జప్తు చేశాయి. మొదట ఈ బంకర్‌లో మందు పాతరలు వున్నాయేమోనని అనుమానించిన పోలీసులు బాంబు పేలుడు నిరోధక బృందంచేత తనిఖీలు చేయించాయి. అయితే అలాంటివి ఏమీ లేక పోవడంతో ఊపిరి పీల్చుకున్నాయి. కాగా ఈ బంకర్‌కు సమీపంలోనే అ త్యవ సర పరిస్థితుల్లో దాక్కునేందుకు మావోయిస్టులు 12 స్థావరాలు ఏర్పాటు చేసుకోగా వాటిని కూడా భద్రతా బలగాలు గుర్తించాయి. ఇందులో పేలుడు పదార్థాలు లేకపోవడంతో అన్నింటిని ధ్వంసం చేశారు. నక్సల్స్ అగ్రనేత హిడ్మాతో పాటు మరికొందరు ముఖ్య నేతలు ఇక్కద తలదాచుకుని వుండే వారని పోలీసులు స్థానికుల నుంచి అందిన సమాచారంతో పోలీసులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో మరిన్ని బంకర్లు, స్థావరాలు వుంటాయనే అనుమానంతో భద్రతా బలగాలు గాలింపును కొనసాగిస్తున్నాయి.

# ఉప్పల్ స్టేడియంలో నార్త్‌స్టాండ్‌కు నా పేరు తొలగించడం అన్యాయం

## మాజీ క్రికెటర్ అజారుద్దీన్

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు తన పేరును తొలగించడంపై ఇండియన్ క్రికెట్ మాజీ కెప్టెన్, క్రికెటర్ అజారుద్దీన్ అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. అజారుద్దీన్ పేరును ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ నుంచి తొలగిం చాలంటూ అంబుడ్స్‌మెన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించిన నేపథ్యంలో అజారుద్దీన్ బంజారా హిల్స్‌లోని తన నివాసంలో ఆది వారం విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదేళ్ల పాటు ఇండియన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా, 19 యేళ్లు క్రికెటర్‌గా దేశ క్రికెట్ జట్టుకు సేవలందించానని అలాంటి తన పేరుపై ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ స్టాండ్‌గా పేరు పెట్టుకున్నారని దానిపై కొంతమంది కావాలని రాజకీయంచేసి లార్డ్స్ క్రికెట్ క్లబ్‌తో కోర్టుల్లో పిటిషన్ వేయించారని అన్నారు. తనపై వచ్చిన పలు ఆరోపణలను గతంలోనే కోర్టు కొట్టేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒక హైదరాబాదీగా దేశం గర్వించే స్థాయిలో తాను ఎదిగానని కొంతమంది చేస్తున్న కుట్రలకు తాను న్యాయపరంగా సమాధానం చెప్తానని అన్నారు. నా జీవితాన్ని క్రికెట్ కోసం అంకితం చేశానని ఎంతో కష్టపడ్డానని అన్నారు. అనాడు క్రికెట్ అభిమానుల కోరిక మేరకు తన పేరును స్టాండ్స్‌కు పెట్టారని అన్నారు. తనకు వేలాదిగా తన అభిమానులు, శ్రేయోభిలాషులు ఫోన్లు చేస్తున్నారని, నార్త్ స్టాండ్స్‌కు తన పేరును తొలగించడాన్ని వారు ఖండిస్తున్నారని అన్నారు.



బంజారాహిల్స్‌లో తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ క్రికెటర్ అజారుద్దీన్

# 27న మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష

## నేటి నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ల కోసం నిర్వహించే మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్-2025ని ఈ నెల 27న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను నేటి(సోమవారం) నుంచి విద్యార్థులు మోడల్‌స్కూల్ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మోడల్ స్కూల్ అడిషనల్ డైరక్టర్ తెలిపారు. మోడల్ స్కూల్స్‌లో 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో చేరే వారికి ఈ నెల 27న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు. అలాగే 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లలో ప్రవేశాల కోసం 27న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మోడల్ స్కూళ్లలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ పరీక్షకు హాజరు కావాలని సూచించారు.

# దుబాయిలో చిక్కుకున్న లింగయ్యకు ఆపన్నహస్తం

## సిఎం రేవంత్, మంత్రి పొన్నంకు సెల్ఫీ విడియో పంపిన బాధితుడు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తాను దుబాయిలో చిక్కుకున్నాను.. రక్షించండి.. అంటూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన చొప్పరి లింగయ్య అనే గల్ఫ్ కార్మికుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వేడుకుంటూ ఇటీవల ఒక సెల్ఫీ వీడియో పంపించాడు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ దృష్టికి తీసికెళ్లారు. ఆయన దుబాయిలోని సామాజిక సేకులు సుతారి సత్యం పటేల్‌ను సంప్రదించి లింగయ్యకు అవసరమైన సహాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా దౌత్య ప్రయత్నాలు కూడా కొనసాగుతున్నాయి.

# హైడ్రా లాగా.. కోబ్రా తీసుకొస్తాం: కార్తీక్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20:** కాంగ్రెస్ నేతలపై బిఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విమర్శలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్ లో రాజేంద్రనగర్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి అధ్యక్షతన అత్తాపూర్ డివిజన్ నుండి పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్.. వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లా డుతూ.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందంటే హైవే రోడ్డు మీద పడ్డ మందు లారీ లెక్క అయిందని ఎద్దేవా చేశారు. ఎవరికి దొరికినంత వాళ్లు దోచుకొని పోదాం అనే తప్ప.. పార్టీని బతికిద్దాం అని ఎవరికి లేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు హైదరాబాద్ అసెట్ ప్రొటెక్షన్ అని హైడ్రా ఎలా తీసుకొచ్చారో.. మేము కాంగ్రెస్ వాళ్ల కబ్జాచేసిన వాటిని తిరిగి తీసుకురావడానికి కోబ్రా అని తెస్తామని ఆయన అన్నారు.

# పత్తి విత్తన ధర రూ.37 పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పత్తి విత్తనాల ధరలను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఒక్కో ప్యాకెట్‌పై 37 రూపాయల చొప్పున పెంచింది. ప్రధానంగా బీటీ2 పత్తి విత్తన ప్యాకెట్ల ధరను పెంచింది. ప్రస్తుతం పత్తి విత్తనాలకు సంబంధించి 864 రూపాయలు ఉన్న ప్యాకెట్ ధరను 901 రూపాయలకు పెంచింది. దీంతో రైతులపై ఒక్కో ప్యాకెట్‌పై రూ. 37 చొప్పున 2 కోట్ల ప్యాకెట్లకు గానూ రూ.74 కోట్ల భారం పడనుంది. రాష్ట్రంలో ఈ వానకాలం సీజన్‌లో సుమారు 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తున్నది. ఎకరానికి 2 ప్యాకెట్ల చొప్పున మొత్తం కోటి ప్యాకెట్లు అవసరం అవుతాయి. ప్రభుత్వం 2.4 కోట్ల విత్తన ప్యాకెట్లను అందుబాటులో ఉంచింది. రైతులు 2 కోట్ల ప్యాకెట్లు కొనుగోలు చేస్తారని అంచనాలున్నాయి.

# టిజి ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలు

## నోటిఫికేషన్ త్వరలో విడుదల: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్‌టిసి)లో 3038 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను త్వరలోనే జారీ చేయను న్నట్టు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌టిసిలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్‌టిసిలో మహి ళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని.. తద్వారా ఆర్‌టిసిలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు.

ఇప్పటి వరకు ఆర్‌టిసిలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశా రని.. వారు రూ. 5500 కోట్ల రూపాయలు ఆదా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని.. ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి సంస్థ సన్నద్ధం అయిందని మంత్రి తెలిపారు. 3038 ఉద్యోగాల్లో.. డ్రైవర్ పోస్టులు 2000,శ్రామిక్ 743, డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్), 84 డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్), 114 డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 25 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 18 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్), 23 సెక్షన్ ఆఫీసర్(సివిల్) 11, అకౌంట్ ఆఫీసర్స్ 6, మెడికల్ ఆఫీసర్స్ జనరల్ 7,మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ 7 పోస్టుల కు త్వరలోనే నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# 51వేలు దాటిన గాజా యుద్ధ మరణాలు

## లక్షా 16 వేలకు పైగా ప్రజలకు గాయాలు

**గాజాసిటీ, ఏప్రిల్ 20:** గాజాలో ఏడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధం వల్ల మరణాల సంఖ్య 51 వేలు దాటింది. లక్షా 16 వేలకు పైగా ప్రజలు గాయపడినట్లు గాజా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. గత 48 గంటల వ్యవధి లోనే ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 92 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది రెండు నెలల కాల్పుల విరమణ తర్వాత ఇజ్రాయెల్ తీవ్రమైన దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. కాల్పుల విరమణ ఒప్పందం కోసం సగం మంది బందీలను విడుదల చేయాలని తాజాగా ఇజ్రాయెల్ హమాస్‌ను కోరితే అందుకు హమాస్ నిరాకరించడంతో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మండిపడ్డారు. గాజాలో యుద్ధం కొనసాగించడం తప్ప వేరే మార్గం లేదని, హమాస్‌ను అంతం చేసే వరకు తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.





హమాస్ కోరికలను ఇప్పుడు తాము అంగీకరిస్తే సైనికుల పోరాటాలకు ఫలితం ఉండదని తెలిపారు. ప్రాణాలకు తెగించి పోరాడిన సైనికులకు విలువ ఉండదని చెప్పారు. బందీల విడుదలకు ప్లాన్ ఉంది కానీ, ప్రధానమంత్రి నెతాన్యాహూపై బందీల కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిని విడిపించేందుకు ఆయన వద్ద ఎలాంటి ప్రణాళిక లేదని ఆరోపించారు. 59 మంది బందీలను విడిపించేందుకు ఆయన ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని కోరారు. నినాదాలు, ప్రసంగాలతో నిజాన్ని దాచలేరని విమర్శించారు. మరోవైపు తమ అధీనంలో బందీగా ఉన్న అమెరికా ఇజ్రాయెల్ పౌరుడు ఎడాన్ అలెగ్జాండర్‌కు సంబంధించి హమాస్ స్పష్టత ఇచ్చింది. అలెగ్జాండర్ ఎక్కడున్నాడో, ఎలా ఉన్నాడో తమకు తెలియదని చెప్పింది. అతడికి కాపలాగా నియమించిన గార్డు చనిపోయి కనిపించాడని వివరించింది.

2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేసి 250 మందిని బందీలుగా తీసుకెళ్లింది. కాల్పుల విరమణ ఒప్పందాల్లో భాగంగా బందీలలో కొందరిని ఇజ్రాయెల్‌కు హమాస్ ఇంతకుముందు అప్పగించింది. పలువురు వివిధ దాడుల్లో మరణించారు. హమాస్ వద్ద ఇంకా 59 మంది బందీలు ఉన్నట్టు తెలుస్తోంది.

# భారతీయ పౌరుడి సూట్‌కేస్‌లో బంగారు ఇటుకలు

**లుసాకా, ఏప్రిల్ 20:** ఓ భారతీయ వ్యక్తి (27) నుంచి కోట్ల కొలదీ డాలర్ల డబ్బు కట్టలు, చిన్నసైజు బంగారు ఇటుకలు బయల్పడ్డాయి. జాంబియి దేశ రాజధాని అయిన లుసాకి ఎయిర్‌పోర్ట్‌లో ఈ కళ్లు చెదిరే సంపద బయట పడింది. స్థానిక కెన్నెత్ కౌండా అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహిస్తోన్న తనిఖీల్లో సదరు భారతీయ యువకుడి దగ్గర్నుంచి పెద్ద మొత్తంలో నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. జాంబియా దేశంలోని ప్రధాన విమానాశ్రయం అయిన లుసాకా ఎయిర్‌పోర్టు ద్వారా రెండు మిలియన్ డాలర్లకు పైగా (రూ. 17,07,74,505) నగదు, 500,000 డాలర్ల విలువైన బంగారాన్ని అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించిన భారతీయుడిని అరెస్టు జాంబియన్ కస్టమ్స్ అధికారులు శనివారం తెలిపారు. 27 యేళ్ల వ్యక్తి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌కు వెళుతుండగా, స్థానిక కెన్నెత్ కౌండా అంతర్జాతీయ విమానాశ్రయంలో మల్టీ ఏజెన్సీ టీం అతని ప్రయత్నాన్ని అడ్డుకున్నట్లు డ్రగ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషన్ (డిఇసి)తెలిపింది. అతనివద్ద ఉన్న 2,320,000 డాలర్ల నగదు, 500,000 డాలర్ల విలువైన ఏడు బంగారు దిమ్మలను అడ్డుకున్నట్లు ఏజెన్సీ ఆ ప్రకటనలో వెల్లడించింది. జాంబియా మీడియా షేర్ చేసిన సదరు చిత్రాల్లో రబ్బరు బ్యాండ్‌లతో వంద డాలర్ల (డాలర్లు 100) నోట్లు.. కట్టకు వంద చొప్పున కట్టకు వంద చొప్పున కట్టలుగా ఉన్నాయి. డబ్బును ఒక నల్ల సంచిలో ప్యాక్ చేసి, ఆపై పెద్ద పాలీప్రొఫైలిన్ సూట్‌కేసులో ఉంచారు. 'ఈ విషయంపై దర్యాప్తు కొనసాగుతోంది' అని డిఇసి పేర్కొంది. 'చట్టం ఈ వ్యవహారాన్ని త్వరలోనే నిగ్గుతేల్చుతుంది' అని డిఇసి చెప్పింది. సదరన్ ఆఫ్రికా దేశం అయిన జాంబియా ఎయిర్‌పోర్టులలో ఇంతకుముందు కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. ఇలా ఉంటే.. రాగి, బంగారు ఖనిజాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ జాంబియా దేశ ఆర్థిక వ్యవస్థ పేదరికంలోనే ఉంది. అక్కడి జనాభా 60 శాతం కంటే ఎక్కువ మంది పేదరికంలో జీవిస్తున్నారని ప్రపంచబ్యాంకు నివేదికలు చెబుతున్నాయి. ఇలాగే, 2023లో జాంబియాలో ఆయుధాలు 127 కిలోగ్రాములు (280 పౌండ్లు), బంగారం, 5.7 మిలియన్ డాలర్ల నగదులో వెళ్తు నలుగురిని అరెస్టు చేశారు. ప్రాసిక్యూటర్లు వారిపై గూఢచర్యం ఆరోపణలను ఉపసంహించుకున్న తర్వాత వారిని విడుదల చేశారు.





# కుల్‌భూషణ్‌కు అప్పీలు హక్కులేదు

## పాక్ కోర్టుల్లో షెహబాజ్ సర్కారు వాదనలు

**పాకిస్థాన్, ఏప్రిల్ 20:** గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటూ పాక్ జైల్లో మగ్గుతున్న భారత నౌకాదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్‌కు అప్పీల్ చేసుకునే హక్కు లేదని పాకిస్థాన్ ప్రభుత్వం చెపుతోంది. 2019లో అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఇచ్చిన తీర్పులోని ఓ లొసుగును పాకిస్థాన్ ఇందుకోసం వాడుకుంటున్నది. 2019 జూన్‌లో అంతర్జాతీయ న్యాయస్థానం భారత్‌కు అనుకూ లంగా తీర్పు ఇస్తూ, కులభూషణ్ జాదవ్‌కు కాన్సులర్ యాక్సెస్ హక్కును కల్పించాలని చెప్పింది. ఈ కేసులో జాదవ్‌కు విధించిన మరణశిక్షను పునఃసమీక్షించాలని పాక్‌ను కోరింది. అప్పటి వరకు అతనికి ఉరిశిక్ష అమలు చేయవద్దని ఆదేశించింది. లొసుగులు వాడుకుంటున్న పాక్ అయితే 2023 మే నెలలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుకు నిరసనగా ఆందోళనలు జరిగాయి. ఈ అందోళనల్లో పాల్గొన్నారని ఆరోపిస్తూ సైనిక కోర్టులు కొందరిని దోషులుగా నిర్ధారించాయి. దీనిని సవాలు చేస్తూ ఆ దేశ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై ఇటీవల విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో పాక్ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు జాదవ్ కేసు గురించి ప్రస్తావన వచ్చింది. గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత పౌరుడు జాదవ్‌కు ఉన్న అప్పీలు హక్కు, అల్లర్ల కేసుల్లో దోషులుగా తేలిన పాక్ పౌరులకు ఇవ్వలేదని వారి తరఫు న్యాయవాది ఆరోపించారు. దీనిపై పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ న్యాయవాది స్పందిస్తూ, అప్పట్లో దేశ న్యాయవ్యవస్థలో ఉన్న లోపాన్ని గుర్తించి ఐసీజే జాదవ్‌కు కాన్సులర్‌తో మాట్లాడేందుకు అనుమతిస్తూ తీర్పును ఇచ్చిందని అన్నారు. కానీ ఈ తీర్పు తర్వాత వియన్నా ఒప్పందానికి అనుకూలంగా చట్టాల్లో పలు మార్పులు చేసినట్లు వెల్లడించారు. ఇది కేవలం పునఃసమీక్షకు మాత్రమే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇక 2023అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్న పౌరులకు, ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేసుకునే హక్కును కల్పించే అంశంపై అటార్నీ జనరల్ మన్సూర్ ఉస్మాన్ అవాన్ అధికారులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. కనుక దీనికి రెండు రోజుల సమయం ఇవ్వాలని కోరినట్లు కోర్టు పేర్కొంది. భారత నావికాదళంలో పనిచేసి, పదవీ విరమణ పొందిన కుల్‌భూషణ్ జాదవ్ ఇరాన్‌లోని చాబహార్‌లో వ్యాపారం చేసేవారు. 2016లో పాక్ ఏజెంట్లు ఇరాన్‌లో ఉన్న ఆయనను అపహరించారు. ఆ తర్వాత బలోచిస్థాన్‌లోకి తీసుకొచ్చి జాదవ్‌ను అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. 2017ఏప్రిల్‌లో గూఢచర్యం ఆరోపణలపై పాకిస్థాన్ మిలిటరీ కోర్టు కులభూషణ్ జాదవ్‌కు మరణశిక్ష విధించింది. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌లో ఉంటున్న జాదవ్‌ను పాకిస్థాన్అపహరించిందని ఆరోపించింది. ఆ మరణశిక్షను సవాల్ చేస్తూ భారత్ అంతర్జాతీయ న్యాయస్థానంలో అప్పీలు చేసింది. 2019లో దీనిపై దర్యాప్తు చేసిన ఐసీజే జాదవ్‌కు భారత అధికారులతో మాట్లాడే అవకాశం కల్పించింది.





## ఢిల్లీఎయిర్‌పోర్టుపై సిఎం ఓమర్ అబ్దుల్లా అసహనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** ఢిల్లీ విమానాశ్రయంపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనగర్ నుంచి ఢిల్లీకి ఆయన ప్రయాణిస్తోన్న విమానాన్ని జైపూర్‌కు దారి మళ్లించడంపై మండిపడ్డారు. విమానం బయలుదేరిన మూడు గంటల అనంతరం దారి మళ్లించారని, ఢిల్లీ విమానాశ్రయం తీరు దారుణంగా ఉందని ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. జైపూర్ నుంచి తిరిగి ఎప్పుడు బయల్దేరుతామో కూడా తెలియదని, దీని గురించి ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ప్రయాణికుల విషయంలో వారి బాధ్యతారాహిత్యం చూస్తుంటే సహనం నశించిపోతోందని, తాను మర్యాదగా మాట్లాడే పరిస్థితుల్లో కూడా లేనని విరుచుకుపడ్డారు. ప్రతికూల వాతావరణం కారణంగా విమానాలు ఆలస్యం అవుతున్నాయని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. జమ్మూ విమానాశ్రయంలో కూడా వాతావరణం సరిగా లేకపోవడంతో చాలా విమానాలు రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. సోషల్‌మీడియాలో తన అసహనాన్ని వ్యక్తం చేసిన సీఎం ఒమర్ అబ్దుల్లా 'జమ్మూ నుంచి బయలుదేరిన విమానం మూడు గంటల పాటు గాల్లోనే ఉంది. ఢిల్లీ విమానాశ్రయంలో రద్దీగా ఉండటం లేదా అంతరాయం వల్లనో జైపూర్‌కి దారి మళ్లించారు. రాత్రి 1 గంటకు విమానం మెట్లపై నిలబడి గాలి పీల్చుకుంటున్నాను. ఇక్కడి నుంచి ఎప్పుడు బయలుదేరుతామో నాకు తెలియదు అని ఆయన అన్నారు. తర్వాత మరో పోస్ట్ పెట్టిన ఆయన తాను ఆదివారం ఉదయం 3:00 గంటల తర్వాత ఢిల్లీకి చేరుకున్నానని తెలిపారు. దీనిపై విమానాశ్రయ అధికారులు ఆదివారం ఉదయం గాలి దిశమారడం వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నాం. విమాన సర్వీసుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవడానికి మీవిమానయాన సంస్థతో టచ్‌లో ఉండండి. మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం.

# నిర్బంధ హిందీపై ఏకమవుతున్న థాకరేలు

**ముంబయి, ఏప్రిల్ 19:** ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ హిందీ, మరాఠీ మీడియం పిల్లలందరికీ హిందీ భాషను తప్పనిసరిగా బోధించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిని మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ థాక్రే ఇప్పటికే ఖండించగా, తాజాగా ఉద్ధవ్ థాక్రే కూడా దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. అందుకే హిందీ తప్పనిసరి చేసిన వేళ సమైక్యంగా పోరాడేందుకు థాక్రేలు ఏకం అవుతున్నారన్న చర్చ మొదలైంది. హిందీ నటుడు, దర్శక, నిరాత మహేశ్ మంజ్రేకర్ పాడ్‌కాస్ట్‌లో ఎంఎన్ఎస్ అధినేత రాజ్ థాక్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్ధవ్‌తో ఉన్న విభేదాలపై స్పందిస్తూ, మహారాష్ట్ర ప్రయోజనాలు, మరాఠీ భాషను రక్షించుకునేందుకు తమ మధ్య నెలకొన్న చిన్నచిన్న వివాదాలను పక్కన పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే సిద్ధంగా ఉంటే, ఆయనతో పనిచేసేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఆయన చెప్పారు. పెద్ద సమస్యలు ఎదురైనప్పుడు, మన మధ్యఉన్న విబేధాలు చిన్నవిగా కనిపిస్తాయి. మా మధ్య ఉన్న విభేదాలను మరాఠీలు అంతగా పట్టించుకోరు. మేము ఇద్దరం కలిసి పనిచేయడం పెద్ద కష్టమేం కాదు. కానీ ఆ సంకల్పం ఉందా లేదా అన్నదే ముఖ్యం అని రాజ్‌థాక్రే పేరొన్నారు. ఇందులో వ్యక్తిగత ఇష్టాఇష్టాలు ఏమీలేవని, విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యమని అన్నారు. ఇదే అంశంపై ఉద్ధవ్ థాక్రే స్పందిస్తూ, మహారాష్ట్ర ప్రయోజనాల కోసం తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శివసేనలో ఒకప్పుడు బాల్ థాక్రేకు వారసుడి పేరొందిన రాజ్ థాక్రే, ఉద్ధవ్ థాక్రేతీరుతో ఆ పార్టీ నుంచి 2005లో బయటకు వచ్చేశారు. అంతేకాదు మరుసటి ఏడాదే ఎంఎన్ఎస్ పేరుతో సొంతంగా పార్టీ స్థాపించారు. మహారాష్ట్రలో విద్యార్థులకు బలవంతంగా హిందీ బోధించడాన్ని తాము అనుమతించమని శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాక్రే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు హిందీని తప్ప నిసరి మూడో భాషగా బోధించాలని రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయించడంపై ఉద్ధవ్ థాక్రే మండిప డ్డారు. శివసేన(యూబీటీ) కార్మికుల విభాగం భారతీయ కామ్‌గర్ సేనకార్యక్రమంలో ప్రసంగించిన ఉద్ధవ్ థాక్రే, తమ పార్టీకి హిందీ భాష పట్ల విముఖత లేదని,కానీ దానిని ఎందుకు బలవంతంగా అమలు చేస్తున్నారని ఫడణవీస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మహారాష్ట్రలోని మరాఠీ, ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు హిందీని తప్పనిసరిగా మూడో భాషగా బోధించాలని సర్కార్ నిర్ణయించింది. పైగా దీనిని ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సంకల్పించింది. దీనితో మహారాష్ట్ర ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇదే అంశంపై థాకరేలు ఏకమవుతారనే ప్రచారం ఊపందుకుంది.



# జైనదేవాలయం కూల్చివేతపై నిరసన



**ముంబై, ఏప్రిల్ 20:** జైన దేవాలయం కూల్చివేతపై జైనులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ తమ ఆలయాన్ని కూల్చివేశారని మండిపడ్డారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. విలే పార్లే ఈస్ట్‌లోని నేమినాథ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఉన్న అక్రమ జైన దేవాలయాన్ని ఏప్రిల్ 15న బీఎంసీ అధికారులు బుల్డోజర్లతో కూల్చివేశారు. దీనిపై జైన సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జైనులు ఎత్తున నిరసన తెలిపారు. బీఎంసీ చర్యను వ్యతిరేకించారు. కాగా, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు రామకృష్ణ హోటల్ యజమానుల సూచన మేరకు జైన ఆలయాన్ని కూల్చివేశారని జైనులు ఆరోపించారు. కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిన ప్పటికీ బీఎంసీ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. దీనిపై కోర్టులో పోరాడుతామని అన్నారు. ఆలయాన్ని కూల్చివేసిన చోట టెంట్లు వేసి విగ్రహాలను అక్కడ ఉంచారు. ప్రార్థనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. శ్రీ 1008 దిగంబర్ జైన్ మందిర్ ట్రస్ట్ నిర్వహణలో ఉన్న ఈ ఆలయాన్ని 1962లో అభివృద్ధి చేశారు. మరోవైపు జైన మందిరం కూల్చివేత నేపథ్యంలో మహారాష్ట్రతో పాటు బీఎంసీలో అధికారంలో ఉన్న బీజేపీపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కూల్చివేతనను పర్యవేక్షించిన వార్డ్ ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమిషనర్ నవనాథ్ ఘుడ్గే పాటిల్‌ను బదిలీ చేశారు. అయితే కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తాను పని చేసినట్లు ఆయన తెలిపారు. చట్టపరమైన అన్ని విధానాలను అనుసరించినట్లు వెల్లడించారు.

## పెళ్లి పీటలపై వధువు తల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్20:** ఉత్తరప్రదేశ్, మీరట్‌లోని బ్రహ్మపురికి చెందిన 22 ఏళ్ల మహ్మద్ అజీమ్ అనే వ్యక్తికి కొన్ని నెలల క్రితం శామిలీ జిల్లాకు చెందిన మంతశా(21) అనే యువతితో పెళ్లి నిశ్చయం అయింది. మంతశా అన్న నదీమ్, వదిన షాయెదా ఆ పెళ్లి కుదిర్చారు. మార్చి 31వ తేదీన పెళ్లి వేడుక ఘనంగా జరిగింది. పెళ్లి తంతు అయిపోయిన తర్వాత అజీమ్ పరదా తెరిచి భార్యను చూశాడు. అక్కడున్న వ్యక్తిని చూసి షాక్ అయ్యాడు. మంతశా ఉండాల్సిన స్థానంలో 45 ఏళ్ల ఆమె తల్లి ఉంది. అక్కడ పిల్ల బదులు పిల్ల తల్లిని చూసి అతడి కళ్లు బైర్లు కమ్మాయి. ఇదేంటని ప్రశ్నించాడు. దీంతో అసలు కథ మొదలైంది. ఆ మహిళతో కాపురం చేయకపోతే రేప్‌కేసు పెడతామంటూ నదీమ్, షాయోదా బెదిరింపులకు దిగారు. కొన్ని రోజుల పాటు మౌనంగా భరించిన అజీమ్ గురువారం పోలీస్ స్టేషన్‌కువెళ్లాడు. నదీమ్, మంతాషాలపై ఫిర్యాదుచేశాడు. పెళ్లి సందర్భంగా 5లక్షల రూపాయలు చేతులు మారాయి. ఆ మోసాన్ని నేను ప్రశ్నించాను. వాళ్లు నాపై బెదిరింపులకు దిగారు అన్నాడు. పోలీస్ కేసు నేపథ్యంలో రెండు వర్గాల మధ్య సెటిల్‌మెంట్ జరిగింది.



# భారత్‌లో ట్రంప్ రైతుగామారితే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** కృత్రిమమేథ(ఎఐ)తో ప్రస్తుతం సాధ్యం కానిదంటూ ఏదీలేదని ఇప్పటికే రుజువయింది. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఏఐ ద్వారా వింతలు వినోదాలు సృష్టిస్తున్నారు. 20 ఏళ్ల వయసు వారిని 80 ఏళ్ల వృద్ధులుగా, క్రికెటర్లను పండ్లు అమ్ముకునే వాళ్లుగా, బిలియనీర్లను మురికివాడల్లో నివసించేవాళ్లుగా ఇలా ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టుగా సృష్టించిన సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఎప్పుడూ సీరియస్ లుక్స్, సంచలన నిర్ణయాలతో ప్రపంచ దేశాలకు వణుకుపుట్టించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌లో రైతుగా మారితే ఎలా ఉంటారోనన్నది ఊహించుకోండి. ఆ ఊహకు రూపమిచ్చాడు ఓ నెటిజన్. ట్రంప్ పొలం గట్ల వెంబడి సైకిల్‌పై గడ్డిని మోస్తూ, ఆవులను తీసుకెళ్తున్నట్లు ఏఐ సాంకేతికతతో వీడియోని రూపొందించారు. అంతేకాదు గ్రామంలోని చెట్టుకింద స్నేహితులతో ముచ్చటిస్తున్నట్లు, దుకాణంలో చిన్నారులకు దీపావళి టపాసులు కొనిచ్చి సంప్రదాయ దుస్తుల్లో దీవాళి వేడుకల్లో పాల్గొన్నట్లు ఈ వీడియో రూపొందించారు. ఈ వీడియోకి నేపథ్య సంగీతంగా 'బలగం' చిత్రంలోని ఫేమస్ 'తెల్లాతెల్లాని పాలదారలల్లే..' అని సాగే పాటను జత చేశారు. అంతేకాదు ట్రంప్ చెరకు రసం అమ్ముతున్నట్లు కూడా వీడియోని సృష్టించారు. ప్రస్తుతం ఈ వీడియోలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.




# అంతరిక్షంలో రోదసీ యాత్రికుడి జన్మదినవేడుక

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** సాధారణంగా ప్రపంచంలో చాలా మంది వృద్ధులు కూడా వారి 70వ పుట్టినరోజును జరుపుకుంటారు. కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేసి నిర్వహించుకుంటారు. కానీ, నాసా అత్యంత వయోవృద్ధ రోదసీ యాత్రికుడు డాన్ పెటిట్ మాత్రం తన 70వ పుట్టినరోజును వినూత్నంగా ప్లాన్ చేశాడు. ఎలాగంటే ఏకంగా భూమికి దూరంగా, అంతరిక్షంలో సోయుజ్ నౌకలో బర్త్‌డే జరుపుకున్నాడు. ఇది నిజంగా ఒక అరుదైన సందర్భమని చెప్పవచ్చు. డాన్ పెటిట్ అంతరిక్షంలో 70వ పుట్టినరోజును తన సహచరులతో కలిసి నిర్వహించుకున్నాడు.

**అంతరిక్ష మిషన్ ముగింపు:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 7 నెలలపాటు కొనసాగిన ఆయన మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత, డాన్ పెటిట్, రష్యన్ కాస్మోనాట్‌లు అలెక్సీ ఓవ్‌చినిన్, ఇవాన్ వాగ్నర్‌తో కలిసి, ఆదివారం కజకిస్తాన్‌లోని జెజ్కజ్గన్ పట్టణం సమీపంలో సోయుజ్ ఎంఎస్-26 రోదసీ నౌకలోన భూమికి తిరిగి వచ్చారు. నాసా ప్రకారం, ఈ మిషన్ 220 రోజులకు పైగా గడిచింది. ఈ సమయంలో డాన్, అతని సహచరులు భూమిని 3,520 పరిభ్రమించి, 9.33 కోట్ల మైళ్ల దూరాన్ని ప్రయాణించారు.

**అంతరిక్ష ప్రయాణంలో 70వ పుట్టినరోజు**

పెటిట్‌కు ఇది నాల్గవ అంతరిక్ష యాత్ర. తన 29 యేళ్ల కెరీర్‌లో, అతను మొత్తం 18 నెలలకు పైగా అంతరిక్షంలో గడిపాడు. ఈమధ్య కాలంలో, ఆయన సాహసపూరిత ప్రయాణం మరింత ప్రత్యేకంగా మారింది. 70వ పుట్టినరోజు వేడుక కూడా స్పెషల్ అని చెప్పవచ్చు. అంతరిక్ష నౌక నుంచి భూమి వైపు దూసుకుంటూ, కజకిస్తాన్‌లోని సుదూర ప్రాంతంలో సోయుజ్ ఎంఎస్-26 క్యాప్సూల్ ల్యాండ్ అయింది. ల్యాండింగ్ సమయంలో రోదసీ యాత్రికులు కాసేపు అలసినట్లు కనిపించారు. కానీ, వారి ఆరోగ్యం సర్వసాధరణంగా ఉన్నట్లు సానా వెల్లడించింది.

**అనేక అంశాల్లో పరిశోధనలు**

ఐఎస్ఎస్‌లో గడిపిన 220 రోజుల సమయానికి డాన్, అలెక్సీ, ఇవాన్ ఇలా ముగ్గురు కాస్మోనాట్‌లు, వివిధ అన్వేషణల్లో పాల్గొని, కొత్త సాంకేతికతలను పరిచయం చేశారు. నీటి శుద్ధీకరణ సాంకేతికత, వివిధ పరిస్థితుల్లో మొక్కల పెరుగుదల, గురుత్వాకర్షణలో ప్రవర్తన వంటి అంశాల్లో కాకుండా, మనుషుల జీవితాలకు సంబంధించి అనేక కీలకమైన అంశాలపై కూడా రీసెర్చ్ చేశారు.

భూమికి తిరిగి వచ్చేటప్పుడు ల్యాండింగ్ తర్వాత, రోస్కాస్మోస్ స్పేస్ ఏజెన్సీ ప్రకారం. క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకున్నప్పుడు కాస్మోనాట్‌ల ఆరోగ్యం సర్వసాధారణంగా ఉంది. రెస్క్యూ బృందం వారిని ఒక టెంట్‌కు తీసుకెళ్లింది. అక్కడ చికిత్స చేసిన తర్వాత, డాన్ పెటిట్ కజకిస్తాన్‌లోని కరగండా నగరానికి విమానంలో ప్రయాణించారు. ఆ తర్వాత నాసా జాన్సన్ స్పేస్ సెంటర్‌కు టెక్సాస్‌లో తిరిగి వెళ్లారు.



# బిజెపి నేతల వ్యాఖ్యలపై హైకమాండ్ వార్నింగ్

## నిషికాంత్‌దూబే, దినేశ్‌శర్మల వ్యాఖ్యలు వారి వ్యక్తి గతం: జెపి నడ్డా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** వక్ఫ్ సవరణ చట్టం, బిల్లులపై రాష్ట్రపతికి గడువు విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై వివాదం ఇంకా సద్దుమణగకముందే బీజేపీ నేత, లోక్‌సభ సభ్యుడు నిశికాంత్ దుబె సర్వోన్నత న్యాయస్థానంపై చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిమాణలపై బీజేపీ స్పందించింది. అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పార్టీ నాయకులను, ఇతరు సభ్యులను ఆదేశించినట్లు పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. న్యాయవ్యవస్థ, ప్రధాన న్యాయమూర్తిపై ఎంపీలు నిశికాంత్ దుబే, దినేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలతో బీజేపీకి ఎటువంటి సంబధంలేదని అవి వారి వ్యక్తిగత వ్యాఖ్యలని అన్నారు. కానీ జేపీపీ వాటితో ఏకీభవించదు. అలాంటి వ్యాఖ్యలకు ఎప్పుడూ మద్దతు ఇవ్వదు. బీజేపీ వాటిని పూర్తి తిరిస్కరిస్తుంది. ప్రజాస్వామ్యంలో విడదీయరాని భాగమైన న్యాయవ్యవస్థ పట్ల అధికార పార్టీకి గౌరవం ఉంది. మా పార్టీ రాజ్యాంగ రక్షణకు బలమైన స్తంభం అని జేపీ నడ్డా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేస్తే ఇక పార్లమెంటు భవనాన్ని మూసుకోవాల్సిందేనంటూ నిశికాంత్ దుబె ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ, పార్లమెంటు శాసనాధికారాల్లోకి న్యాయస్థానాలు చొరబడుతున్నాయని, చట్టసభ్యులు చేసిన చట్టాలను కొట్టివేస్తున్నాయని విమర్శించారు. జడ్జీలను నియమించే అధికారం ఉన్న రాష్ట్రపతికే సుప్రీంకోర్టు ఆదేశాలిస్తోందంటూ అగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో అధికరణం 368 ప్రకారం చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని అన్నారు.

ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వగలదని, పార్లమెంటుకు మాత్రం కాదని తెలిపారు. పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తున్న నేపథ్యంలో నిశికాంత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గవర్నర్ పంపిన బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతికి గడువు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అభ్యంతరం వ్యక్తం చేయడం వల్ల ఆ తీర్పు కూడా చర్చనీయాంశమైంది. అయితే ఈ రెండు అంశాల్లో కోర్టు తీసుకున్న నిర్ణయాలను విపక్షాలు అభినందించాయి.

# అమ్మవారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ దంపతులు

**అనకాపల్లి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని ఆదివారం ఆర్ఈసీఎల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీ తేజ్, జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో. సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపలి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చంద్రబాబు సైకత శిల్పం

**విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో వినూత్న రీతి లో ఘనంగా నిర్వహించారు. విశాఖ బీచ్ రోడ్ ఎం జి ఎం లాన్ దరి సముద్ర తీరంలో ఇసుక తిన్నెలపై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సైకత శిల్పం ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారు.. ఈ సైకత శిల్పంను బీచ్ సందర్శకులు ఆసక్తి గా తిలకించారు.

## భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే

# గొప్ప దార్శనికుడు చంద్రబాబు

### జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి

**విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ సందర్భంగా ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు 75 ఏళ్ల వయస్సు లో యువకునిలా పనిచేస్తున్నారని అన్నారు. 7లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చారు అని అన్నారు సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మెగా డి ఎస్ సి కి నోటిఫికేషన్ ఇవ్వడాన్ని, సీఎం చంద్రబాబు కు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. మరో రెండు పర్యాయాలు చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప దార్శనికుడు చంద్రబాబు అని అన్నారు. ఆయన మాటల్లోనే నేను ఈరోజు ఉంటాను రేపు ఉండను కానీ ఈ రాష్ట్ర ప్రజలు భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదని గొప్ప విజనరి అని చెప్పారు. శాసనమండలి విప్ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ సంక్షోభాన్ని అవకాశాలుగా మార్చుకునే వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు ను జైల్లో పెడితే 79 దేశాలలో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. టీడీపీ కి ఒక రూపాన్ని తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. చంద్రబాబు మైక్రోసాఫ్ట్ సంస్థ ను హైదరాబాద్ కు తీసుకువచ్చారు.పరిపాలన లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు దే అని చెప్పారు. శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ నాల్గవ సారి రాష్ట్రానికి సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని, గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిందని అన్నారు. క్లిష్ట పరిస్థితిలో రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా అయ్యి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని అన్నారు. కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రజా నాయకుడు.చంద్రబాబు నాయకత్వ లక్షణాలు కోసం ప్రపంచం చెప్పుకుంటుంది అని అన్నారు. ముందుగా కేక్ కట్ చేసి కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో భీమిలి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్, రాష్ట్ర కార్యదర్శులు లోడగల కృష్ణ , తోట రత్నం , జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి , ఈతలపాక సుజాత, వానపల్లి ఫణి గాయత్రి కుమారి , గుడిగట్ల సత్య , కేదారి లక్ష్మి ,నడిగట్ల శంకర్రావు, కన్నూరు అప్పలనాయుడు, దాసాన సత్యనారాయణ , కోటా నరేష్, గొర్లె అప్పారావు, బొడ్డేపల్లి లలిత కుమారి, తోటా శ్రీదేవి , లక్ష్మీ లావణ్య యాదవ్ , గోలగాని సౌజన్య తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అధునాతన సౌకర్యాలతో రుషికొండలో ఐకానిక్ సిటీ ఆఫ్ గోల్డ్

### ఈనెల 24 న త్రిదండి చిన్న జీయరు స్వామిచే శంకుస్థాపన



### మొదటి దశలో 180 విల్లాలు

### ప్రమోటర్స్ మురళీ కృష్ణ, సంతోష్

**విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :**

రుషికొండ ఐటీ హిల్ నెంబర్ 3 సమీపంలో 97 ఎకరాల్లో ఐకానిక్ సిటీ ఆఫ్ గోల్డ్ పేరిట టౌన్ షిప్ అందుబాటులోకి తీసుకురానున్నట్టు ప్రమోటర్స్ కె. మురళీ కృష్ణ, కె.సంతోష్ లు వెల్లడించారు. ఆదివారం హెూటల్ డాల్ఫిన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 24 న త్రిదండి చిన్న జీయరు స్వామి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్టు పేర్కొన్నారు. మొదటి దశలో 4,500 నుంచి 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల 180 విల్లాలు నిర్మిస్తామని చెప్పారు. కమర్షియల్ కాంప్లెక్స్ లు, కన్వెన్షన్ సెంటర్, ఫైవ్ స్టార్ హెూటల్, ఐటీ టవర్స్, ప్రీమియం అపార్ట్మెంట్స్ వంటి నిర్మాణాలు దశల వారీగా వస్తాయన్నారు. 45 వేల చదరపు అడుగుల్లో విశాలమైన క్లబ్ హౌస్ నిర్మిస్తున్నామని తెలిపారు. విశాఖ, తిరుపతిలలో ఫైవ్ స్టార్ హెూటల్స్ అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. తన సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో భారీగా పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో విశాఖలో శ్రీ రామ్ ప్రాపర్టీస్ దగ్గర విల్లాల నిర్మాణం చేపట్టామని, ఎన్.సి.సి.కి చెందిన భూమిలో ఐకానికా సిటీ ఆఫ్ గోల్డ్ టౌన్ షిప్ తీసుకువస్తున్నామని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగంలో తమకు 25 ఏళ్ల సుదీర్ఘ అనుభవముందని, బెంగళూరు లో గార్డెన్ సిటీ రియల్టర్స్ పేరుతోను, హైదరాబాద్ లో సైబర్ సిటీ పేరుతోను వేలాది అపార్ట్మెంట్ లు, విల్లాలు విక్రయించామని చెప్పారు. నిర్మాణ రంగంలో ప్రప్రథమంగా గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్ ప్రవేశపెట్టామన్నారు. ఈ సందర్భంగా ఐకానిక్ సిటీ ఆఫ్ గోల్డ్ బ్రోచర్ ను ప్రదర్శించారు.

# పరిపాలన సంస్కర్త చంద్రబాబు

### భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :**

దేశ రాజకీయాల్లో చంద్రబాబు ఒక రోల్ మోడల్ గా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం భీమిలి కార్యాలయంలో కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడి 75 వ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాలను శాసించిన అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందన్నారు. రాజకీయాల్లో కొత్త ఒరవడి తీసుకువచ్చిన పరిపాలనా సంస్కర్తగా చంద్రబాబును అభివర్ణించారు. అయిదేళ్ల వైసీపీ హయంలో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి శ్రమిస్తున్నారని ప్రశంసించారు. 164 స్థానాలతో ఘన విజయాన్ని అందించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పుట్టినరోజు కానుకగా 16,437 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందించారు. పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి హామీలను ఇప్పటికే అమలు చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి హామీలు తొందర్లోనే నెరవేరుస్తామని వివరించారు.

**టీసీఎస్ లీజుపై విష ప్రచారం**

టీసీఎస్ కు 21 ఎకరాలను ఎకరాలకు 99 పైసల చొప్పున లీజుకు ఇవ్వడంపై వైసీపీ దుష్ప్రచారాన్ని గంటా ఖండించారు. హైదరాబాద్ కు మైక్రో సాఫ్ట్ కంపెనీని తీసుకురావడం వల్ల ఐటీకి కేరాఫ్ అడ్రస్ గా మారిందని, విశాఖకు టీసీఎస్ వచ్చిన తర్వాత కూడా అదే రకమైన ఐటీ అభివృద్ధి చూడడం ఖాయమని చెప్పారు. తర్లువాడలో 250 ఎకరాల్లో గూగుల్ కంపెనీ ఏర్పాటు కానుందని తెలిపారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమార్ లక్ష్మి, మొల్లి హేమలత, పీవీ నరసింహం, పార్టీ నాయకులు గంటా నూకరాజు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కోరాడ రమణ, కె .దామోదర్ రావు, మొల్లి లక్ష్మణ రావు, అక్కరమాని వెంకట్రావు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, పాసి త్రినాథ్, పాసి నరసింహారావు, బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ కంటుభుక్త సునీత, జనసేన పార్టీ నేత శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మారికవలసలో కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు.

# నేడు పాడేరు ఐటిడీఏ పాలకవర్గ సమావేశం

### 3 నెలలకొకసారి జరగాల్సిన పాలక వర్గం - 33 నెలల తర్వాత జరుగుతున్న పాడేరు

**ఐటిడీఏ పాలకవర్గ సమావేశం - గిరిజన ప్రజల్లో పాలకవర్గం సమావేశాల నిర్వహణపై అసంతృప్తి: మన్యం ప్రజాప్రతినిధులు అసహనం: కూటమి ప్రభుత్వంలో తొలి పాలక వర్గ సమావేశం:**



**పాడేరు,ఏప్రిల్20,ప్రభాతవార్త:**

పాడేరు ఐటిడిఎ పాలక వర్గ సమావేశం ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించాలని తీర్మానించినా అది కార్యరూపం దాల్చక పోగా 33 నెలలు వ్యవధి తర్వాత (లాంగ్ టైం) పాడేరు ఐటిడిఎ పాలక వర్గ సమావేశం ఎట్టకేలకు ఈ నెల 21 వ తేదీ(సోమవారం) నిర్వహించడానికి పాడేరు ఐటిడిఎ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.పాడేరు ఐటిడిఎ పరిధిలో ఉన్న అనేక సమస్యలతో గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు,రోడ్లు,సాగు నీరు, విద్య,వైద్యం,ఉపాధి,నిరుద్యోగం,గ్రామాల్లో మౌలిక సమస్యలు ఇలా అనేక సమస్యలతో గిరిజనులు కొట్టుమిట్టాడుతున్నారు. అయితే గతంలో జరిగిన పాలక వర్గ సమావేశాల్లో జెడ్పీటీసీలు, ఎంపీపీ,అలాగే ఎమ్మెల్యేలు ఆయా సమస్యలపై ప్రస్తావిస్తూ కొంతమేరకు పాలకవర్గం సమావేశాల్లో వాటిపై చర్చించి సమస్యలు పరిష్కరించేవారు. అయితే 33 నెలలు వ్యవధి తర్వాత పాలక వర్గం ఏర్పాటు చేయడంతో మన్యంలో ఉన్న సమస్యలపై ప్రజా ప్రతినిధులు పాలక వర్గంలో గళం ఎత్తడానికి అధికారులు తీరును ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. జి ఓ నంబర్ 3, మెగా డీఎస్సి తదితర ప్రధాన సమస్యలు ప్రస్తావించే అవకాశాలు ఉన్నాయి. పాలకవర్గ సమావేశం చాలాకాలం తర్వాత ఏర్పాటు కావడంతో మన్యంలో ఉన్న కొన్ని సమస్యలకైనా పరిష్కారం లభిస్తుందని ప్రజాప్రతినిధులు ఎదురు చూస్తున్నారు.గత వై సి ప్ ప్రభుత్వం 2022 ఏడాది జూలై 2 వ తేదీన నిర్వహించిన పాలక వర్గ సమావేశం 33 నెలలు వ్యవధిలో జరగ నుంది.కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు వ్యవధిలో కొత్త ఎమ్మెల్యేలు,ఎంపి లతో సమావేశం జరగనుంది.పాడేరు పాలక వర్గ సమావేశం లో పలు అంశాలపై చర్చించేందుకు అధికారులు ఎజెండా రూపొందించారు.కొత్త జిల్లాల ఏర్పాటు ఐనా ప్రభుత్వం గజిట్ విడుదల చేయకపోవడంతో కొత్త జిల్లా పాలనలో జిల్లా కలెక్టర్ కు కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి.కూటమి ప్రభుత్వంలోనైనా పాలక వర్గ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒక సారి నిర్వహించేలా చర్యలు తీసుకుంటే ప్రజా సమస్యలు కొంతమేరకు పరిష్కారం కానున్నాయి.అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రిగా గుమ్మడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ పాలకవర్గ సమావేశంలో కొత్తగా ఎన్నికైన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, అరకు ఎమ్మెల్యే మత్యలింగం,అరకు ఎంపీ తనూజరాణి తో పాటు అధికార పార్టీ వడ్డాది మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి హాజరు కానున్నారు.ఏజెన్సీలో పాడేరు,అరకు ఎమ్మెల్యేలు,అరకు ఎంపి,జిల్లా ఛైర్పర్సన్ సుభద్ర,ఎమ్మెల్సీ రవిబాబు ప్రతిపక్ష పార్టీకి చెందినవారే.పాడేరు పాలక వర్గ సమావేశం ప్రతిపక్ష ప్రతినిధులు అధిక శాతం ఆన్నారు.మరి ప్ విధంగా జరగనుందో వేచి చూడాల్సిందే.ఈ సమావేశం ఈ విధంగా జరగ నుందో వేచిచూడాల్సిందే.

**ఐటిడిఏపాలకవర్గ సమావేశానికి సర్వం సిద్ధం**

పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ 74వ పాలకవర్గ సమావేశానికి అన్ని ఏర్పాట్లు ఐటిడిఏ అధికారులు పూర్తి చేశారు. ఇప్పటికే జిల్లా ఇన్చార్జి మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, శాసనసభ్యులకు, ఎంపీపీ, జడ్పిటిసి లకు, జిల్లా అధికారులకు సమాచారం పంపించడం జరిగింది. ఐటిడిఏ సమావేశ మందిరంలో ఈ నెల 21వ తేదీన ఉదయం 11 గంటలకు పలకవర్గ సమావేశం ప్రారంభం కానుంది. అన్ని శాఖల అధికారులు నిర్దేశించిన సమయానికి పాలకవర్గ సమావేశానికి హాజరుకావాలని ఐటీడీఏ ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

# నర్సీపట్నంలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

(7వ పేజీ నుంచి తరువాయి)

చేశారు. అనంతరం వేడుకలకు హాజరైన కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 24 వ వార్డుకు సంబంధించిన పిల్లి మహేశ్వరరావు కు ముఖ్యమంత్రి సహాయనిధి 1,18,000/-రూపాయల చెక్కును రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా విందు భోజనంగా 'అన్నదాన కార్యక్రమాన్ని' నిర్వహించారు. వందలాది మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భావితరాల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న

# యోధుడు చంద్రబాబు





(7వ పేజీ నుంచి తరువాయి)

అల్లు నరసింహమూర్తి ,కొప్పిశెట్టి బుజ్జి, గోసల శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు గుర్రం రామకృష్ణ, ప్రగడ వీరబాబు, రెడ్డి వరహాలు, వెలగ శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, తోలేటి శ్రీను, నియోజకవర్గ మహిళా నాయకురాలు రామాకుమారి, ఎలమంచిలి బుజ్జి, సర్పంచ్ కాళ్ళ శ్రీను ,గుద్దడి సత్తిబాబు, పిక్కి కోదండరావ్, గంగరాజు, సిరిపిల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.



# అమ్మవారిని దర్శించుకున్న సినీ యూనిట్ బృందం

**అనకాపల్లి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :**

గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని ఆదివారం శౌర్య పాకం సినిమా యూనిట్ దర్శించుకున్నారు. దర్శకుడు నక్కిన త్రినాథ రావు, హీరో ఇంద్ర, హీరోయిన్ పాయల్ , నటుడు రాజీవ్ కనకాల, అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో. సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సమాజం అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే



**చోడవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**



చోడవరం ప్రేమ సమాజం అభివృద్ధికి ఎల్లవేళలా సహకార అందిస్తానని చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. ఆదివారం చోడవరం ప్రేమ సమాజంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూసర్ల రామారావు అధ్యక్షతన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాజు శ్రీకారం చుట్టారు. విశాఖ పట్నం ప్రేమ సమాజం చైర్మన్ బుద్ధ శివాజీ విశిష్ట అతిథిగా,ప్రేమ సమాజం పెద్దలు,ఫోరం ఫర్ బెటర్ చోడవరం సభ్యులు, పాలిటెక్నికల్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు..చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ మల్లు నాయుడు,మాజీ ఎంపీపీ పెదబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు చారిత్రాత్మకమైన నిర్మాణాత్మకమైన వ్యవస్థలలో సోలార్ సిస్టమ్,నూతన భవనం ప్రారంభోత్సవము,బుద్ధ శివాజీ భార్య జ్ఞాపకార్థం డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ప్రారంభం, 100 సంవత్సరాల క్రితం వేపా భీమ శంకర్రావు చే వికలాంగుల ధర్మ సత్రంగా ప్రారంభించబడి తదుపరి గంజి కేంద్రంగా, తదనంతరం ప్రేమ సమాజం గా నిలిచి ఏంతో మంది బడుగు,బలహీన,అనాథ వృద్ధులకు,పిల్లలకు తిండి వసతి కల్పించిన గొప్పవ్యక్తి పేరుతో వేపా భీమ శంకర్రావు గ్రంథాలయంబిప్రేమ సమాజం ను ఎంఎల్ఏ రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ప్రేమ సమాజం చోడవరంలో ఈ ఉన్నతికి కారణం, ఆరోజు స్థలాన్ని కేటాయించి ప్రోత్సహించిన ఆనాటి విశాఖ జిల్లా కలెక్టర్ అర్జున్ రావు, ప్రేమసమాజాన్ని ప్రారంభించిన వేపా భీమ శంకర్రావులు కారణమన్నారు.వారి సహాయం,త్యాగాలు స్ఫూర్తిగా తీసుకుని మరింత అంకితభావంతో పనిచేయాలి అని తమ వంతు సహకారం ఎప్పుడూ వుంటుందన్నారు.ఈ రోజు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు పుట్టిన రోజు కూడా కావడం... ఇలాంటి సామాజిక కార్యక్రమం లో పాల్గొనడం చాలా ఆనందంగా వుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చోడవరం కమిటీ సభ్యులు సాకా రమేష్,అడ్వకేట్ డేవిడ్,పుట్టా గంగయ్య,ఫోరం ఫర్ బెటర్ చోడవరం నుండి దేముడు మాష్టర్, డ్రాయింగ్ టీచర్ సూర్య నారాయణ, ఆడమ్స్ వెంకట రావు,బ్యాంక్ రమేష్,రెడ్డి,బలరాం,సంతోష్,సురేష్,చంద్ర శేఖర్,ప్రకాశ రావు,కన్నయ్య శెట్టి,ఆడిటర్ దంపతులు, విశ్రాంత సీఐ సూర్య నారాయణ ,సత్యన్నారాయణ,లక్కవరం,నాగేశ్వర రావు.సంతోష్ ..ఆర్క్ ప్రసాద్, వైజాగ్ ప్రేమ సమాజం సెక్రటరీ హరి మోహన్ రావు, డాక్టర్ విశ్వేశ్వర రావు,ఎం హను మంత రావు, వైస్ ప్రెసిడెంట్,అడ్వకేట్ నరసింగరావు వైస్ ప్రెసిడెంట్, ఈసీ సభ్యులు జగదీష్,సత్యన్నారాయణ,ప్రసాద్,గణపతి, సోలార్ సిస్టమ్స్ ధాత పి.రాజేష్ దంపతులకు సన్మానించారు.చోడవరం ప్రేమ సమాజం రథ సారథులు పూసర్ల రామారావు ..ప్రసాద రాజు లకు సన్మానించడం జరిగింది..సద్గురు శివానంద మూర్తి గురువు ట్రస్ట్ ద్వారా డాక్టర్ ప్రభాకర్ ఇచ్చిన మహర్షులు పుస్తకాన్ని..ముఖ్య అతిథి ఎంఎల్ఏ రాజు చేతులు మీదుగా అధ్యక్షులు పి.రామారావు కి గ్రంథాలయానికి అందజేశారు.

# కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**భీమునిపట్నం ఏప్రిల్ 20 ప్రభాత వార్త :**

కలిగొట్ల సిద్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 81వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించారు. ఈ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపులో సుమారు95 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా హెూమియో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల. శ్రీరామచంద్రమూర్తి, డా"టి.జగన్నాధరావు, టి.జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే. ఎస్ఎన్. మూర్తి, కె. చంద్రశేఖర్, కే.వి.భానోజీరావు, కే. శ్రీనివాసరావు మరియు ఫౌండేషన్ సభ్యులు వి. రాంబాబు , వి. శ్రీనివాసరావు, ఎం శంకర్, గంధ. రాము,ఎన్. కిషోర్, వి. లక్ష్మణ్, మొకర.గోవింద్, ధర్మాన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన

# నూకాంబిక అమ్మవారి ఆలయం



**అనకాపల్లి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :**

ఉత్తరాంధ్ర ఇలివేలుపు అనకాపల్లిలో గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహెూత్సవాల్లో భాగంగా నాలుగవ ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , పిల్లలకు పాలు, పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు,ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , కూటమి నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆకట్టుకున్న చంద్రబాబు సైకత శిల్పం

మిగతా 6లో..

## భావితరాల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న

# యోధుడు చంద్రబాబు

" హెూం మంత్రి అనిత"

సీఎం పుట్టినరోజు సందర్భంగా వెంకన్న ఆలయంలో హెూం మంత్రి ప్రత్యేక పూజులు.!

చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం నా పూర్వజన్మ సుకృతం :హెూం మంత్రి అనిత...

అట్టహాసంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో అట్టహాసంగా నిర్వహించారు. నక్కపల్లి హెూం మంత్రి అనిత క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత 75 కిలోల కేక్ కట్ చేసి, సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఎం పుట్టినరోజు నేపథ్యంలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించి స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ నాకు దైవ సమానులైన చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరుతున్నానని అన్నారు. చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, ఆయన నాయకత్వంలో పని చేయడం నా పూర్వజన్మ సుకృతమని చెప్పారు. భావితరాల భవిష్యత్ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న యోధుడు చంద్రబాబు అన్నారు. ఆయన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ ప్రజలకు అండగా నిలిచారని, హుద్‌హుద్ వంటి విపత్తుల సమయంలో కూడా ఆయన ప్రజలకు తోడుగా నిలిచారని గుర్తు చేశారు. నేను చంద్రబాబుకి ఏకలవ్యశిష్యురాలినని, ఆయన్ను చూసి నేర్చుకుంటున్నానని చెప్పారు. రాబోయే తరాలకు చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయకమన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, బంగారు కుటుంబంతో ప్రజల సంక్షేమం కోసం ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని మంత్రి అనిత చెప్పారు.

**ఉపమాక వెంకన్న ఆలయంలో హెూం మంత్రి అనిత ప్రత్యేక పూజులు**



సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా, ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో దేవస్థానం అధికారులు, అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మంత్రి అనిత 101 కొబ్బరికాయలు కొట్టి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. పూజ అనంతరం వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలు చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. క్రమశిక్షణ కి మారుపేరుగా ఉన్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని ,అటువంటి వ్యక్తి చూపించిన మార్గంలో నడవగలుగుతున్నాం అంటే దేవుడిచ్చిన అవకాశమని పూజా కార్యక్రమం అనంతరం అన్నారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, వినోద్ రాజు, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,అమలకంటి అబద్ధం ,జానక శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ ,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, జిల్లా నాయకులు కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, కోన అప్పలరాజు,

తరువాయి 6లో.

## నర్సీపట్నంలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**75 కేజీల అతిపెద్ద కేక్ కటింగ్ చేసిన చింతకాయల రాజేష్**

**పేద ప్రజలకు భారీ అన్నదానం**





నర్సీపట్నం,ఏప్రిల్ 20, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మున్సిపాలిటీలో స్పీకర్ చింతల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 75 కేజీల భారీ పుట్టినరోజు కేకును మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ కట్ చేశారు. ఆనంతరం నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పీ4 మోడల్ ద్వారా, 2047 నాటికి మున్సిపాలిటీ మరియు గ్రామంలోని కొన్ని పేదరిక కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను అంటు ప్రతిజ్ఞ

తరువాయి 6లో..

## అమ్మవారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ దంపతులు



- వార్త 6లో..



6 లో

## పరిపాలన సంస్కర్త చంద్రబాబు : భీమిలి ఎమ్మెల్యే గంటా

## అధునాతన సౌకర్యాలతో రుషికొండలో ఐకానిక్ సిటీ ఆఫ్ గోల్డ్

**ఈనెల 24 న త్రిదండి చిన్న జీయరు స్వామిచే శంకుస్థాపన**

**మొదటి దశలో 180 విల్లాలు**

**ప్రమోటర్స్ మురళీ కృష్ణ, సంతోష్**

6 లో



### నేడు పాడేరు ఐటిడీఏ

# పాలకవర్గ సమావేశం

3 నెలలకొకసారి జరగాల్సిన పాలక వర్గం:
33 నెలల తర్వాత జరుగుతున్న పాడేరు ఐటిడీఏ పాలకవర్గ సమావేశం:
గిరిజన ప్రజల్లో పాలకవర్గం సమావేశాల నిర్వహణపై అసంతృప్తి:
మన్యం ప్రజాప్రతినిధులు అసహనం:
కూటమి ప్రభుత్వంలో తొలి పాలక వర్గ సమావేశం:

- మిగతా 6 లో..







## భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప దార్శనికుడు చంద్రబాబు



**జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి**

- వార్త 6లో..

# 51వ వార్డులో ఘనంగా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు

## మహిళలకు చీరలు పంపిణీ చేసిన సనపల కీర్తి



మాధవధార:ఏప్రిల్ 20:ప్రభాతవార్త

జీవీఎంసీ 51వ వార్డు సీతన గార్డెన్స్ లో వార్డ్ టిడిపి అధ్యక్షులు సనపల కీర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంటు జనరల్ సెక్రెటరీ పోలమరశెట్టి శ్రీనివాస్ విచ్చేశారు. ముందుగా ఆయన చేతులు మీదగా ముఖ్య నాయకులు,కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించి,రాష్ట్ర యువత భవిష్యత్తుకు ఒక మార్గదర్శిగా ఉంటూ, ప్రపంచ పటంలో ఆంధ్రప్రదేశ్ ను అత్యున్నత స్థితిలో ఉంచేందుకు చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. విశాఖను అన్ని విధాలుగా అభివృద్ధి చెందించి భవిష్యత్తులో ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విశాఖలో అన్ని రకాల వనరులను సమాకూర్చి విశాఖకు మునుపెన్నడు లేని ఖ్యాతిని తీసుకువచ్చేందుకు చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారని కొనియాడారు. పోలమరశెట్టి శ్రీను మాట్లాడుతూ గత పాలనలో రాష్ట్రాన్ని దోచుకొని అభివృద్ధిని వెనక పడేలా చేసిన రాష్ట్రాన్ని మరల పునర్ వైభవం తీసుకువచ్చి విజన్ 2047 అలోచనతో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి భవిష్యత్ తరాలకు బాగుపడేలా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వార్డు పరిధిలో గల ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు ముఖ్య అతిధులు చేతుల మీదుగా సన్మానం చేశారు ఈ సందర్భంగా కీర్తి చేతుల మీదుగా సుమారు వందమంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జయరాజ్, మూల అప్పారావు బొడ్డేపల్లి లలిత కుమారి, జగన్, రాజు,చిన్న,లలితా, మూల అప్పారావు, ప్రమీలారాణి, దవల కుమారి, మూల రాము, ఎన్ టి ఎస్ కుమార్,నంబాళ్ల నాగరాజు,కూన శ్రీనివాసరావు, కూన సతీష్,కూన మోహన్ రావు,సందీప్,గోవిందా, షణ్ముఖరావు,దాలి నాయుడు,టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# చందనం అరగదీతకు చందనం చెక్కలు సిద్ధం



సింహాచలం ప్రభాతవార్త 20 ఏప్రిల్ 2025...

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామికి 30వ తేదీన అక్షయ తృతీయ సందర్భంగా మూడు మణుగుల చందనాన్ని శాస్త్రోక్తంగా సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో... వైశాఖ శుద్ధ తదియ నాడు అప్పన్న నిజరూప దర్శనం రోజు రాత్రికి తొలి విడతగా మూడు మణుగుల చందనాన్ని .. ఆ తర్వాత వచ్చే వైశాఖ ,జ్యేష్ఠ ,ఆషాఢ పౌర్ణమిల లో మూడేసి మణుగుల చొప్పున ఏడాదిలో నాలుగు విడతల కింద 12 మణుగుల చందనాన్ని(500కేజీ లు) స్వామికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోచందన సమర్పణకు అవసరమైన చందనం చెక్కల అరగతీతను తేది.24.04.2025 ఉదయం గం.ఎ6.30 లకు ప్రారంభించబడును కావున చందన సమర్పణ కి అవసరమగు చందనపు చెక్కలను ఆదివారం ఆలయ ఈవో కె . సుబ్బారావు స్థానాచార్యులు, టి పి రాజగోపాల్ ఆధ్వర్యంలోఅర్చక వర్గం, ఆలయ సహాయకార్య నిర్వహణ అధికారి నక్కాన ఆనంద్ కుమార్ పర్యవేక్షణాధికారి జీవివి ఎస్కే ప్రసాద్ ఆలయ సిబ్బంది చందన సమర్పణకు గాను అవసరమగు చందన చెక్కలను సిద్ధం చేశారు.

# ఘనంగా సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు




జగదాంబ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు సంధర్బంగా జివిఎంసి 55వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర మహిళ అధికారప్రతినిధి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జి.వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, ఎస్.బాబూరావు, డి.లీలావతి తదితరులు పాల్గొన్నారు

# వాల్తే ర్ సెమెట్రిలో ఘనంగా ఈస్టర్ ఆరాధన






జగదాంబ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈస్టర్ పండుగను ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు సెమెట్రి అధ్యక్షులు జార్జ్ చీడి, సెక్రటరీ డా. జి మాత్యూ పీటర్, కోశాధికారి థామస్ పుల్లెట్ ప్రార్ధనలతో ఉదయకాల ఆరాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు వారి ఆత్మీయుల సమాధుల వద్ద కన్నీటి ప్రార్ధనలు చేసుకుని, సమాధులను పలు రకాల పూలతోను, పూలదండలు వేసి అలంకరించుకున్నారు. తమ పితరులను కోల్పోయిన వారి సమాధుల వద్ద వివిధ సంఘాల పాస్టర్లు ఆత్మీయుల కోసం ప్రార్ధనలు చేసారు. ఈ సందర్భంగా ఉదయం 5గంటల నుండి బి జెడ్ లూథరన్ చర్చి క్వాయిర్ క్రైస్తవ భక్తి గీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్తే ర్ సిమెట్రిని విద్యుత్ దీపాలతో అలకరించారు.

# పోర్ట్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు



అక్కయ్యపాలెం, ఏప్రిల్ 20:ప్రభాతవార్త

అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రసాదరావు ఏసుక్రీస్తు వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిమా స్వరూపుడు, పరిశుద్ధాత్ముడు ఏసుక్రీస్తు లేచిన ఈ రోజున ఈస్టర్ వేడుకలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ విటల్ మరియు సభ్యులు వాకర్స్ పాల్గొన్నారు

# పద్మనాభంలో ఘనంగా సి.ఎం.చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు.





పద్మనాభం,ఏప్రిల్ 20, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పద్మనాభంలో ఉన్న ఎన్ టి ఆర్ పార్కులో ఆదివారం మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్ టి ఆర్ విగ్రహానికి ఆయనతో పాటు మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, మాజీ ఎంపీపీ కె.లీలావతి పూలమాలలు వేసిన అనంతరం కేక్ ను కట్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సి.ఎం.గా మీరు చేస్తున్న అభివృద్ధి ప్రణాళికలను చూసి రాష్ట్ర ప్రజలు గర్వపడుతున్నారని అన్నారు.మీ జీవితం ఎల్లప్పుడూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని, మీ జ్ఞానం,ఆలోచనలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు నాగు, గంగరాజు, ఎర్రినాయుడు,సన్యాసిరావు, విజయబాబు, పైల శ్రీను సంగు శ్రీను రొబ్బు సూర్యనారాయణ, పైడినాయుడు, ఎస్.వెంకట్రావు, రాము, ప్రసాదు,పాల్గొన్నారు.

# 48వ వార్డ్‌లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు...



విశాఖపట్నం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా సుమారు 200 మందికి బ్రెడ్,పాలు,బిస్కెట్స్,కూల్ డ్రింక్, మజ్జిగ పంపిన్నిచేసిరు. ఇ కార్యక్రమం 48వ వార్డ్ ఇందిరా నగర్ 1 దగ్గర జరిపారు. బాబు ఇలాగే నిడు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండాలని అకాన్సిచారు. 48వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు గొర్లి అప్పారావు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పార్టీ నాయకులు సత్యాడ అప్పారావు, బట్టా శివప్రసాద్,స్వామి,బ్రహ్మం,వెంకటరావు, మహిళా నాయకురాలు గురే జయశ్రీ తదితరులు పలుగునారు.

# అన్నమాచార్య సంకీర్తనల పోటీలు ప్రారంభం




జగదాంబ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ సారధ్యంలో అన్నమాచార్యుని జయంతిని పురస్కరించుకొని అన్నమాచార్య సంకీర్తనా పోటీలు నిర్వహించారు . వైభవ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అర్చకులు శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు శ్రీమాన్ జి శేషాచార్య స్వామివారు జ్యోతిని వెలిగించి సంకీర్తనా పోటీలను ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ సభికులను ఉద్దేశించి అన్నమాచార్య సంకీర్తనలను భక్తితో ఎవరైతే గానం చేస్తారో వారికి శ్రీనివాసుని కటాక్షం లభిస్తుందన్నారు . ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు భక్తిని కూడా అలవర్చుకోవాలన్నారు. ఈ పోటీలలో 180 మంది పోటీదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధి వంకాయల సన్యాసిరాజు , సంస్థ గౌరవ అధ్యక్షులు కే ఏ రాజు , అధ్యక్షులు వి ప్రభాకర్ , కార్యదర్శి ఎం ఎస్ మాధవ్ , ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్వి సత్యనారాయణ , కోఆర్డినేటర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

# నేత్రపర్వంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

గాజువాక,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:



గాజువాక సమీపం,పాత కర్నవానిపాలెం రామాలయంలో ఆలయ చతుర్థి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం నేత్రపర్వంగా సాగింది. అర్చకుల వేదమంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ వేడుక నిర్వహించారు. భాజపా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,జ్యోతి దంపతులు కల్యాణ వేడుకలో పాల్గొని తొలి పూజ చేశారు. ఏటా ఈ ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది అని నిర్వాహకులు తెలిపారు. కల్యాణాన్ని తిలకి%శీ%చేందుకు శ్రీనగర్,అఫీషియల్ కోలనీ,భరత్ నగర్,చిన గంట్యాడ ప్రాంతాల నుంచి భక్తులు వందలాదిగా తరలి వచ్చారు.ఆలయ అర్చకులు రవికుమార్ శర్మ పర్యవేక్షణలో అర్చక బృందం కల్యాణ క్రతువుని నిర్వహించారు. నరసింగరావు ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నప్రసాద వితరన చేశారు. రామకృష్ణ భజన బృందాన్ని , ఆర్చకులను సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోలనీ వాసులు సిరసపల్లి అప్పారావు,మరిడమ్మ, కరణం కనకారావు , గొంతిన దేముడు, సాలాపు నూకరాజు, అప్పలరాజు ,చిరు ,వెంకటలక్ష్మీ , లక్ష్మీ, సాహితి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధిలో చంద్రబాబుదే కీలకం



గాజువాక,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలు 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దయాల్ నగర్ తెదేపా కార్యాలయంలో వార్డు నేతల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నరసింహామూర్తి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న చంద్రబాబుకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు.ఆర్థికంగా నష్టపోయిన ఏపీకి ఊపిరి పోస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా ఆయన చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రి కృష్ణ,జగదీష్,చిన్న,ఈశ్వరరావు,సుజాత,కామేశ్వరరావు,సురేశ్,ఆర్మీ శివ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



భీమునిపట్నం ఏప్రిల్ 20 ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక 2వ వార్డు కార్పొరేటర్ గాడు.చిన్ని కుమారి లక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం తగరపువలస మీసేవ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గాడు చిన్నిలక్ష్మి కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వాన్ని కొనియాడుతూ ప్రజల హర్షద్వానాల మధ్య అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గాడు. అప్పలనాయుడు , వార్డు అధ్యక్షులు బడిగింట. నీలకంఠం, ఉపాధ్యక్షులు జగన్నాథ. గణేష్ రెడ్డి, సెక్రటరీ పిట్టా.వెంకట్రావు, జనసేన అధ్యక్షులు నీలాపు. శంకర్ రెడ్డి, చేట్ల.రమణ, చోడిపిల్లి.సాయి, జయ శంకర్, చిల్ల.ఎర్రయ్య రెడ్డి, వార్డు ముఖ్య కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామా ఏపీ సి ఎం నారా చంద్రబాబునాయుడు



గాజువాక,ఏప్రిల్ 20,ప్రభాతవార్త :

అభివృద్ధికి...సంక్షేమానికి చిరునామా ఏపీ సి ఎం నారా చంద్రబాబునాయుడు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ఠ కరణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా) అన్నారు. ఏపీ సి ఎం నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు శిష్ట కరణాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా) మాట్లాడుతూ నాడు స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త నేడు పీ4 నినాదంతో కోట్లాది మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనసులు దోచుకొనే మహా వ్యక్తి బాబు అని అన్నారు. అటువంటి మహనీయుడు ఆంధ్రప్రదేశ్ కు దొరకడం మన అదృష్టం అని, ఆయన నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ఠ కరణ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు బద్రిమహంతి వెంకటరావు, శేఖరమంత్రి శ్రీనువాసరావు, ప్రధానకార్యదర్శి మనాపురం గౌరీ శంకరరావు, కోశాధికారి బెహరా రాధాకుమారి, వైస్ ప్రెసిడెంట్ బలివాడ సత్యారావు, శేఖరమంత్రి హేమ సుందర్, ప్రతాపరావు శ్రీనివాసరావు, బాసంగి తిరుపతిరావు, వీణం శ్రీనివాసరావు, వీనం సుబ్బారావు, మణిపాత్రుని సత్యనారాయణ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

# సబ్బవరంలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.



సబ్బవరం ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

సబ్బవరం మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.

పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బర్తడే కేకును కట్ చేసారు. అనంతరం స్థానిక పిహెచ్సి హాస్పిటల్ రోగులకు పండ్లు రొట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తనయుడు ,యువనేత గండి వంశి , టిడిపి నేతలు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, భరణికన సాయినాథరావు, గండి ముత్యాల నాయుడు, రెడ్డి నారాయణరావు, గండి దేముడు బాబు, కోటాన అప్పారావు, రోంగలి దేవుడి బాబు, గవర అప్పారావు, కోరాడ శ్రీనివాసరావు పల్ల తాతారావు, రేసుపూడి రమణ , బర్ల రమణ, పడాల వెంకటరమణ, దాడి కన్నామ నాయుడు, పెద్దాడ రమణమ్మ, టిడిపి కార్యకర్తలుమ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## గూడుపమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు



నక్కపల్లి ప్రభాతవార్త

మండలంలోని రేబాక శ్రీ గూడుపమ్మ తల్లి క్షేత్రానికి ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. నవదుర్గ సహిత అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో కూడిన గూడుపమ్మ తల్లిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో ఉన్న అమ్మవారికి శ్రీ సూక్తం, దుర్గా సూక్తం, దేవి ఖడ్గమాల స్తోత్రం, అష్టోత్తర శతనామార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలమంచిలి, ఎస్ రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటనందూరు, తుని తదితర ప్రాంతాల నుంచి భక్తులు రేబాక తరలివచ్చారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి ఆలయం భక్తులతో రద్దీగా కనిపించింది.

## కూటమి ప్రభుత్వంపై యాదవులు అసంతృప్తి

### ఓటు బ్యాంకుకే యాదవులు పనికొస్తారా..? పదవులకు పనికిరారా..?

### కూటమి ప్రభుత్వంపై యాదవుల అసంతృప్తి రాగం.!



కసింకోట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వంలో యాదవ సామాజిక వర్గానికి సముచిత స్థానం దక్కకపోవడంతో కూటమి ప్రభుత్వంపై యాదవులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు యాదవులను ఓటు బ్యాంకుకు ఉపయోగించుకుని తర్వాత ముఖం చాటేసారని బహిరంగంగానే యాదవులు అంటున్నారు. యాదవ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అనగాదొక్కడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమైతే మేము కూడా రాజకీయంగా ఓటు బ్యాంకు ద్వారా బుద్ధి చేపుతామని హెచ్చరిస్తున్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులలో కూడా యాదవులకు సరైన న్యాయం జరగలేదని వాపోతున్నారు. ఇక విశాఖ ఉమ్మడి జిల్లాలో ఎన్నికల ముందు అనకాపల్లి కేంద్రంగా యాదవులతో సమావేశాలు నిర్వహించి యాదవులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తామని ప్రగల్భాలు పలికి నేడు యాదవులను రాజకీయంగా దూరం పెడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. రాజకీయంగా యాదవులను అనగదొక్కితే రానున్న కాలంలో ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కూటమీ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులలో యాదవులకు సమూచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక అనకాపల్లి జిల్లాకు వస్తే ఎలమంచిలి నియోజవర్గానికి చెందిన ధూళి రంగనాయకులు ను రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి మాత్రమే ఇచ్చారని అంటున్నారు. ఇటీవల అనకాపల్లి లో జరిగిన కొత్త అమావాస్య శ్రీ నూకంబిక జాతరలో విశాఖ గ్రేటర్ లో ప్రజాప్రతినిధులైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మేయర్ గొలగాని వెంకట కుమారిలను ఫోటో కాల్ పాటించలేదని యాదవ సామాజిక వర్గం కూటమీ ప్రభుత్వంపై రగిలిపోతున్నారు. వారు ప్రజాప్రతినిధులు కారా..? అని ప్రశ్నిస్తున్నారు. యాదవులు ఓటు బ్యాంకు కేనా పదవులకు పనికిరారా అని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించారని అంటున్నారు. అంతెందుకు విశాఖ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, ఒక ఎమ్మెల్సీ, వీఎంఆర్డీఏ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్ వంటి పదవులు యాదవులకు కట్టబెట్టి గౌరవించాలని అంటున్నారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు సమావేశాలలో మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు ఓటములకు యాదవుల ఓట్లే కీలకమని ప్రగల్భాలు పలికారని, ఎన్నికల ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత యాదవులను పక్కన పెట్టారని వాపోతున్నారు. యాదవులకు మేయర్ పదవి కూడా ఉండకూడదని నగరంలోని ఒక ఎమ్మెల్యేని అడ్డుపెట్టుకొని ఆ పదవిని కూడా అడ్డుగోలుగా కూటమి నాయకులు లాగేసుకున్నారని సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇదే ధోరణి ప్రదర్శిస్తే రానున్న కాలంలో కూటమి ప్రభుత్వానికి యాదవుల దూరం అయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం యాదవులకు న్యాయం చేస్తుందని నమ్మకం ఉందని సబ్బి శ్రీనివాసరావు యాదవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో యాదవులకు రాజకీయంగా సముచిత న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాజకీయంగా యాదవులకు తెలుగుదేశం పార్టీలోనే గుర్తింపు వచ్చింద న్నారు. యాదవులు వేచి చూడాలని అన్నారు.

## శ్రీ గణసాయి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



సబ్బవరం ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

ఆదివారం మండలంలోని పినగాడి గ్రామ పంచాయతీపరిధిలోని పినగాడి జంక్షన్ వద్ద శ్రీ గణ సాయి ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ శుభ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవి కుమార్ , శ్రీ గణ సాయి ఆంజనేయ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గండి రవి కుమార్ మాట్లాడుతూ ఈ ఆలయ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఆహ్వానించిన ఆలయం కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శ్రీ గణ సాయి ఆంజనేయ స్వామి వారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు అందరూ సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని స్వామివారిని కోరుకున్నారు .ఈ కార్యక్రమములో ఆయనతో పాటుగా వైస్సార్సీపీ నాయకులు ఐ డి బాబు ,సిరపరపు వాసు ,కరక రాము , ఆలయం కమిటీ సభ్యులు మరియు గండి రవి కుమార్ యువసైన్యం పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్లు , రోట్లు పంపిణీ.!



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా గోడిచెర్ల పీహెసిలో రోగులకు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకట రమణ నాయకత్వంలో పాలు, రోట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లల నారాయణరావు , వారా గాంధీ, గెడ్డమూరి రమణ , బొండాడ రవిశంకర్ , అల్లు వీరబాబు, దేవరపు నాగేష్, ఉప్పాటి విజయకుమార్, యాసరుపు స్వామి, సంభవరపు పృథ్వి పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



కసింకోట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

జి భీమవరం గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఉపాధి హామీ కూలీలు సమక్షంలో ఆదివారం ఘనముగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి నియోజకవర్గ గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, కసింకోట్ల మండల పార్టీ అధ్యక్షులు మాజీ అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, కలగా సోమేశ్వర రావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అప్పుకొండ అప్పారావు,జి భీమవరం మాజీ సర్పంచ్ లు ద్వారపురెడ్డి సత్తిబాబు, పచ్చి కోర విజయ రామచంద్ర ,మాజీ ఎంపీటీసీలు ముత్తా నాగరత్నం, హనుమంతు సత్తిబాబు పాల సంఘం అధ్యక్షులు రాజబాబు సేనాపతి మహాలక్ష్మి నాయుడు, సారిపల్లి నాని బాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు రుణపడి ఉంటాం: హోంమంత్రి 'అనిత'



(నక్కపల్లి, ప్రభాత వార్త )

పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక కోరికను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఊహించని విధంగా రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు జీవితాంతం రుణపడి ఉంటామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలతో పాటు తన కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటామని, ఎన్ని జన్మలెత్తిన తన రుణం తీర్చుకోలేము అని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, నియోజకవర్గ మహిళా నాయకురాలు రమాకుమారి ఉన్నారు.

## చంద్రన్న పుట్టినరోజు వేడుకల్లో మత్స్యకార నాయకులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండలానికి చెందిన మత్స్యకార నాయకులు పాల్గొని చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు గోసల శ్రీకాంత్, పిక్కి సత్తయ్య, గంగరాజు, సిరిపిల్లి అప్పలరాజు, శివాజీ ,పలువురు మత్స్యకార యువకులు ఉన్నారు.

## 75 ఏళ్ల నవ యువకుడు చంద్రబాబు





అనకాపల్లి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల నవ యువకుడని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. చంద్రబాబు జన్మదిన వేడుకలను జగదీశ్ ఘణంగా నిర్వహించారు. చంద్రబాబు జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే వేసవిని దృష్టి లో పెట్టుకొని ప్రజలకు చలువ పుచ్చకాయలు పంపిణీ చేసారు. అనంతరం ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చంద్రబాబు అందిస్తున్న పథకాలు అందుతున్నాయా అంటూ మహిళలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో భోగ లింగేశ్వర ఆలయ చైర్మన్ సత్యనారాయణ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్క (డాన్)కు ఘన వీడ్కోలు



అనకాపల్లి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :

గాంధీబొమ్మ కూడలి లో డాన్ అనే కుక్క శనివారం రాత్రి చనిపోయింది. చాలా సంవత్సరాలుగా ఇక్కడ అందరితో కలిసి మెలసి ఉంటూ అందరి అభిమానం, ఆప్యాయతలు పొందింది. వీరు పెట్టేది తింటూ ఈ ప్రాంతానికి రక్షణ గా ఉండేది. వీరి రాకపోకలు గమనిస్తూ వీరితో పాటు అప్యాయంగా ఉండేది. ఈ ప్రాంతీయులు అందరికీ అభిమానమైన ఈ డాన్ (కుక్క) చనిపోవడం తో ఒక్కసారిగా అందరి కళ్ళు చెమర్చాయి. ఈ డాన్ తో విడదీయరాని బంధం ఏర్పడిన ప్రాంతీయులంతా కలిసి దీనికి ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఘన నివాళులు అర్పించారు. దీని చిత్రం తో బోర్డు లు ఏర్పాటు చేశారు. కూడలిలో ఆదివారం సంతాప సభ ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇక్కడ, సమీప ప్రాంతాల్లో ఉన్న సుమారు 100 కుక్కలకు భోజనాలు (బిర్యాని) పెట్టి అంతిమ రుణం తీర్చుకున్నారు. స్థానిక పెద్దలు పొలిమేర భరణి కుమార్, పెనుమత్స సాయిరాజు, యాండ్ర రామకృష్ణ, తాడి చక్రవర్తి, మహాత్మా శ్రీను, వరహాలు, పత్రి శివ, యాదగిరి మీనార్ బాబు, ఎన్నంశెట్టి చంటి పావని, కర్రి శంకరావు, కళాకారుల సంఘము. గాంధీబొమ్మ కూడలి, నాయీబ్రాహ్మణ వీధి. కోట్ని వీధి, పెద్ద వీధి వ్యాపారాలు, స్థానికులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా!



మాకవరపాలెం ఏప్రిల్ 20 ప్రభాతవార్త :

రాజకీయ చతురుడు చంద్రబాబు నాయుడు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తారని మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని తామరం ప్రభాకర్ రాజు నివాసం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు భారీ కేకులను కట్ చేసి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల కలకాలం ప్రజా జీవితంలో వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ వై పాత్రుడు మాట్లాడుతూ 75 వసంతాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. రాజకీయ దురంధరుడుగా నాలుగవసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల పక్షాన నిలిచారని ఈసందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు మాట్లాడుతూ పార్టీని,ప్రభుత్వాన్ని రెండు కళ్ళుగా భావిస్తూ నిరంతరం ప్రజా సంక్షేమానికే పాటుపడుతున్న వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో నిలుస్తారన్నారు. చంద్రబాబు నాయుడు నేటితరం రాజకీయ నాయకులకు రోల్ మోడల్ గా నిలుస్తారని, ఆయన అడుగుజాడల్లోనే తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం ప్రభంజనం సృష్టించబోతుందని, చంద్రబాబు నాయకత్వంలో ఇది తధ్యమన్నారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పాశపు సురేష్, మండల టిడిపి ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి పార్టీ సీనియర్ నాయకులు శీరంరెడ్డి వెంకట చినబాబు లాలం రాము, అల్లంపల్లి వెంకటరమణ, సిద్ద బత్తుల శ్రీను, యర్రంశెట్టి వెంకటరమణ చిటికెల బుచ్చి రాంప్రసాద్, శ్రీరంరెడ్డి రమణ,కోసూరు శ్రీను, దుంగల వెంకటరమణ అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి గ్రామ కమిటీ అభ్యర్థులు ఎంపికకు సిద్ధం కావాలి

మాకవరపాలెం ఏప్రిల్ 20 ప్రభాతవార్త



: తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అభ్యర్థులు ఎంపికకు శ్రేణులు సిద్ధం కావాలని మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మాకవరపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులకు కార్యకర్తలకు దశా,దిశ నిర్దేశం చేశారు. మాకవరపాలెం మండలంలో త్వరలో గ్రామ కమిటీ అభ్యర్థులు ఎంపిక జరగవలసి ఉందని దీనికి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఏ విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఎంపిక ప్రక్రియ త్వరలో జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరిచే నాయకులు పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని, ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు శ్రీరంరెడ్డి వెంకట చినబాబు,లాలం రాము, కేతిరెడ్డి చిరంజీవి, యర్రంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో చంద్రన్న 75వ జన్మదిన వేడుకలు



చోడవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం చంద్రన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు అనంతరం చోడవరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు అలాగే ప్రేమ సమాజం లో వృద్ధులకు, పిల్లలకు స్వీట్లు, పళ్ళు, పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, పెద అచ్చిబాబు, ఎంపీటీసీ రామలక్ష్మి నాయుడు, కొట్టాపు రూపా దేవి చిన్న, బాలిగోన్నత పాఠశాల చైర్మన్ సత్య సత్తిబాబు, చిన్న, పప్పు శ్రీను, పట్నాల సంతోష్, యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు, శివాలయం చైర్మన్ సురేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు...



గొలుగొండ ఏప్రిల్ 20, ప్రభాత వార్త

మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో తెలుగు తమ్ముళ్లు తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్రన్న జన్మదిన శుభాకాంక్షలు అంటూ నాయకులు కార్యకర్తలు భారీ కేకులు ఏర్పాటుచేసి వేడుకలు జరిపారు. గొలుగొండ జోగుంపేటలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు పాల్గొని కేక్ కట్ చేశారు. ఏ ఎల్ పురంలో మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ కేకు ఏర్పాటు చేసి గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులతో జన్మదిన వేడుకలు జరిపారు. చోద్యం, కొత్త మల్లంపేట, పాత మల్లంపేట, పప్పు శెట్టి పాలెం, చీడిగుమ్మల, గుండు పాల కొత్త ఎల్లవరం కసిని ఏటిగైర్యం పేట రావణా పల్లి పాకలపాడు పుత్తడిగైరంపేట తో పాటు అన్ని పంచాయతీల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలు జరుపుతూ హ్యాపీ బర్త్డే చంద్రన్న అంటూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిటికెల సాంబమూర్తి, ఆదపురెడ్డి గోపాలకృష్ణ, కొల్లు రాంబాబు, కొల్లు సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, గండేపల్లి రాము, పారేపల్లి నాగేశ్వరరావు, సుర్ల బాబ్జి, కామిరెడ్డి గోవింద, భీమిరెడ్డి సత్యనారాయణ, సూర్యకాంతం, నల్లబెల్లి స్వామి, తో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో హాజరై బాణాసంచా పేలిస్తూ పుట్టినరోజు వేడుకలు జరిపారు.

## గీత కార్మికులకు అండగా నిలిచిన ఆసంస్థ నిర్వాహకులు..

### సంతోషం వ్యక్తం చేసిన కుటుంబం..!



(నక్కపల్లి ,ప్రభాతవార్త )

ఎక్కడి వారు తెలియదు కానీ.. ఆ గీత కార్మికుడికి జరిగిన పరిస్థితిని తెలుసుకొని ఏ విధంగానైనా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన ఆ సంస్థ "సాయానికి 10 రూపాయలు సంస్థ" మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో ఇటీవల చెట్టు మీద నుండి పడి ప్రమాదానికి గురైన దొంగల శ్రీను పరిస్థితిని తెలుసుకొని ముందుకొచ్చారు. చీకటిలో వచ్చి వెలుగునిచ్చి వెళ్ళిన సంస్థ సాయానికి 10 రూపాయలు సంస్థ కో–ఆర్డినేటర్ లాలం ఏసుబాబు, కొత్తూరి సారధి వారి సభ్యులు కలసి ముందుకు వచ్చారు. సహాయం చేయాలనే ఆలోచనతో విషయం తెలుసుకున్న గీత కార్మికులు సోషల్ మీడియా ద్వారా సహాయం చేసిన మానవసేవే మాధవ సేవ అని భావించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక తెలియజేసిన ఆర్థికంగా సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. గీత కార్మికుడు దొంగల శ్రీను గత నెల క్రితం చెట్టు పై నుంచి జారడం తో వెన్నుపూస కి బలమైన ప్రమాదం ఆపరేషన్ జరిగిన విషయం తెలిసినదే.! కొన్ని రోజుల కిందట గీత కార్మికుడు ప్రమాదంలో ఉన్నాడు అని గమనించిన సాయానికి 10 రూపాయలు సంస్థ వారు ఒక వీడియో చేసి సోషల్ మీడియా కి ఫార్వర్డ్ చేశారు. అంతే స్పందించిన వారు ముందుకు వచ్చిన 15,29,951 రూపాయలు సేకరించి ఆ కుటుంబానికి అందజేసేందుకు ఆదివారం సిద్ధమై అందజేశారు. కొంత అమౌంట్ ఆన్లైన్ ద్వారా అందజేయడమే కాకుండా మిగతా సొమ్మును గీత కార్మికుడు భార్య దొంగల భవానీ అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ వెలగా శ్రీనువాసరావు, మనం ట్రస్ట్ చైర్మన్ రమేష్ , యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎస్.కె మీరా, కొర్ని బంగారు కాసు ల చేతుల మీదుగా అందజేశారు. ఈ విధంగా సహాయం అందజేసేందుకు ముందుకు వచ్చిన సాయానికి పది రూపాయలు సంస్థ నిర్వాహకులను గీతకార్మికుల గుత్తుర్తి పాండురంగ, దుంగా అప్పలరాజు, దొంగల అప్పారావు ,బత్తిన జగదీష్ , దొంగల రమణ లు సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

## శ్రీశ్రీ బండమ్మ అమ్మవారిని దర్శించుకున్న పంచకర్ల వెంకటేశ్వరరావు.



సబ్బవరం ఏప్రిల్ 20 ప్రభాతవార్త :


సబ్బార మండలం ఆరిపాక పంచాయతీ పెద్ద యతపాలెం గ్రామంలోవిశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు ఆదివారం అరిపాక పంచాయతీ పెద్ద యతపాలెం గ్రామంలో శ్రీశ్రీ బండమ్మ అమ్మవారి పండగ మహోత్సవ సందర్భంగా అమ్మవారి ప్రత్యేకంగా పూజించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ శరగడం ఝాన్సీ రాము దంపతులు, ఇందల రమణగారు సాలాపు వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షుడు కనకరాజు మామిడి కొండా జి, మామిడి శంకర్రావు , కర్రీనరసింగరావు, బోకం సోమ నాయుడు , కాళ్ళ శ్రీనివాసరావు, ఆడారి వెంకట్, ఆడారి నాగరాజు, చిన్న రాజుగారు, శరగడం శంకరరావు, శరగడం వెంకట్రావు, బొద్దేటి కాశి , నాగభూషణ్ , వినోద్ ,బంతి కోళ్లపద్మ , కంచిపాటి రాంబాబు, సింగంపల్లి శ్రీను, గొర్లి కుమార్, బొడ్డ పల్లి సూరిబాబు, కిల్లి వెంకట సత్యనారాయణ, తాటిపాము శేఖరు, సబ్బవరపు రవి ,సరిపల్లి విష్ణు ,జెట్టి ప్రసాదు , సబ్బవరపురమణ,మెడపాటిరాము ,తమరాలసత్యనారాయణ,మంగరాజు,కుచ్చెర్లపాటినరసింహమూర్తిరాజు ,కోరుకొండ నాయుడు, పల్లా రమణ,సబ్బవరపురామకృష్ణ, మద్దు రమేష్ , ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అగ్ని బాధితురాలుకి అండగా ఉంటాం : ఎమ్మెల్యే హామీ



చోడవరం : ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

చోడవరం నుండి వడ్డాది వెళ్లే మార్గంలో లక్ష్మీపురం మిల్క్ సెంటర్ వద్ద మగసాల పూర్ణమ్మ, మగసాల గోవిందమ్మ లు పూరి గుడిసె ఇటీవల దట్టమైంది. ఈ నేపథ్యంలో బాధితులను ఎమ్మెల్యే కె.ఎస్.ఎం.ఎస్ రాజు శనివారం పరామర్శించారు. పూరి గుడిసెలో నివాసం వుంటూ, టీ కొట్టు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న, వీరి పూరిల్లు అగ్నికి ఆహుతి కావడం తో కట్టు బట్టలతో మిగిలారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా పనులు చేసుకుని తిరిగి వస్తుండగా కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణం గా కమ్ములు కి తగిలి మంటలు చెలరేగి ఆ పూరిళ్ళు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు . ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి, విలువ అయిన వస్తువులు కూడ దగ్ధం అయిపోయాయి. సుమారు రెండు లక్షల రూపాయలు మేర ఆస్తి నష్టం జరిగి, బ్రతికి బయిట పడ్డారు. బాధితులు తో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే ముఖ్యమంత్రి ద్వార నష్ట పరిహారాన్ని అందించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఎస్. సత్యారావు తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక పూజలు అనంతరం పూజారి గొట్టుముక్కల ప్రసాదాచార్యులు ఆశీర్వచనం ఇచ్చిన ఆశీర్వదించిన దృశ్యం ...

.(నక్కపల్లి- ప్రభాతవార్త)

# ఆంధ్ర - ఒరిస్సా సరిహద్దు ప్రాంతం సరుబెడ్డలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**చైర్మన్ దొన్ను దొర ఆధ్వర్యంలో చీరలు పంపిణీ**

**ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ**



అరకులోయ, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :- అరకులోయ మండలం ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతం మాదల పంచాయతీ పరిధిలోకి వచ్చే సరు బెడ్డ గ్రామంలో ఆదివారం టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను వివిధ గ్రామంలో జరుపుకోవాలన్న ఉద్దేశంతో చైర్మన్ సియ్యారి దొన్ను దొర నేతృత్వంలో మారుమూల గిరిజన ప్రాంతం సరు బెడ్డ గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు కలిసి, వేడుకను పండగలా జరుపుకున్నారు. దీనిలో భాగంగా చిన్న పెద్ద, ఆడ మగ అందరూ కలిసి దింస్సా నృత్యం ఆడుతూ సీఎం పుట్టినరోజు దినోత్సవ వేడుకను ఆనందంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా చైర్మన్ దొన్ను దొర గ్రామం లో కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి తినిపించి సీఎం కు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గ్రామంలోని మహిళలకు దొన్ను దొర దంపతులు, టిడిపి నాయకులు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ పి వి టి జి మారుమూల గ్రామమైన సరు బెడ్డ గ్రామంలో సీఎం జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయంలో గిరిజన గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని చెప్పారు. నిత్యం గిరిజన అభివృద్ధి కోసమే సీఎం తపిస్తుంటారని , ఆ దిశగానే సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజ ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు . అంతకు ముందు సీఎం జన్మదినోత్సవ సందర్భంగా అరకులోయ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పెదలబుడు మేనేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, పద్మాపురం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లోకోయి మహదేవ్, సుంకరమెట్ట మాజీ సర్పంచ్ దండహరి రాము, ఒక సర్పంచ్ విజయనిర్మల, బి బి లక్ష్మి, వార్డ్ సభ్యులు గంగ, నాయకులు నాగరాజు, బాబు, కుమార్, త్రినాథ్, చందు పాడి, భీమన్న, సుబ్బారావు, అర్జున్, రాజు, దామోదర్ , సత్తిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొసి గుడ గ్రామంలో భారీ వర్షం - ఇంటిపై పడిన చెట్టు



అరకులోయ , ఏప్రిల్ 20, ప్రభాతవార్త :- అరకులోయ మండలం, గన్నెల పంచాయతీ కొసి గుడ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా కురిసిన కుండపోత వర్షానికి గ్రామానికి చెందిన దూసరి హరి ఇంటిపై భారీ చెట్టు పడడంతో ఇల్లు రేకుల ధ్వంసం అయ్యాయి. దీనికి తోడు ఇంట్లో ఉన్న సామాగ్రి కూడా దెబ్బతిన్నాయి . ఈ కారణంగా లక్ష రూపాయలు నష్టం జరిగి ఉండవచ్చని , ప్రభుత్వం తక్షణమే స్పందించి హరి కుటుంబాన్ని ఆదుకోవాలని కొసిగూడ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి 23 వ తేదీ వరకు పాడేరు శ్రీ అయ్యప్ప స్వామి

**ఆలయంలో దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు: ప్రత్యేక హోమాలు:**

**నేడు దేవతా మూర్తుల విగ్రహాలు ఊరేగింపు: ఆలయకమిటీ చైర్మన్ కొట్టగుళ్లి సుబ్బారావు:**





పాడేరు,ఏప్రిల్20,ప్రభాతవార్త: పాడేరు శ్రీ పూర్ణ పుష్కలం సహిత అయ్యప్ప స్వామి వారి ఆలయంలో శ్రీ సోమసరేశ్వర స్వామి,శ్రీ రామ సహిత శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి,సిద్ది సాంబాబా,శ్రీ మహాలక్ష్మి అమ్మ వార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా శ్రీకాకుళం,శ్రీ సింహాచలం దేవస్థానం వేద పండితులతో ఈ నెల 23 వ తేదీ ఉదయం 9.28 నిమిషాలకు శత భిష నక్షత్ర యుక్త మిధున లగ్న మందు దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నామని పాడేరు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టగుళ్లి సుబ్బారావు పేర్కొన్నారు. అయ్యప్పస్వామి ఆలయంలో దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట కు సంబంధించిన పోస్టర్ ను ఆలయ చైర్మన్ కొట్టగుళ్లి సుబ్బారావు,పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి,ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు,శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శెట్టి కోటేశ్వరరావు,ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కొణతాల ప్రశాంత్,కేజియారాణి, సభ్యులతో కలిసి పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఆలయం వద్ద ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి విఘ్నేశ్వర పూజ,వసంత,రక్షాదరణ,పంచగవ్య ప్రాసన దీక్షాధారణ మృత్తిక స్నానం,అంకురార్పణ,మంటపారాధన,శాంతి హోమం,అగ్నిమథనం, బలి విధాన,నిత్య హోమం,నవగ్రహ హోమం,వధ్యగృశరణం,జలదివాసం తదితర హోమ,ప్రత్యేక పూజలు ముదు రోజుల పాటు వేదపండితులతో నిర్వహించనున్నామని సుబ్బారావు తెలిపారు.అలాగే దేవతా మూర్తుల విగ్రహాల సోమవారం(21 వ తేదీన) పాడేరు కు రానున్నాయని ఈ దేవతా మూర్తుల విగ్రహాలను పాడేరు పట్టణం సుండ్రుపుట్టు సాయి బాబా ఆలయం నుండి భారీ ఊరేగింపుగా అయ్యప్ప స్వామి వారి ఆలయం వరకూ భక్తుల సమక్షంలో దప్పుదాయిద్యాలతో భక్తుల కోలాటాలతో ఊరేగింపు చేపడతామని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు,పట్టణ ప్రజలు,వ్యాపారులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని సుబ్బారావు కోరారు. శ్రీ దేవతా మూర్తుల ప్రతిష్ఠ కార్యక్రమాల ఆలయ ధర్మకర్తలు కొట్టగుళ్లి సుబ్బారావు,సావిత్రమ్మ ఆధ్వర్యంలో జరుగనున్నాయని సుబ్బారావు తెలిపారు.23 వ తేదీన ఆలయం వద్ద భారీ అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యాపకులు కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, రమాదేవి, సివిల్ ఇంజనీర్ కొట్టగుళ్లి వెంకటేశ్వరరావు,ఎండి సరస్వతి,ఆధ్యాపకులు శ్యామల తదితరులు హాజరుకానున్నారని ఈ కార్యక్రమం ఆహ్వానితులు పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి తెలియజేసారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ మో కొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు కె ల్లు రాధాకృష్ణనాయుడు, చంద్రమోహన్,స్వరూప, కుమారి వర్తకుల తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఐదో తరగతి ప్రవేశ పరీక్షలకు 237 మంది హాజరు





రాజవొమ్మంగి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త

రాజవొమ్మంగి ఏ. పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ఆదివారం గురుకుల ఐదో తరగతి ప్రవేశ పరీక్షలకు 237 మంది విద్యార్థులు హాజరు అయ్యారని ప్రిన్సిపాల్ ఎస్. సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 309 మంది పరీక్షకు అప్ల్లై చేసుకోగా, 237 మంది హాజరైనారని తెలిపారు. 13 గదుల్లో 237 మంది పరీక్షలు వ్రాసినట్లు సుబ్రహ్మణ్యం అన్నారు. అడ్డతీగల గా విశలక్ష్మి ప్రిన్సిపాల్ కృష్ణారావు, 13 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించారు. గురుకుల 6, 7,8, 9 తరగతుల బ్యాక్ లాగ్ భర్తీ లో పరీక్షకు70 మందికి 52 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారని ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

## నవ్యాంధ్ర సృష్టికర్త, విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

**టీడీపీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి .**



చింతపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నవ్యాంధ్ర సృష్టికర్త , విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలు అభినందనీయమని టీడీపీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు చంద్రబాబు 75వ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజ ల కోసం పరితపించే నాయకుడు చంద్రబాబు ఒక్కరేనన్నారు. చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆయన చేసిన కృషి కార్యకర్తలు, ప్రజలు మరువలేరన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఏపీని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నారన్నారు. ఓవైపు సంపదను సృష్టిస్తూనే సంక్షేమ పథకాలను అందరికీ చేరువ చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వహయాంలో గిరిజన గ్రామాలు పూర్తిగా వెనుకబడ్డాయని, చంద్రబాబు గిరిజన గ్రామాల అభివృద్ధికి అధికారం చేపట్టిన నుంచి కృషి చేస్తున్నారన్నారు. గిరిజన ప్రజలు చంద్రబాబుకి మద్దతుగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే అన్నవరంలో పార్టీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి . ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వల్లంగి లక్ష్మణరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, పార్టీ సీనియర్ నేత పెద రెడ్డెరమేశమ్, పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, పార్టీ నాయకుడు దూరి రామకృష్ణ, మల్లేశ్వరరావు, ఆక్షోబా నాగభూషణం,మహేంద్ర, నాగసాయుడు, ఎంపీటీసీ సత్యం అరద వీరబాబు, సర్పంచ్ చింతల్ సునీల్ పాల్గొన్నారు.

## టీడీపీ మండల నాయకులు ఆధ్వర్యాన ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు









ముంచంగిపుట్టు ఏప్రిల్ 20(ప్రభాతవార్త): ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకల ను ముంచంగిపుట్టు మండల టిడిపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి కె. జగత్ రాయ్ , అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు కె. సన్యాసమ్మ (సంధ్య), వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్ , క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్ని ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ కేక్ ను కట్ చేసి టిడిపి శ్రేణులు ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు పాలు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ దేశం గర్వించదగిన వ్యక్తులలో చంద్రబాబు నాయుడు ఒకరని, ఆయన తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు అమోఘమైనవని ఈరోజు తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాల్లో ముందు ఉన్నాయంటే దానికి మూల కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కుల మత వర్గ విభేదాలు పార్టీ తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సమానమైన న్యాయాన్ని అందించే మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అవతాతలకు వికలాంగులకు వితంతువులకు పింఛన్లను పెంచి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మహా నాయకుడు అన్నారు. విద్యను ఆరోగ్యాన్ని మౌలిక సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అహర్నిశల శ్రమిస్తూ స్వార్థం లేని మహోన్నత వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఆయన మరికొన్ని వసంతాలు దీర్ఘాయుష్షుతో ముఖ్యమంత్రిగా వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ వస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖునే జీతాలు క్రమం తప్పకుండా అందుతున్నాయని అదేవిధంగా వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఒకటవ తేదీన ఇంటి వద్దకే పింఛన్లను పంపిణీ చేస్తుందని త్వరలోనే అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వం తల్లుల ఖాతాల్లో జము చేయనున్నదన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు ఎస్ బాబూజీ, మండల ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్,మాజీ సర్పంచ్ వి రామస్వామి, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణ్,మాజీ ఉపాధ్యక్షులు ఆర్ కొండలరావు, మాజీ కార్యదర్శి ఎన్ శంకర్ రావు, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు కె సన్యాసమ్మ, సర్పంచ్ లు, వి లక్ష్మణ్, కె శివశంకర్, పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి పి కామేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్ని బాబు, యూనిట్ ఇన్చార్జిలు కె కామరాజు, ఎం భీమన్న, ఎం ప్రభాకర్,బూత్ ఇన్చార్జులు యూ కామేశ్వరరావు, కె సూర్యనారాయణ, యూ గోపాల్, సీనియర్ నాయకులు కె భగత్ రాం కె గంగాధర్ యువ నాయకులు బి రామారావు, కె పరుశరామ్, బీమన్నా, కె రాజు లు పాల్గొన్నారు.

## 5 నెలలైనా కాఫీ కార్మికుల సమస్యలను పట్టించుకోని యాజమాన్యం

**ఏ పి ఎఫ్ డి సి డివిజనల్ అధికారి వారికి 11 అంశాలపై వినతి పత్రం. సిఐటియు నాయకులు**



**బోనంగి చిన్నయ్య పడాల్.**

చింతపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త. చింతపల్లిలో కాఫీ యాజమాన్యం (ఏ పి ఎఫ్ డిసి) సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు సిఐటియు నాయకులు, బోనంగి చిన్నయ్య పడాల్ తెలిపారు. వినతి పత్రాలను అందజేసి ఐదు నెలలు అయినా అమలు చేయకపోవడంతో డివిజనల్ స్థాయి అధికారికి11 అంశాలతో కూడినవినతిపత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కాఫీ సంస్థ రక్షణ కోసమే కాఫీ కార్మికులు క్షేత్రస్థాయి సిబ్బంది పోరాటమన్న విషయం కాఫీ యాజమాన్యం గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 2024 జరిగిన ఒప్పందం తక్షణమే అమలు చేయాలని ప్లాంటేషన్ కండక్టర్ నియామకం చేపట్టాలని హెల్పర్లకు కనీసం 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, హెల్పర్లు లను తక్షణమే నియామకం చేపట్టాలన్నారు. కాపీ కార్మికులకు ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో మినిమం వేజ్ ప్రకారం పెంచవలసిన కూలీ పళ్ళు సేకరణ రేట్లు ముందుగా ప్రకటన చేయాలన్నారు. విశాఖ ఉమ్మడి జిల్లా పరిధిలో ఏజెన్సీ ప్రాంతాల్లో పదివేల ఎకరాలను పరిధిలో వేలాదిమంది కార్మికులు సీజన్ లో కాఫీ కార్మికులు తోటలో పనిచేస్తున్నప్పటికీ నేటికి కనీసం జీతం ఇవ్వడం లేదన్నారు. జిల్లాల విభజన అనంతరం అల్లూరి సీతారామ జిల్లాలో ప్రధానంగా కాపీ తోటలో వాణిజ్య పంటగా ఈరోజు అంతర్జాతీయ ఖ్యాతి పొందినప్పటికీ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్మికులకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వకపోగా పని భారంతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు . గతంలో క్షేత్రస్థాయిలో వివిధ విభాగాల్లో ఫీల్డ్ సిబ్బంది సుమారు 300 వరకు ఉండేవారు ఉద్యోగ విరమణ కారణాలతో ఖాళీ పూరించకపోవడంతో ఉన్నటువంటి సిబ్బందిపై పని భారంపడుతుంది అన్నారు.కార్మికుల నివాస గృహాలు రిపేరు ,గుర్తింపు కార్డులు ,ఇన్సూరెన్స్ కల్పించాలని తోటల్లో ప్రమాదం జరిగితే మెడికల్ ఖర్చులు యాజమాన్యమే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు ఎన్. కనకవల్లి, ప్రధాన కార్యదర్శి ఎల్. సుందరరావు పాల్గొన్నారు.

## నాన్ షెడ్యూల్ ప్రాంతా గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలి

**జిల్లాపరిషద్ తీర్మానం సభబే: దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటి ప్రతినిధి మాణిక్యం సమరెడ్డి:**



పాడేరు,ఏప్రిల్20,ప్రభాతవార్త: 5వ షెడ్యూల్ భూబాగా సరిహద్దున ఉన్న నాన్ షెడ్యూల్ ప్రాంత గిరిజన గ్రామాలు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో అనంతగిరి మండలంలో గల రొంపల్లి, గుమ్మకోట, గరుగుబిల్లి, భీంపోలు,ఎన్ ఆర్ పురం పంచాయితీలు, అనకాపల్లి జిల్లా పరిధిలో గొలుగొండ, నాతవరం, గొలుగొండ మండలంలో కొన్ని గ్రామాలు, కోటవురట్ల మండలంలో కొన్ని పంచాయితీల్లో కొన్ని గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని మొన్న జరిగిన జిల్లా పరిషద్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేసిన తీర్మానం సభబేనని, హర్షించదగ్గ పరిణామమని దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటి ప్రతినిధి సమరెడ్డి మాణిక్యం అన్నారు. నాన్ షెడ్యూల్ ప్రాంత గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలనే డిమాండ్ దశాబ్దాలా క్రితనుండి ఉన్నదేనని జిల్లా పరిషద్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ తరహా తీర్మానం ఆమోదించబడటం ఆహ్వానించదగ్గ, హర్షించ దగ్గ పరిణామమని మాణిక్యం అన్నారు. గిరిజనులైనప్పటికి నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉండటం వలన ఐ టి డి ఎ లా నుండి అందవలసిన ఏ రకమైన సౌకర్యాలు అందకపోగా సాంఘికంగా, సామాజికంగా ఎన్నో ఇబ్బందులకు, అవమానాలకు ఎదుర్కొంటున్నారని, దేశానికి స్వతంత్రం వచ్చినప్పటినుండి ఎన్నో అవకాశాలు కోల్పోయి ఎంతో నష్టపోయారని అన్నారు. కనుక నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గ్రామాలు అత్యధికంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో అనంతగిరి మండలంలో గల రొంపల్లి, గుమ్మకోట, గరుగుబిల్లి, భీంపోలు, %చీ=% పురం పంచాయితీలు, అనకాపల్లి జిల్లా పరిధిలో గొలుగొండ, నాతావరం మండలంలో కొన్ని గ్రామాలు, కోటవురట్ల మండలంలో కొన్ని పంచాయితీల్లో కొన్ని గ్రామాలను రేపు జరగబోయే ఐ టి డి ఎ పాలక మండలి సమావేశంలో 5వ షెడ్యూల్లో చేర్చే స్పష్టమైన తీర్మానం చెయ్యాలని ఇది పార్టీలకతీతంగా, సంఘాలకతీతంగా గతంలో ఉన్న డిమాండ్ అని నెరవేర్చి ఇప్పటివరకు అన్ని విధాలా నష్టపోయిన ఆయా ప్రాంతాల గిరిజనులకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేసారు. ఐతే నాన్ షెడ్యూల్ ప్రాంత గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్ ల్లో విలీనం చేసే ప్రతిపాదనలు చేసే క్రమంలో గిరిజనేతరా గ్రామాలు కలవకుండా చూసుకోవలసిన అవసరం ఉందని అంతేకాకుండా ఈ క్రమంలోనే బోగస్ గిరిజనులుగా చొరబడే ప్రమాదం కూడా లేకపోలేదని కనుక తాగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన చింతపల్లి సిఐ ఎం. వినోద్ బాబు.



చింతపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త. ఈనెల 24 నుండి జరుగుతున్నటువంటి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఉత్సవాలకు హాజరుకానున్న పోలీసు సిబ్బందికి పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పనకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు స్థానిక సీఐ ఎం వినోద్ బాబు అన్నారు. ఆదివారం ఆయన ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు హేమంత్ కుమార్ పసుపులేటి వినాయక రావు ఆధ్వర్యంలో స్థానిక యువజన శిక్షణా కేంద్రం ను పరిశీలించారు. ఈ ఉత్సవ సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో 300 మంది సిబ్బంది హాజరుకానున్నారని తెలిపారు. వారికి భోజన వసతి సౌకర్యం కల్పించేందుకు స్థానిక వైటీసీతో పాటు గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను, సెయింట్ ఆన్స్ పాఠశాలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవం సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రధాన కూడళ్లలో బందోబస్తు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వాహనాలను ఎక్కడ నిలపాలి, ఈ సమయం వరకు వాహనాలను గ్రామంలోకి అనుమతించాలి అనేది ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. అమ్మవారి తీర్థ మహోత్సవం విజయవంతం కావడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వరరావు వెంకటరమణ వైస్ సర్పంచి నోరు మాజీ వైస్ సర్పంచి గంజార రమణ రహీమా తాడి రమణ పాల్గొన్నారు.

## అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న టిడిపి అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ (సంధ్య)

**సిర్లిమెట్ట అనాథ పిల్లలకు బట్టలు, పెన్నులు నోట్ బుక్స్ తో పాటు ఆర్థిక సహాయం.....**







ముంచంగిపుట్టు ఏప్రిల్ 20(ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కుమడ పంచాయితీ సిర్లిమెట్ట గ్రామంలో అనాధ పిల్లలను అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ (సంధ్య)అక్కున చేర్చుకుని వారి బాగోగులను చూసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె సిర్లిమెట్ట గ్రామానికి చేరుకుని ఆ అనాధ పిల్లలకు వస్త్రాలు పెన్నులు అట్టలు నోటుబుక్ తో పాటు ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరిలిమెట్ట గ్రామానికి చెందిన వంతాల చిట్టిబాబు వంతల అనిత వంతల సంజన అను ముగ్గురు అనాధ పిల్లలను ప్రతి నెల ఎంతో కొంత ఆర్థిక సాయం అందిస్తున్నానని తల్లిదండ్రులు లేని పిల్లలు కావడంతో పాటు చిట్టిబాబు వికలాంగుతనం ఆ కుటుంబానికి భారంగా మారిందన్నారు. కుటుంబ పెద్దదిక్కుని కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు ఎప్పుడూ అండగా ఉంటానని త్వరలోనే వారికి రేషన్ కార్డు సైతం అందించే ఏర్పాటు చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నాను అన్నారు. గతంలో కూడా ఆ ముగ్గురు చిన్నారులకు గృహము లేకపోవడంతో రేకులు బట్టలు నిత్యవసర సరుకులను ఆమె అందించి ఆదుకున్నారు. సన్యాసమ్మ సేవాగుణం పట్ల ఆ ప్రాంతవాసులు, ఆమె సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సేవాగుణం కలిగిన మహిళ నాయకురాలు తమ పార్టీలో ఉండటం ఎంతో గర్వకారణమని మండల టిడిపి నాయకులు ఆమె సేవలను కొనియాడుతున్నారు.

# గాలివాన బీభత్సానికి ధ్వంసమైన ఇల్లు





ముంచంగిపుట్టు ఏప్రిల్ 20 (ప్రభాతవార్త): గాలి వాన బీభత్సానికి ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలోని జామి గూడ పంచాయతీ పినరవలి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ గాలివాన రావడంతో ఆ గ్రామంలో నివసిస్తున్న మండి. సావిత్రి, లక్ష్మి, మండి ప్రభుదాస్, సుమిత్ర లకు చెందిన ఇల్లు గాలి వాన బీభత్సానికి రేకులు పై కప్పులు ఎగిరిపోయి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆకస్మాత్తుగా వచ్చిన గాలివానకు ఇంటి పైకప్పులు ఏరుకోవడంతో ఇంట్లో ఉన్న రాగులు, ధాన్యం, సామలు తో పాటు ఇంట్లో ఉన్న వస్తు సామాగ్రి అంతా పూర్తిగా తడిసిపోయి ధ్వంసం అయిందని నిలువ నీడ లేకుండా అయిపోయమని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వారు కోరుకున్నారు.

## ఈస్టర్ సండే వేడుకలను ఘనంగా నిర్వహించిన క్రైస్తవులు



చింతపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త. మండలంలోని వివిధ చర్చిలలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సహోదరి సహోదరులు ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ పాస్టర్ బి రాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు సిలువలో మరణం పొందిన తర్వాత లేఖనాలు తెలియజేసిన ప్రకారంగా మూడవ రోజున తిరిగి లేచారని, ఆ రోజునే ప్రపంచ క్రైస్తవులందరూ ఈస్టర్ పండుగగా జరుపుకుంటారన్నారు. సమస్త మానవాళి పాపపరిహారార్థం, దేవుని గొర్రె పిల్లగా వచ్చిన యేసు తనను తాను బలిగా అర్పించుకొని సర్వమానవాళికి పాప విమోచన ఆయన మరణం ద్వారా కలిగించాలని, ఆయన పునరుద్ధానం ద్వారా, మరణం శాశ్వతం కాదని మరణం పై విజయం సాధించి చూపించారని తెలిపారు. ఈస్టర్ పర్వదినానికి ముందుగా 40 రోజులు కొందరు క్రైస్తవులు ఉపవాస దినాలుగా(లెంత్ డేస్) పాటిస్తారని ఈస్టర్ తో ముగుస్తాయన్నారు. అలాగే కొంతమంది క్రైస్తవ విశ్వాసులు మరణం పై విజయం సాధించి తమ పూర్వీకులు మరల జీవిస్తారని నమ్మి సమాధుల వద్దకు వెళ్లి వారికి నివాళులర్పిస్తారన్నారు. ఈస్టర్ పండుగ కొత్త జీవితా ఆరంభానికి ఆశకు విశ్వాసానికి ప్రత్యేకత క్రైస్తవులు కొలుస్తారన్నారు. మండల కేంద్రంలో జరిగిన ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సహోదరి సహోదరులు అందరూ చర్చిలకు వెళ్లి ప్రార్థనలు జరిపారు.

## ఏసుక్రీస్తు పునరుద్ధానం.. లోకానికి శాంతి సమాధానం!


**మండలంలోని వివిధ చర్చిల్లో ఘనంగా ఈస్టర్ వేడుకలు**




కొయ్యూరు ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని వివిధ క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాపుల కొరకు సిలువ వేయబడి, లోకంలో శాంతి సమాధానం కొరకు మూడవ రోజు సమాధి నుండి లేచిన యేసుక్రీస్తు మార్గంలో అందరూ నడుచుకోవాలని దైవ సేవకులు పిలుపునిచ్చారు. యేసుని నమ్ముకున్న చోట అశాంతి తొలగి, శాంతి చేకూరుతుందని తెలిపారు. ఈస్టర్ వేడుకల సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలోని ప్రార్థన మందిరాలు ప్రత్యేక ప్రార్థనలతో కిటకిటలాడాయి. మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలోని యునైటెడ్ చర్చి పాస్టర్ సీయోను కుమారి నేతృత్వంలో దైవజనులు ప్రత్యేక ర్యాలీ నిర్వహించి, ప్రతి ఒక్కరూ పరులపట్ల శాంతి సమాధానం, ప్రేమ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## బడుగు బలహీన వర్గాల పెన్నిధి సిఎం చంద్రబాబు నాయుడు



అరకు రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:- బడుగు, బలహీన వర్గాల పెన్నిధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జ్, ఏ పి ఎస్ ర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం అరకులోయ లో ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా అరకు నియోజకవర్గ ఇన్చార్జి ఆర్టీసి విజయనగరం రీజినల్ చైర్మన్ దొన్నుదొర దంపతులు, టిడిపి నాయకులు అరకు ఏరియా ఆసుపత్రి లో సుమారు 120 మంది రోగులకు పండ్లు,రొట్టెలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి,సంక్షేమ కోసం ఇంత పెద్ద వయస్సులో కష్టపడుతూ ప్రజా శ్రేయస్సు గురుంచి తపన పడే భగీరథుడ, స్వర్ణాంధ్ర సృష్టి కర్త, ప్రపంచ మేదవి గిరిజన ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నాయకుడు చంద్రబాబు నాయుడని , పుట్టిన రోజున రోగులకు పండ్లు రొట్టెలను పంపించేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . సి ఏం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఉప సర్పంచ్ నిర్మల, మాజీ ఎంపీటీసీ కుమార్, మాజీ సర్పంచ్ రాము, మాజీ సర్పంచ్ మహదేవ్, మహిళ మాజీ అధ్యక్షురాలు బోరిబోరి లక్ష్మి, గౌరి, గంగా, సీనియర్ నాయకులు, పాడి చందు, భీమన్న, సుబ్బారావు, అర్జున్, రాజు, బాబురావు, త్రినాథ్, దామోదర్,నాగరాజు కార్యకర్తలు, గుండు బాబు, సత్తిబాబు, బాలు, దొర, శేఖర్, మోహన్, రామచందర్, శివ, బోయి, భీమన్న, జగత్, రాయ్, నారాయణ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## 'బాబు' ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి స్వామీ..!

**సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామికి జిసిసి మాజీ చైర్మన్ ఎంవి వి పూజలు**



కొయ్యూరు ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలంటూ సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఆదివారం జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు ఆయన పంపించిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. చంద్రబాబు విజన్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అవసరమని, అటువంటి ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లితే రాష్ట్రం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోరుకునే ఏ పార్టీ వారైనా, విజన్ గల చంద్రబాబు నాయుడు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటారని ఎం వి వి ప్రసాద్ అభివర్ణించారు.

## చింతూరు శబరి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్ష, కార్యాదర్శులుగా ఎస్.కె. మస్తాన్ జాని,పరాంకుశం ప్రేమ్ నాథ్



చింతూరు ప్రభాతవార్త ,ఏప్రియల్: 20

మండలంలోని మోతుగూడెం గ్రామంలో ఆదివారం చింతూరు శబరి ప్రెస్ క్లబ్ ఎన్నిక ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. తొలుత ఎరదేశీ.సత్యప్రసాద్ ( మనం ) అధ్యక్షతన ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది. సమావేశంలో గత ఏడాదిగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను అధ్యక్ష,కార్యాదర్శులు ఎస్.కె.జాని ( వార్త ), సత్యప్రసాద్ ( మనం )లు నివేదిక సమర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఎన్నికను పెరుమాళ్ళ.దేవుడు, మట్టపర్తి.వెంకటరమణ ( వార్త ) మోతుగూడెం పర్యవేక్షించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎస్.కె.జాని ( వార్త ), ప్రధాన కార్యదర్శిగా పరాంకుశం.ప్రేమ్ నాథ్ ( విశ్వం వాయిస్ ) లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా సత్యప్రసాద్ ( మనం ), సహాయ కార్యదర్శిగా టి.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. వీరితోపాటు 5.గురుని స్టీరింగ్ కమిటి సభ్యులుగా దేవుడు, వెంకటరమణ, ఎన్.రామకృష్ణ రాజు, రేవు.సతీష్, పులిపాటి.కుమార్ లను ఎన్నుకున్నారు. మరో 14.మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటి రాబోయే రెండేళ్లపాటు కొనసాగే విధంగా తీర్మానం చేశారు.

## అసంపూర్తిగా ఆగిపోయిన జడ్డంగి.. సింగంపల్లి రహదారి పనులు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త



గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణ లో రూ. 2.50 కోట్లు ఉపాధి హామీ నిధులుతో చేపట్టిన జడ్డంగి...సింగంపల్లి గ్రామాల మధ్య 6.50 కి. మీ బి. టి., సీసీ రహదారి పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. జడ్డంగి, తంటికొండ రెండు పంచాయితీలను కలిపే ఈ రహదారి మధ్యలో చిన్నయ్యపాలెం, కొత్తవీధి, జమ్మిచావిడి, సింగంపల్లి గ్రామాలు ఉన్నాయి. రహదారిపై మెటల్ వేసి పనులు ఆపివేయడం జరిగింది. వర్షాకాలంలో ఈరహదారిపై ప్రయాణం చేయాలంటే ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగేది. ఈవిషయం పై డి. ఇ గౌతమిని ప్రభాత వార్త ఫోన్ లో వివరణ కోరగా రూ. 70 లక్షలు రహదారి పనులకు బిల్లులు అవ్వకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ రహదారి 6.50 కి. మీ మధ్యలో1.900 కి. మీ సీసీ రహదారిని చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు ప్రాంతాల్లో కల్వర్టులు నిర్మించాలని వివరించారు. రోడ్డు వెడల్పు 3.75 మీటర్లు తోబాటు మార్జిన్ కు ఇరుప్రక్కల ఒక్కో మీటర్లు వెడల్పు తో గ్రావెల్ ను వేసి పనులను చేయడం జరుగుతుందన్నారు. బిల్లులు అవ్వకపోవడం వల్ల కొన్ని రహదారుల పనులు చేయడానికి కాంట్రాక్టర్లు రావడం లేదన్నారు.

## ప్రమాదకరంగా జాతీయ రహదారి

డుంబ్రిగుడ,రూరల్, ఏప్రిల్20ప్రభాత వార్త



: అరకు– పాడేరు జాతీయ రహదారిలో ప్రమాదకరంగా మారింది. కురిడి సమీపంలో గల బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా గత మూడు నెలల నుంచి నిర్మాణం చేపట్టకుండా వదిలేయడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో వాహన సొదకులు ప్రయాణించేందుకు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రోడ్డు వైపు ప్రయాణిస్తున్న వాహనదారులు అనుకోకుండా వెళితే ఆదా మారిస్తే ప్రాణానికి ముపు అంటూ వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## పిల్లలకు వినయం, సంస్కారం నేర్పండి

### ఐపీఎస్ అధికారి ( విశ్రాంతి అధికారి ) - జెడి లక్ష్మి నారాయణ






అరకు రూరల్, ఏప్రిల్ 20, ప్రభాత వార్త :-

పిల్లలకు వారి తల్లిదండ్రులు వినయం, విధేయత, క్రమశిక్షణ నేర్పించాలని, అలా నేర్పించిన నాడే విద్యార్థులు ప్రముఖులుగా ఎదుగుతారని, ఉన్నత స్థానంలో నిలుస్తారని ఐపీఎస్ అధికారి ( విశ్రాంతి అధికారి ), సమాజ సేవకుడు వివి లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక అల్లూరి సీతారామరాజు సిబిఎస్ఈ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ లో స్నాతకోత్సవదినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తలు వహించి, వినయం విజేత క్రమశిక్షణ నేర్పించాలని చెప్పారు. దేశంలో ఎందరో మహానుభావులు అలా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న వారేనని అన్నారు. అల్లూరి సీతారామరాజు స్కూల్ ని పేరుతో పిలిస్తే దేశభక్తి పిల్లల్లో పెరుగుతుందన్నారు. దేశంలో ఎంతోమంది గొప్ప గొప్ప వ్యక్తులు ఉన్నారని , వాళ్ల గురించి పిల్లలకు వివరించాలని చెప్పారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ముందు మంచిగా నడుచుకోవాలని, పిల్లలకు మంచి మంచి కథలు, నీతి నియమాలు నేర్పించాలని అన్నారు. ముఖ్యంగా పిల్లలు మూడు విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను చూసి గర్వపడాలని, తను చదువుకున్న స్కూల్ లో ముఖ్యఅతిథిగా వెళ్లాలని, తన సంతకం ఆటోగ్రాఫ్ గా మారేలా నడుచుకోవాలని అన్నారు. అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ ఎంతో మందికి స్ఫూర్తినివ్వడం ఆనందదాయకమన్నారు. కాగా పాఠశాల స్నాతకోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే పాఠశాలలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహారాజా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , అల్లూరి సీతారామరాజు సిబిఎస్ ఇ పబ్లిక్ స్కూల్ అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరాజు, మిమ్స్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి వేణుగోపాలరావు , ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ అధ్యక్షులు బి ఎస్ ఎస్ ఎన్ రాజు, కార్యదర్శి బి రామకృష్ణ రాజు, కోశాధికారి బి వి ఏ ఆర్ రాజు, డైరెక్టర్ జి వి నరసయ్య, పి ఆర్ ఓ పి వి ఎస్ ఎన్ ర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు - వి.ఆర్.పురం మండలాల్లో గ్రామసభలు

చింతూరు ఏప్రిల్ 20 ప్రభుతావార్త.



పోలవరం మొదటి ఫేజ్ 1Bలో ముంపు కు గురి అవుతున్న చింతూరు –వి. అర్. పురం మండల్లాలోని 32 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతూరు మండలంలోని AG కోడేరు, VR పురం మండలంలో రామవరం, రామవరం పాడు, అడవి వెంకన్న గూడెం, గుండు గూడెం, ప్రతిపాక గ్రామాలలో భూ సేకరణ మరియు ఆర్ & ఆర్ గ్రామ సభలు, నిర్వాసిత గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ గ్రామ సభల్లో ఆర్ & ఆర్ ప్యాకేజీ వివరాలు మరియు భూమికి భూమి , ఆర్ & ఆర్ కాలనీ లకు భూమి వంటి అంశాలపై గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా ఈ గ్రామ సభలో ఆర్ & ఆర్ ప్యాకేజీ కి అర్హుల మరియు అనర్హుల వివరాలు వెల్లడించడం జరుగుతుంది అని అన్నారు. ఆర్ & ఆర్ ప్యాకేజీ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో వెంటనే అదే గ్రామ సభలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి అర్జీ సమర్పించవచ్చు అని సూచించారు.

## ప్రపంచ మేధావి చంద్రబాబు నాయుడు.. జి. పెద్దిరాజు





రాజవొమ్మంగి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త

ప్రపంచ మేధావి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా పెద్దిరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. రాజవొమ్మంగి పి. హెచ్. సి లో రోగులకు పళ్ళు, రొట్టెలను పెద్దిరాజు, కూటమి శ్రేణులు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని, మరింత ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దిరాజు అన్నారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, బొదిరెడ్డి త్రిమూర్తులు, జెట్టి మధు, పెదిరెడ్ల సత్యనారాయణ, మరిచర్ల శ్రీనివాస్, జిల్లా యం. ఆర్. పి. ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి, అయినవల్లి యోహాన్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. జడ్డంగి గ్రామంలో గణజాల తాతారావ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు ఘనముగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జడ్డంగి మూడురోడ్ల జంక్షన్ వద్ద పుట్టినరోజు జరిపి అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వెళ్లి రోగులకు రొట్టెలు, పండ్లు పంచారు. మార్కెట్ రోడ్ లో వృద్దులకు పండ్లు పంచారు. ఈ సందర్భంగా గణజాల తాతారావ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఉత్తమ నాయకత్వానికి నిలువెత్తు రూపం అభివృద్ధికి ట్రేడ్ మార్క్ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అస్తవ్యస్తంగా తయారైన మన రాష్ట్రాన్ని పదినెలల అధికారంతోనే గాడిన పెట్టిన విజనరీ మన నాయకుడు చంద్రబాబు అని, అహర్నిశలు శ్రమించి మనందరి కోసం పని చేస్తున్న మన చంద్రన్నకు ఆదేవుడు మరిన్ని శక్తియుక్తులు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వాసంశెట్టి గంగాధర్, తెలుగు యువత మండల అధ్యక్షుడు బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, గణజాల మల్లిఖార్జున, సింగిరెడ్డి శంకర్,పురంశెట్టి సూర్యనారాయణ మూర్తి, రాటా సోమరాజు, వేమగిరి వెంకటేష్,బారంగి రాజేష్, మొల్లా అభిషేక్, కోమర్తి శ్రీనివాస్, కంఠపురెడ్డి వీరబాబు, పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



పాడేరు,ఏప్రిల్29,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన పుట్టిన రోజు అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగింది.పాడేరు మేజర్ పంచాయతీలో సినిమా హాల్ సెంటర్ మరియు రేకులు కాలనీ గ్రామస్తులతో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్బారావు ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలకు ఉన్నటువంటి ప్రజలకు మంచి అభివృద్ధి పనులు చేకూరాలని అలాగే చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని శ్రీశ్రీశ్రీ పూర్ణపుష్కల అయ్యప్ప స్వామి వారికి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రుబ్బి రాము, మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ మత్స్యరాస మచ్చ రాజు,, బీసీ సెల్ ప్రశాంత్,, పూసర్ల గోపి, ఆదిత్య, సత్తిబాబు,, తెలుగు యువత భీమ్ శంకర్ నాయుడు, సంతోష్, మహిళలు చంద్రమ్మ, కమలమ్మ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చలేక జగన్ జపం చేస్తున్న కూటమి ప్రభుత్వం

పాడేరు,ఏప్రిల్20,ప్రభాతవార్త:



ప్రభుత్వం ఏర్పాటు అయి 11 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రతీ ఒక్క కూటమి నాయకులు జగన్ పై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్ట గు ల్లి భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు ఎంత సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర అభివృద్ధి ఏమిచేసారన్నది ప్రతీ గ్రామాలలోకి వెళ్లి చుస్తే మీకే అర్థం అవుతుంది.. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కుంటి షాకులు చెప్పుకుంటూ ఎప్పుడు జగన్మోహనరెడ్డి ని విమర్శించటం పనిగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వ నాయకులన్నారు.అల్లూరి జిల్లా కేంద్రం అయినా పాడేరులో మెడికల్ కళాశాల, సాలూరులో ట్రైబల్ యూనివర్సిటీ,కురుపంలో ఇంజనీరింగ్ కళాశాల, నాడు –నేడు కార్యక్రమంతో మన ప్రాంతాల్లో ఎన్నో స్కూల్స్ మరియు హాస్పిటల్స్ ను మౌలిక సదుపాయాలుతో అభివృద్ధి చేయటం మీకు కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు సచివాలయ వ్యవస్థని తీసుకొని వచ్చి గ్రామాల్లో నివసించే ప్రతీ ఒక్కరికి అన్ని విధాలుగా ఉపయోగపడేలా అన్ని డిపార్ట్మెంట్ ల సిబ్బందిని గ్రామాల్లో ఉండేలా చేసినా నాయకుడు %ఎం% జగన్మోహనరెడ్డి ఇది అభివృద్ధి కాదా లేక మీకు కనిపించడం లేదా అన్నారు. గత ప్రభుత్వంలో 2లక్షల 50 వేలకోట్లు ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇది అభివృద్ధి కాదా అన్నారు. మీ నాయకుడు ఎన్నికల్లో ఇచ్చిన మొదటి హామీ మెగా డీ ఎస్ సి ఇప్పుడు మీరు తీసిన మెగా డి ఎస్ సి వల్ల మన గిరిజన యువతకు ఎంత అన్యాయం జరుగుతుందో దాని గురించి మీకు దమ్ముంటే గిరిజన ప్రాంతంలో ఉన్న కూటమి నాయకులు మీ నాయకుడితో మాట్లాడండి.... ఇవే కాకుండా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారు పూర్తి స్థాయిలో అన్ని వర్గాల ప్రజలు మీ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారన్నారు. మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ఎప్పుడు జగన్మోహన్రెడ్డి ని విమర్శిస్తే ప్రజలు కాని మా వైస్సార్సీపీ నాయకులు కాని కార్యకర్తలు కాని చూస్తూ ఊరుకోరని పాడేరు మాజీ ఎమ్మెల్యే మరియు వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు..

## మెగా డిఎస్సీలో ఆదివాసీలకు అన్యాయం

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస

పాడేరు,ఏప్రిల్20,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రిస్థాయిలో ఇచ్చిన హామీని కూడా విస్మరించడం తీరమైన దారుణమైందని సిపిఎం పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస ఆరోపించారు. పాడేరు సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస మాట్లాడుతూ జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దుచేసి నేటిక ఐదు సంవత్సరాలు కావస్తున్న పునర్ధరణకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదని, జగన్ ప్రభుత్వ అడుగుల్లో మడుగులు ఎత్తుతున్న కూటమి ప్రభుత్వం కూడా ఆదివాసులకు అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఆదివాసులకు తీవ్రమైన నిరాశ, నిష్ప్రవర్తకు గురి చేసిందని ముఖ్యమంత్రి స్థాయిలో మూడుసార్లు ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ కై ప్రత్యేకమైన చర్య తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణ చేస్తామని అన్నారు. కానీ నేటి డీఎస్సీ నోటిఫికేషన్ అందుకు బిన్నంగా ఉందని అన్నారు. ప్రభుత్వం మెగా డీఎస్సీ లో అల్లూరి సీతారామరాజు జిల్లా లో 400 పోస్టులకు గాను ఎస్టీలకు కేవలం 24 పాటలు మాత్రమే కేటాయించారు. ఇది అన్యాయానికి పరాకాష్ట. ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అందు కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలని కోరారు. లేని వెడల ఆదివాసీ గిరిజన సంఘాల లతో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## మెగా డీఎస్సితో పాటు ఆదివాసి స్పెషల్ డీఎస్సి

# నోటిఫికేషన్ విడుదల చేయాలి

### ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించాలి

### గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్:

పాడేరు,ఏప్రిల్20,ప్రభాతవార్త:

ఆదివాసి ప్రాంతంలో మెగా డీఎస్సీ తో పాటు ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

రాధాకృష్ణ మాట్లాడుతూ: జీవో నెంబర్ 3 సుప్రీం కోర్ట్ కొట్టివేయడంతో ఆదివాసి ప్రాంతంలో ప్రభుత్వా అన్ని శాఖలలో ఉద్యోగ నియామకాలు ఆదివాసేతరులతో ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని, ఆదివాసి నిరుద్యోగులకు ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత అంతా మైదాన ప్రాంత కంపెనీల, చేపల చెరువుల వలస బాట పడుతున్నారని, అదేవిధంగా మైదాన ప్రాంతం వాళ్లతో పోటీపడే చదువుకోవాలన్న ఆదివాసులకు ఆర్థిక భారంతో కోచింగ్ సెంటర్ లో చదువుకోలేని పరిస్థితి ఉందన్నారు. జీవో నెంబర్ 3పై సీఎం నారా చంద్రబాబు నాయుడు అరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నిలబెట్టుకొని ఆదివాసి ప్రాంతంలో మెగా డీఎస్సీ తో పాటు ఆదివాసి ప్రాంత స్పెషల్ డీఎస్సీ పై రేపు పాడేరు ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో చర్చించి, తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రకటన చేయాలని, లేనిపక్షంలో ఆదివాసి ప్రాంత నిరుద్యోగులతో ఆందోళన చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు.

## మెగా డీఎస్సీలో దగా పడిన ఆదివాసీలు

పాడేరు.ఏప్రిల్20,ప్రభాతవార్త

ఆదివాసి జేఏసీ ప్రెస్ నోట్ సీఎం చంద్రబాబు ఎన్నికల హామీ నిలబెట్టుకోలేదు మెగా డీఎస్సీలో ఆదివాసులను దగా చేస్తారనీ ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర రద్దయిన జీవో నెంబర్ 3 ను పునరుద్దిస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు నిలబెట్టుకోలేదని, మెగా డీఎస్సీ లో ఆదివాసులను దగాసేసరని ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నోటిఫికేషన్ రద్దుచేసిఏజెన్సీ పోస్టులను స్పెషల్ నోటిఫికేషన్ ద్వారా స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ మూడుకు బదులుగా మరో జీవోను తీసుకొస్తామని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, మెగా డీఎస్సీ –2025 ద్వారా ఆదివాసి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అలాగే, చంద్రబాబు ఇచ్చిన హామీని ఆచరణలోకి తీసుకురావడానికి ఆదివాసి ఎమ్మెల్యేలు కనీస ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఇంత అన్యాయం జరుచున్న అడ్డుకోలేని ట్రైబల్ వెల్ఫర్ మినిస్టర్, ఎమ్మెల్యేలు పూర్తి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో ఇతరుల వలసలను నిరోధించడానికి 1/70 భూ బాధలయింపు నిషేధ చట్టం, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఉన్నాయని, రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా ఉద్యోగుల పేరిటా నాన్ ట్రైబల్స్ ని ఏజెన్సీ ప్రాంతంలో ఎలా చొప్పిస్తారని ప్రభుత్వానికి రామారావు దొర ప్రశ్నించారు.

## పొగాకు కొనుగోలు చేయక దగ్ధం చేసిన రైతు..





రాజవొమ్మంగి, ఏప్రిల్ 20, ప్రభాత వార్త

బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి వాణిజ్య కంపెనీ వారు తిరస్కరించడంతో కొనుగోలు కేంద్రం వద్ద పోగాకు బేలును దగ్ధం చేయడానికి రైతు నిప్పు పెట్టడం బడదనాంపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. పోగాకు అమ్మడానికి తీసుకొని వెళ్లిన కమలాకర్ అనే రైతు పోగాకు బాగోలేదని కంపెనీ వారు అనడంతో విసుగు చెందిన రైతు బేలును మంట పెట్టడంతో అక్కడ ఉన్న రైతులు మంటలను అర్పి రైతును, ఆందోళన చెందవద్దని ఓదార్చారు. మంటలను ఆర్పారు. పొగాకు కనీస ధర కిలో రూ. 155 లు నుండి రూ 85 లకు కొనుగోలు చేస్తున్నారని రైతులు అంటున్నారు.

## కొత్త ట్రాన్స్‌ఫార్మర్ పునరుద్ధరణ...!



కూనవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

కూనవరం మండలం కూనవరం గ్రామంలో లో వోల్టేజీ సమస్యల తలెత్తుతున్న నేపథ్యంలో కొత్త ట్రాన్సార్మర్ పునరుద్ధరణకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకున్నారు . కొత్తగా వచ్చిన జేఈ రాజ్ కపూర్ తన సిబ్బంది లైన్మెన్ వెంకటేశ్వర్లు, జేఎల్ఎం మల్లికార్జునరావు, ఎం ఎం ఎస్ సురేష్ సహకారంతో కొత్తగా 25 కే వి ఏ విద్యుత్ ట్రాన్సార్మర్ ఏర్పాటు చేశారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. లో వోల్టేజి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన ఆయనకు మండలంలోని ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీలేరు నదిలో ఇద్దరు యువకుల గల్లంతు

### చింతూరులో అలుముకున్న విషాదఛాయలు

### ఘటనా స్థలానికి పి ఓ -ఏ ఎస్ పి





చింతూరు ఏప్రిల్ 20 ప్రభాత వార్త.



చింతూరు మండలం కల్లేరు వద్ద సీలేరు నదిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు.ప్రమాదవ శత్తు నాగుల దిలీప్ కుమార్, సుగ్రీయ శ్రీను నీటి ప్రవాహంలో గల్లం త్తు అయ్యారు. దాంతో చింతూరు పట్టణంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఘటన స్థలాన్ని చింతూరు ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్, ఏఎస్పీ పంకజ్ కుమార్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గలంత్తు ఐన యూవకులా కోసం గలింపు చెపట్టిన ఆచూకీ లభించలేదు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, చింతూరుకు చెందిన ఆరుగురు యువకులు ఆదివారం కావడంతో సీలేరు నదికి పిక్నిక్ వెళ్లి, నదిలో స్నానం చేస్తుండగా నీటి ప్రవాహంలో మునిగిపోయారు.

## మెగా డిఎస్సీతో అభ్యర్థులకు వరం

### స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పాడేరు,ఏప్రిల్20,ప్రభాతవార్త

మెగా డిఎస్సీ తో అభ్యర్థులకు వరం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని ఇది ఎంతో శుభపరిణామం అని మంత్రి సంధ్యారాణి అన్నారు.ఎన్నో ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు సిఎం చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా బహుమతిగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు మంత్రి సంధ్యారాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు

## పేదలను ఆదుకునేందుకే వాసవి క్లబ్




నర్సీపట్నం,ఏప్రిల్ 20,ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్లు రామకృష్ణారావు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో రెండు రోజులు పర్యటనలో భాగంగా ఆదివారం నర్సీపట్నం క్లబ్లు పరిధిలో పర్యటనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వేదిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామకృష్ణారావు మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకే వాసవి క్లబ్ పని చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా స్థానిక వాసవి వనిత క్లబ్ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన రామకృష్ణారావు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పూర్ణిమకు ఘన స్వాగతం పలికారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద స్వాగతం చోర్డు ఏర్పాటు చేసి పూల వర్షం కురిపించారు. అనంతరం సుమారు కొంతమందికి సుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక గోశాలను సందర్శించి అనంతరం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంకును అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్ నిర్వహిస్తున్న పథకాలకు అపూర్వ స్పందన లభిస్తుందని అన్నారు. ఈ సంవత్సరం జరుగుతుందని, అందుకోసం సుమారు రెండు లక్షల నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ టీం వెలగా నారాయణరావు, పద్మనాభుని రాజేశ్వరి, దేవత అరుణ, వైస్ గవర్నర్ కంచర్ల రమేష్, పాడేరు శ్రీను, వనిత క్లబ్ ప్రెసిడెంట్ గ్రంధి రాధాశ్రీ, సెక్రెటర్ కె. విజయలక్ష్మి, ట్రెజర్ దాసరి దేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు.. 200 మంది రక్తదానం..



గజపతినగరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడుబీ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఆదివారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజపతినగరంలో ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కేకును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని రక్తదానం చేశారు. అలాగే ఏఎంసీ చైర్మన్ పీ.వీ.వి గోపాలరాజు, మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్ లు కూడా రక్తదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, చప్ప చంద్రశేఖర్, పెద్దింటి మోహన్, వైకుంఠం ప్రదీప్ కుమార్, జి గోవింద, గేదెల ఈశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన ఫైర్ సేఫ్టీ వారోత్సవాలు : కె రాజారావు

సాలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయని ఫైర్ ఆఫీసర్ కె రాజారావు స్థానిక విలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సిబ్బందితో కలిసి పలు స్కూల్లు, కాలేజీలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల యందు అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. అంతేకాకుండా ఈ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అగ్ని ప్రమాదాలపై ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ప్రకాష్, సీతారాం, సింహాచలం, నాగరాజు తదితర పాల్గొన్నారు.

## వేడుకగా సీబిఎన్ బర్తడే సెలబ్రేషన్స్ వేడుకలు



సాలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం తమ్ముళ్లు ఎంతో వేడుకగా నిర్వహించారు. అందులో భాగంగా మంత్రి సంధ్యారాణి అలాగే రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు భంజిదేవ్ ఆదివారం పట్టణంలో ఉన్న కన్యకా పరమేశ్వరి గుడికి వెళ్లి చంద్రబాబు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న జాతికి రహదారిపై సీబిఎన్ 75వ పుట్టినరోజున కేకు కట్ చేసి టీడీపీ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలలో రోగులకు పండ్లు ఇంకా గర్భిణీస్త్రీలకు చీరలు పంపిణీ నిర్వహించారు. టిడిపి టౌన్ ప్రెసిడెంట్ నిమ్మది చిట్టి, ఆముదాల పరమేష్,యుగంధర్, కిలారి రవి, కౌన్సిలర్లు హర్షవర్ధన్, వైదేహి, కొనిసి వరలక్ష్మి,అక్యాన రాధ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

గరివిడి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మ దిన వేడుకలు ఆదివారం గరివిడి లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో దేశీయులు కేకు కట్ చేసి చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచిపెట్టికొని ఆనందాన్ని పొందారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు మననం చేసుకున్నారు. జన్మ దిన వేడుకల్లో మాజీ ఎంపీపీ పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్ ,స్థానిక దేశం నాయకులు సీరపు శ్రీను,గొట్టిముక్కల సత్తిరాజు, తూట శ్రీను, పాకలపాటి వర్మరాజు, దుక్క రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి విపక్ష నేత బొత్సను కలిసిన నాటిక పోటీల కమిటీ ప్రతినిధులు



గరివిడి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

శాసనమండలి విపక్ష నేత,మాజీ మంత్రి బొత్స సత్యనారా యణను గరివిడి కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం స్థానిక బొత్స క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మే నెలలో గరివిడిలో నిర్వహించనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు అంశాన్ని శాసన మండలి విపక్ష నేత సత్యన్నారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. పోటీలు నిర్వహణ పై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేసి నిర్వాహకులకి శుభాకాంక్షలు తెలిపారు. నాటిక పోటీలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. మాజీ ఎంపీ బెల్లన చంద్రశేఖర్, జెడ్పీటీసీ వాకాడ శ్రీను, వైకాపా మండల అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, కమిటీ ప్రతినిధులు ఉప్పు శ్రీను, బి ఎస్.ఎన్. వర్మ,పి.కుమార్, సాగి భాస్కరరాజు,బమ్మిడి కార్తీక్ పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

కురుపాం, ఏప్రిల్20, ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు ఆదివారం నియోజకవర్గంలో గల అన్ని మండల కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ సంవత్సర జన్మదిన వేడుకలను నిర్వహించి మిఠాయిలను పంపిణీ చేశారు. కృప నియోజకవర్గ కేంద్రంలో కురుపాం మండలం టీడీపీ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరుచర్ల వీరేష్ చంద్ర దేవ్ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు మిఠాయిలు పంపిణీ చేసి అనంతరం కురుపాం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పళ్ళు బ్రెడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైగర్ డైరెక్టర్ లావణ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోల రంజిత్ కుమార్ సోషల్ మీడియా కన్వీనర్ సుఖేష్ చంద్ర పండ మాజీ ఎంపీపీ రమణమూర్తి చందక రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కురుపాంలో ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలు


కురుపాం, ఏప్రిల్20, ప్రభాతవార్త



కురుపాం రావాడ రోడ్డు కూడలి సమీపంలో ఉన్న గుడ్ సమారిటన్ లూథరన్ చర్చ్, దొనక వీధిలో ఉన్న ఇమ్మానియేల్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ డి రాజు ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలు ఆదివారంజరిగాయి. ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే దినాన చనిపోయి మూడవ దినాన మృత్యుంజయుడుగా లేచిన సందర్భంగా ఈస్టర్ పండగను క్రైస్తవ సహోదరి, సహోదరులు జరుపుకోవడం జరిగింది. క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈస్టర్ పండగ యొక్క ప్రాముఖ్యతను చర్చికి వచ్చిన సంఘస్తులకు వివరించిన పాస్టర్ రాజు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు డి.ప్రదీప్, రాజరత్నం, జయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మోసూర్లో గ్రామంలో20 సీసీ కెమెరాలు ఏర్పాటు

పాచిపెంట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మోసూరు గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో, కొంతమంది దాతల సహకారంతో ఇప్పటివరకు మోసూరు గ్రామములో 20 సీసీ కెమెరాలు పలుచోట్ల పాచిపెంట పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఎస్సై వెంకట సురేష్ తెలిపారు. ఈ మధ్యకాలంలో తరచూ మోసురు గ్రామంలో లా అండ్ ఆర్డర్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తగా ఏ విధమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకుఈ కెమెరాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ పాచిపెంట మండల పరిధిలో పాంచాలి గురువు నాయుడుపేట పాచిపెంట తదితర గ్రామాల్లో 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనేక ప్రాంతాల్లో, ప్రత్యేక కూడళ్ళ వద్ద, అదేవిధంగా పోలీసుల నిఘా అవసరమైనటువంటి ప్రదేశాల్లో, దొంగతనాలు నివారించడానికి, ఆకతాయిలు చేసే అల్లర్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు ఈ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.

## ఆర్.సి.యం చర్చ్‌లో ఘనంగా ఈస్టర్ వేడుకలు

దత్తిరాజేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోగల పెదమానాపురం ఆర్.సి.యం చర్చిలో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం ఘనంగా నిర్వహించారు చర్చి ఫాదర్ సాగర్ బాబు మాట్లాడుతూ చెడు నుండి విజయానికి గుర్తు అన్నారు పవిత్ర బైబిల్ ఏసుక్రీస్తు పునరుద్ధానానికి దారి తీసిన అనుసరించే సంఘటనలను వివరిస్తుంది విశ్వాసులకు గొప్ప శక్తివంతమైన కథనాన్ని అందిస్తుంది యూదయ అధికారులచే దైవ దూషణ రాజా ద్రోహానికి పాల్పడ్డాడని ఆరోపించిన తర్వాత యోదయ రోమన్ గవర్నర్ పొంతిపిలాత్ ఏసుకు మరణ శిక్ష విధించాడు అన్నారు అనేక మంది విశ్వాసులు వచ్చి రొట్టెల పంచుకొని బాణాసంచి వెలిగించి ఆనందం వ్యక్తం చేశారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరం కలిసి కృషి చేద్దాం



గుర్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరం కలిసి కృషి చేద్దామని వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షులుగా పదవి చేపట్టిన నేపథ్యంలో గుజ్జింగివలస గ్రామానికి చెందిన పలువురు పార్టీ నేతలు ఆదివారం తన నివాసంలో కలిసి ఎంపీపీ దంపతులను దుస్సాలులతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాకుండా లేనప్పుడు కూడా కార్యకర్తలంతా ఒకే తాటి మీద నడుచుకొని పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఎక్స్ ఎన్ పి పి అట్టాడ రామకృష్ణ, గూడెం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు రెడ్డి మురళీధర్‌రావు,ఆ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ ప్రతినిధులు రెడ్డి అప్పల నరసయ్య, అట్టాడ అప్పలరాజు,అట్టాడ లక్ష్మనాయుడు ఎక్స్ సర్పంచ్ వెంపడాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

పార్వతీపురం, ఏప్రిల్20, ప్రభాతవార్త:



చంద్రబాబు నాయుడు కోసం అవసరమైతే తన ప్రాణాన్ని కూడా త్యాగం చేస్తానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఓ పండుగల ఎమ్మెల్యే నిర్వహించారు. ముందుగా టీడీపీ క్యాంప్ కార్యాలయంలో నియోజికవర్గంలోగల కూటమి నాయకులు కార్యకర్తలు మధ్య తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి డా.నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ సీఎం చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ దేశంలో ఇంకొకరు లేరని అన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ(జయబాబు), టీడీపీ పార్వతీపురం పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు బోను దేవిచంద్రమౌళి, నియోజవర్గములో గల బలిజిపేట సీతానగరం పార్వతీపురం మండలాల టిడిపి అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్ణాంధ్ర రథసారథి చంద్రబాబు జన్మదిన వేడుకలు



గుర్ల,ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఘనంగా స్వర్ణాంధ్ర సారధి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు గుర్లలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. గుర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణ మూర్తి మాట్లాడుతూ నిరంతర కృషివలుడు స్వర్ణాంధ్ర స్వాప్నికుడు, సాధకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గేదెల అప్పలనాయుడు, వల్లూరు భాస్కర్ రావు, సుంకరి ఉపేంద్ర, సుంకరి సత్యం, విద్యార్థి సేన నాయకులు పొట్నూరు సూర్యభాయ్, సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకాంప్లెక్స్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు : ఈడి బ్రహ్మానంద రెడ్డి

గజపతినగరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులు ఎటువంటి అసౌకర్యానికి గురి కాకుండా మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపడుతున్నామని ఏ.పీ.ఎస్ ఆర్టీసీ ఈడి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. శనివారం రాత్రి గజపతినగరం ఆర్టిసికాంప్లెక్స్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కాంప్లెక్స్ లో లీజు పై నిర్మించిన కళ్యాణ మండపాన్ని కూడా పరిశీలించారు. ఈ మండపంలో అదనపు నిర్మాణాన్ని తొలగించామని ఇంజనీరింగ్ అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట ఆర్టీసీ డిఎం శ్రీనివాసరావు, డిపిడిఓ అప్పలనారాయణ, సివిల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కంట్రోలర్ ఆరికతోట జగదీష్ పాల్గొన్నారు

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మక్కువ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మక్కువ మండలం ఎ.వెంకంపేట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుల్ల వేణు గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కే క్ కటింగ్ ను చేశారు. అలాగే సంబర గ్రామంలో అరుకు పార్లమెంటరీ కమిటీ అధికార ప్రతినిధి అఖ్యాన వెంకట తిరుపతిరావు కేక్ కటింగ్ చేసి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు అందించి వృద్ధులకు పళ్ళు, స్వీట్లు పంచారు. మండలంలో గల 21 గ్రామ పంచాయతీల తెలుగు దేశం పార్టీ నాయకులు,సర్పంచ్ లు, ఏం.పి.టి.సి.లు నీటి సంఘాల చైర్మన్లు, టి.సి.మెంబర్లు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

## బొద్దాం రోడ్డుకు మరమ్మతులు

వేపాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



విశాఖ- అరకు జాతీయ రహదారిలో బొద్దాం గ్రామం వద్ద అసంపూర్తిగా వదిలేసిన గుంతలకు మరమ్మత్తు పనులు పూర్తి చేశారు. అసంపూర్తి మరమ్మతులతో వాహన చోధకులకు ఇక్కట్లు అన్న శీర్షికన ఈనెల 17న వార్తలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఆ మేరకు పనులు పూర్తి చేయడంతో వాహనాల రాకపోకలకు అనుకూలంగా ఉందని స్థానికులు, వాహన చోదకులు హర్షం వ్యక్తం చేశారు



## దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

నెల్లిమర్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

దార్శనికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఎపి మార్కెఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. దూరదృష్టితో పాలన సాగించగల సమర్థవంతమైన నాయకుడు. చంద్రబాబునాయుడు అని ఆయన కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ తో పాటు పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, పార్టీ నాయకులు గేదెల రాజారావు, బొంతు వెంకటరమణ, కోటపాటి తిరుపతిరావు, తాడ్డి -సత్యనారాయణ, పోతల రాజప్పన్న, అవనాపు సత్య నారాయణ, రెడ్డి వేణు, బయిరెడ్డికళ్యాణ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం దేవస్థానం వద్ద టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. కింతాడ కళావతి,తాడ్డి రమ్యమందాకిని, పొడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో అత్యంత వైభవంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

చీపురుపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గం కేంద్ర స్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు తన్నానా, రామచంద్రుడు వెన్నె సన్యాసినాయుడు తాడి సన్యాసి నాయుడు పైలా బలరాం కే త్రిమూర్తులు రాజు గద్దె బాబురావు గద్దె అనురాగ్ రెడ్డి గోవింద నాయుడు కోట్ల మోతిలాల్ నాయుడు తిరుమలరాజు కిరణ్ గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన సిబిఎన్ జన్మదిన వేడుకలు



వేపాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన వేపాడలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడుగొంప వెంకటరావు, నియోజక వర్గం టిడిపి మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, రాష్ట్ర ఎస్సీ కమిటీ సభ్యురాలు దాసరి లక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డైవ్ నిర్వహించిన ఎల్.కోట పోలీసులు

లక్కవరపుకోట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని హాస్టల్ జంక్షన్ వద్ద ఎల్ కోట ఎస్ఐసిఎచ్ నవీన్ పడాల్ ఆధ్వర్యంలో ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. విశాఖ అరకు ప్రదాన రహదారి గుండా ప్రయాణించే పలు వాహనాలను ఆపి తనిఖీలు నిర్వ హించడంతో పాటు వాహనం నడిపే వారిని బ్రీత్ అనలైజర్ పరికరం ద్వారా ఆల్చహాల్ టెస్ట్ నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో తనిఖీలు నిర్వహించామని మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఎచ్‌సి పాపారావు హోమ్ గార్డ్ ప్రసాద్ పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## జిల్లా కేంద్రంలో ఘనంగా సీఎం బాబు పుట్టినరోజు వేడుకలు

విజయనగరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి



ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఉదయం శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెలలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ నాయకులు సిటీ స్టాండ్ వద్ద వినాయక కోవెలలో పూజలు నిర్వహించారు. ముస్లిం నాయకులు హజరత్ ఖాదర్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రదానాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా విజయనగరం పార్టీ కార్యాలయం బంగ్లాలో కేక్ కట్ చేశారు. విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుతో పాటు పార్టీ నాయకులు ఐవిపి రాజు, ప్రసాదుల ప్రసాద్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. విజయనగరం సంగీత కళాశాలలో సంగీత పరికరాలు పాడైపోయిన నేపథ్యంలో పార్టీ నేతలు సుమారు రూ.2,53,000ల విరాళం మంత్రి కొండపల్లి చేతుల మీదుగా కళాశాల సిబ్బందికి అప్పగించారు.

## బొబ్బిలిలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా



బొబ్బిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం విశేష పూజలు నిర్వహించి అధినాయకుడు మరింత ఆరోగ్యంగా ఉండి రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయాలని పార్టీ శ్రేణులంతా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమ్మవారు గుడికెళ్లి విశేష పూజలు చేసి అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో ఆయనే స్వయంగా అన్నదానం చేశారు. మహిళా కార్యకర్తలు పట్టణ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు రాంబరికి శరత్. తదితర నాయకులు పాల్గొన్నారు.

## గోవుల మరణాలపై చర్చకు పిలిచి హౌస్ అరెస్ట్ చెయ్యడం సిగ్గుచేటు

### రాష్ట్ర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, కమిటీ సభ్యులు, విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్



బొబ్బిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

గో మరణాలపై చర్చకు పిలిచి హౌస్ అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఎసి కమిటీ సభ్యులు విజయనగరం మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లం చంద్రశేఖర్ అన్నారు. బెల్లం చంద్రశేఖర్ పిఎసి సభ్యులు ఆయన సంద ర్భాన్ని పురస్కరించుకొని చీపురుపల్లి నాయకులు ఆదివారం బెల్లం నివాసం వద్ద ఆయనను దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ నిజాలను అంగీకరించే ధైర్యం కూటమి ప్రభుత్వానికి లేదు అని అన్నారు. బహిరంగ చర్చ నిర్వహించే తీరు ఇదేనా? అనే ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరుమలకు సంబంధించిన సున్నితమైన అంశం కాబట్టి బాధ్యతతో వ్యవహరించాల్సిందిపోయి చంద్రబాబు సహా టీడీపీ నాయకులు రాజకీయ విమర్శలు చేయడం హిందూ సమాజాన్ని తీవ్రంగా అవమానించడమే అన్నా ఆయన అన్నారు.

## ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

రామభద్రపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి రామభద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండలం రామభద్రపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుక రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. టిడిపి మండలం అధ్యక్షులు కర్ణం విజయ భాస్కర్ రావు కేక్ కట్ చేసి పంచారు. సర్పంచ్ రవ్వ ఈశ్వర్ రావు ఎంపిటిసి ప్రతినిధి చిన్న రావు నాగేశ్వర్ రావు వెంకటి, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిజిపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



బలిజిపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

బలిజిపేట మండలంలో మండల కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు జరిగాయి స్థానిక పార్టీ కార్యాలయంలో బోనాల పార్వతిపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనాల విజయచంద్ర ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి స్వీట్లు పంచారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంకి వేణు నాయుడు, బిసి సెల్ అధ్యక్షులు బురాడ రవికుమార్, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.


## సామాజిక సేవలో జరజాపుపేట యువకులు ఆదర్శం : ఎంఎల్ సి డాక్టర్ సురేష్ బాబు

### స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఎంఎల్సి సురేష్ బాబు -ఉమాశంకర్ కుటుంబానికి రూ.లక్ష వితరణ

నెల్లిమర్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో జరజాపుపేట యువకులు ఆదర్శనీయమని ఎంఎల్సి డా.పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌రీబు) అన్నారు. నగర పంచాయితీ పరిదిలోని జరజావుపేటకు చెందిన సాధన యువజన సంఘం ఉపాధ్యక్షుడు నల్లి ఉమాశంకర్ స్మారకార్థం ఆ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం ఆ గ్రామంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎంఎల్సి డాక్టర్ సురేష్ బాబు లాంచనంగా ప్రారంబోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా జరజావుపేట కీర్తి ప్రతిష్ఠలు పెరిగాయని అన్నారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, సాదన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గా ప్రసాద్ మిమ్స్ వైద్య కళాశాల హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు, డైట్ లెక్చరర్ మాత రామకృష్ణ, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, సాధన యువజన సంఘం సభ్యులు, ఉమా శంకర్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు



## ఈదురు గాలులు బీభత్సం

మక్కువ ఏప్రిల్ 20 ప్రభాతవార్త


మండలంలోని ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు సంబర, మార్కొండ పుట్టి, నంద పలు పంచాయతీలలో అరటి పంట దెబ్బతింది. చేతికొచ్చిన పంట ఈదురు గాలుల వలన నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో చెముడు వెళ్లే రహదారిలో కొబ్బరి చెట్టు విరిగి విద్యుత్ వైర్ల మీద పడడంతో విద్యుత్ వైర్లు తెగి కింద పడ్డాయి. విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే స్పందించడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా విద్యుత్ వైర్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టారు.

## తెలంగాణ డీఎస్సీలో సత్తా చాటిన బాడాం.. విద్యార్థినికి పాలకొల్లులో ఘనసన్మానం

మెరకముడిదాం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



మెరక ముడిదాం మండలం కొండలావేరు పంచాయితీ మధురా గ్రామమైన బాడాంకు చెందిన యువతి తెలంగాణ డీఎస్సీ ఫలితాల్లో రెండు కేటగిరీల్లో మొదటి ర్యాంకు సాధించి సత్తాచాటిన రెడ్డి మహాలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పాలకొల్లులో ఘనంగా సన్మానించారు. రెడ్డి మహాలక్ష్మి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో పుట్టి ఎన్నో ఒడిదడుగులు ఎదుర్కొని తెలంగాణ డీఎస్సీలో ఆంధ్ర విద్యార్థి నైనా సత్తా చాటినందుకుగాను ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.



## ఎస్సి వర్గీకరణ పట్ల మాదిగల ఆనందోత్సవం

### అంబేడ్కర్, చంద్రబాబు, కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం

నెల్లిమర్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఎస్సి వర్గీకరణ అమలులోనికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని జరజాపుపేట గ్రామంలో ఎంఆర్పిఎస్ సంఘం నాయకుడు మాత త్రినాద్ ఆద్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగల చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఎస్సి (మాదిగ) వర్గం నాయకులు, పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్థానికులు, మహిళలు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ అమలు చేయడం ఎస్సి లోని అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని అన్నారు. ఇందుకు కృషి చేసిన మందా కృష్ణ మాదిగ,అమలుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులకు రుణపడి ఉంటామని వారు అన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ మండప ప్రతిష్ట



### ఎల్లమ్మను దర్శించుకున్న విప్ బెందాళం అశోక్

కవిటి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండలం రామయ్యపుట్టుగ పుటియదల పచ్చని పొలాల మధ్య కొలువైన ఎల్లమ్మ దేవాలయం వద్ద మండప ప్రతిష్ట కార్యక్రమం చేపట్టడం జరిగింది. విప్ బెందాళం అశోక్ పాల్గొని తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అలాగే ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయతో పాటు కళింగ కార్పోరేషన్ డైరెక్టర్‌లు లోళ్ల రాజేష్, బార్ల చిన్నబాబు పాల్గొనడం జరిగింది. ఈ మేరకు ఆది వారం ఎల్లమ్మతల్లి మండపం ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా 5000 మందికి పైగా అన్నసం తర్పణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వేలాది మంది భక్తులు తల్లి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బాహుదా ఇసుక దొంగల భరతం పడతా

### చుక్క నీరు లేకుండా మున్సిపాలిటీని చేస్తారా,, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మున్సిపాలిటీ ఏర్పడి 40 ఏళ్లు అవుతున్నా ఇంకా పూర్తిస్థాయిలో తాగునీరు అందించలేకపోతున్నారు. బాహుదానదిలో ఇసుక తరలించడం వల్ల చుక్క నీరు లేకుండా మున్సిపాలిటీని నిర్వీర్యం చేశారని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆయన ఇచ్ఛాపురంలో పర్యటించారు. 11వ వార్డులో 5లక్షల రూపాయల ఎంపీ ల్యాడ్ నిధులతో చేపట్ట నున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ల జయదేవ్ వివాహ వేడుకకు హాజరై దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఆర్‌జె ఫంక్షన్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సాగు, తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. 40ఏళ్లుగా మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ఉద్దానం ప్రాజెక్టు ద్వారా మున్సిపాలిటీకితాగునీరు ఇవ్వాలని ఆదేశించారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్రానికి ముఖ ద్వారం లాంటి ఇచ్ఛాపురం రూపురేఖలు మారుస్తానని, అధికారులు సహకరిస్తే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రైతులకు సీజన్‌లో సాగునీరు అందివ్వాలని ఆదేశించారు. బాహుదానది నుంచి ఇసుక ఎక్కడి తరలి వెళ్తుందని అన్నారు. గత ప్రభుత్వం 700 కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని గ్రామాలకు తాగునీరు అందించారని ప్రశ్నించారు. 375 గ్రామాలకు గాను పది గ్రామాలకు మాత్రమే నీరు అందుతుందని చెప్పారు. 23 వార్డుల ప్రజలు తాగునీరు లేక అల్లాడిపోతున్నారని అన్నారు. నీరు అందివ్వలేని ప్రాజెక్టులు ఎందుకని ప్రశ్నించారు. మున్సిపాలిటీపై ప్రత్యేక శ్రద్ధ చూపి మార్పు తీసుకు వస్తామని అన్నారు. మార్కెట్‌లు, చెరువులు అభివృద్ధి చేయాలని సుందరీకరణ పనులు చేపట్టాలని, లైటింగ్ మార్చాలని చెప్పారు. ఏఐబి ప్రాజెక్టులో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను ఒక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి చేయాలని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాద్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయండి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర, పౌర విమాన యాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు జనసేన నాయకులు దాసరి రాజు వినతిపత్రం అందజేశారు. ఆయన ఆదివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా బెల్లుపడలో జరుగుతున్న శ్రీరామతారక మహామంత్ర సహిత పంచకుండాత్మక యజ్ఞంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం యజ్ఞ కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు కేంద్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకు వచ్చారు. బాహుదానది వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రధాన రహదారులు, రవాణా మార్గం కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చాలని, కొత్త పైపులైన్‌ల ద్వారా రోజువారి తాగునీరు సరఫరా చేయాలని చెప్పారు. బస్టాండ్‌లో ఉన్న తహశీల్దార్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఊరు చివరకు తీసుకు వెళ్లి, జంక్షన్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని, మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు వికెపేట కొళిగాం రోడ్డు వెడల్పు చేయాలని, పురుషోత్తం ముచ్చింద్ర, లొద్దపుట్టి, అరకభద్ర బిటి రోడ్డు నిర్మించాలని, ఈదుపురం, బూర్జపాడు బీటీరోడ్డు అభివృద్ధి చేయాలని చెప్పారు. పల్లె పుష్కరిణి కార్యక్రమంలో భాగంగా సన్యాసిపుట్టుగ ఎర్రచెరువును అభివృద్ధి చేయాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్‌సండే ప్రార్ధనలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



యేసుక్రీస్తు పునరుత్థానం ఈస్టర్ సండే ప్రార్ధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో ఫాస్టర్ జాన్సన్ ఈస్టర్ సండే ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రతి విజయ కుమార్, సెక్రటరీ ఎంవిఎస్ఎస్‌మూర్తి, ట్రెజరర్ వజ్రపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా ఆఫర్లు

గార, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్‌లో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. ఇప్పటి నుంచి అక్షయ తృతీయ వరకు వినియోగదారులు వజ్రాభరణాలపై క్యారెట్‌కు రూ.20వేలు తగ్గింపు పొందవచ్చు అన్నారు. అక్షయ తృతీయ కొత్త ఆరంభాలకు ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభసూచకమైన రోజులుగా పరిగణించబడుతుందన్నారు.

## రైతు సంక్షేమమే తెలుగుదేశం లక్ష్యం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

కంచిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



నిరుపేద రైతుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. ఆదివారం కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీలో స్మామ్ పథకం రాయితీపై కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట మండలాల్లో గల వ్యక్తిగత రైతులకు ఇచ్ఛాపురం 55, కవిటి 52, సోంపేట 68, కంచిలి 61 మొత్తం 236 మంది రైతులకు లక్షల వ్యవసాయ యాంత్రీకరణ ఉపకరణాలు పంపిణీ చేస్తూ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో రైతులు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పక్షపాతంగా పార్టీ ఉంటుందని రైతుల శ్రేయస్సు ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో రైతులకు పట్టించుకోకుండా వదిలేసిందని దీంతో ఐదు సంవత్సరాలు రైతులు ఎంతో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు, స్థానిక అధికారులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కోటబొమ్మాళిలో ఘనంగా ముఖ్యమంత్రి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక ఎన్టీఆర్ భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అభిమానులకు, నాయకులకు స్వీట్స్,పండ్లు పంచిపెట్టారు. అంతకు ముందు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక శ్రీకోటమ్మతల్లి ఆలయంలో లముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరున ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తర్ర రామకృష్ణ, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, కర్రి అప్పారావు, పూజారి శైలజ, బెండి అన్నపూర్ణ, హనుమంతు అప్పలరాజు, నంబాళ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నూర్పు యంత్రం షార్ట్ సర్క్యూట్.. ట్రాక్టర్, వరికుప్ప దగ్ధం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ సాలిపేట గ్రామంలో ఆదివారం వరి నూర్పుయంత్రం ఇంజన్‌లో షార్ట్ సర్క్యూట్ కావడంతో నూర్పిడి సమయంలో ఇంజన్‌తో పాటు సమీపంలో ఉన్న వరిచేనుకుప్పలు దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మార్పు భూషణరావుకు చెందిన ఎకరా 30 సెంట్లు విస్తీర్ణంలో గల వరిచేను కోత కోసి కుప్ప పెట్టి ఆదివారం నూర్పుకు సన్నద్ధమయ్యారు. అయితే నూర్పు ప్రారంభించిన కొద్ది సమయంలోనే నూర్పు యంత్రం నుంచి మంటలు చెలరేగడంతో హతాసుతులైన బాధితులు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో మండలం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన బల్లి అప్పలరాజుకు చెందిన ట్రాక్టర్‌తో పాటు నూర్పిడి యంత్రం, వరిచేను, పక్కన్న ఆవాల బారికివాడుకు చెందిన గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి. అయితే గ్రామస్తుల సమాచారం మేరకు స్థానిక అగ్నిమాపక శకటం సంఘటన స్థలానికి చేరుకుంది. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, సుమారు 5లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగిందని సంబంధిత అధికారులు అంచనాలు వేశారు.

## సవరపేటలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



### చంద్రబాబు పేరిట ప్రత్యేక పూజలు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని సవరపేటలో తెలుగుదేశం తమ్ముళ్లు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రబాబు పేరిట శ్రీశుభప్రద వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు అధ్యక్షతన కేక్ కట్ చేసి పరస్పరం పంచుకుని సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. మాజీ ఎంపీపీ సిహెచ్ ధర్మార్జునరెడ్డి, కర్రి విష్ణుమూర్తి, రెడ్డి అప్పన్న, బాడాన రమణమ్మ, పంగ అసిరినాయుడు, మోడీ రామచంద్రరావు, పొన్నాన కామేశ్వరరావు, తంగి రమణమూర్తి, అల్లు రమేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విప్ అశోక్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు

కవిటి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మండలం రామయ్యపుట్టుగ తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు విప్ అశోక్ క్యాంపు కార్యాలయంకు చేరుకుని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు విప్ అశోక్ మాట్లాడుతూ ఇటువంటి జన్మదిన వేడుకలు మరి ఇంకెన్నో జరుపుకోవాలని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, మణిచంద్రప్రకాష్, సంతోష్‌కుమార్ పట్నాయక్, బెందాళం తిరుమల, రంగారావు, తెప్పల మోహనరావు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న పూడి సత్యనారాయణకు ఘన సత్కారం



కవిటి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఉభయ తెలుగు రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్ట్‌గా ఉగాది పురస్కారం అందుకున్న పాత్రికేయులు పూడి సత్యనారాయణకు మండలంలోని స్వచ్ఛంద సంస్థలు, యువత ఆధ్వర్యంలో కవిటి ఉషోదయ యువజన సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంజీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ప్రాధాన్యత వివరించారు. అవార్డు అందుకున్న పూడి సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాండవ రామారావు, పాండవ చంద్రశేఖర్, పొల్లాయి లక్ష్మణమూర్తి, బందరు కాళిదాసు, బెందాళం తిరుమల, పిరియా మనోజ్, మండలంలోని స్వచ్ఛంద సంస్థ సభ్యులు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

కంచిలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మార్కెట్ యార్డులో కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ దాసరి రాజు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం భారతదేశంలో ప్రజల స్థానంలో నిలవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండాలని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్రం మిగతా రాష్ట్రంలో కన్నా వెనుకబడి పోయిందని ఆ సమయంలో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నారా చంద్రబాబునాయుడు అమరావతి రాజధానిగా ఎంచుకుని అభివృద్ధి చేశారని అన్నారు. గాని గత ప్రభుత్వం మూడు రాజధానులంటూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చేయక విస్మరించారని, దీంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టి అమరావతి నిర్మిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తల్లుల పిల్లలకు ఐపివి వ్యాక్సిన్

జలుమూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

జలుమూరు పిహెచ్‌సి పరిధిలో అడిషనల్ డిఎంహెచ్‌ఓ తాడాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ ప్రసన్నలక్ష్మి పర్యవేక్షణలో శనివారం ఐపివి వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. ఈ పీహెచ్‌సి పరిధిలో ఉన్న 54 గ్రామాల్లో ఉన్న తల్లుల పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ చిన్నరాజులు, ఎఎన్ఎంలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలలో పోషణ పక్షోత్సవ కార్యక్రమం

జలుమూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



శ్రీముఖలింగం అంగన్వాడీ సెంటర్‌లలో పోషణ పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ బాలింతలు తీసుకోవల్సిన జాగ్రత్తలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడం తగు జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు చంద్రకళ, మాలతీదేవి, భవాని పాల్గొన్నారు.



## ఫైర్ క్రాకర్స్ గొడౌన్ తనిఖీ

జలుమూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

జలుమూరు మండలం హరికృష్ణంపేటలోని శ్రీవిజయలక్ష్మి ట్రేడర్స్ ఫైర్‌క్రాకర్స్ గొడౌన్స్‌ను తహశీల్దార్ జె.రామారావు ఎస్సై అశోక్‌బాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి.ఆర్.రెడ్డి, పి.కిరణ్, ఎంఆర్ఐలు తనిఖీ చేయడం జరిగింది.

## గొప్ప పాలనాదక్షుడు చంద్రబాబునాయుడు

### ఘనంగా సీఎం చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు



వీరఘట్టం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

గొప్ప ప్రజాపాలనాదక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పాలకొండ నియోజకవర్గం టీడీపీ మాజీ అధ్యక్షులు తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ అధ్యక్షతన ఆదివారం పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాండురంగ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో వెనుకడుగు వేయని పోరాట పటిమతో, సాధించే వరకు విరాం ప్రకటించని కార్యదక్షతతో, కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో కొనసాగుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన రాజకీయ చతురత, పరిపాలనా దక్షత, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనకు ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయని పేర్కొన్నారు. ముందుగా శ్రీకోటదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పార్టీ శ్రేణులంతా తరలి వెళ్లి రోగులకు పండ్లు, బ్రెడ్‌లను అందజేశారు. అందరూ ఎంతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ కేక్‌ను కట్ చేసి తమ నాయకునిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, తూముల రమేష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌కుమార్, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## మండంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



మెళియాపుట్టి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు మెళియాపుట్టి మండలం హెడ్‌క్వార్టర్‌లో గల మూడు కూడలి జంక్షన్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ మరియు మాజీ ఎంపీపీ సలాన మోహనరావు ఆధ్వర్యంలో మండలంలో గల ప్రతి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ అభిమానులు,నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించి కేక్ కట్ చేయడం జరిగింది.

## ఈ నెల 22న మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా పర్యటన

శ్రీకాకుళం, ఏప్రిల్ 20 : ప్రభాత వార్త ప్రతినిధి :

మంత్రి నిమ్మల రామానాయుడు ఈనెల 22వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఆయన జిల్లాలోని ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులను సందర్శించి, వాటి పురోగతిని సమీక్షిస్తారు. అలాగే, సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి, ప్రాజెక్టుల అమలులో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారు. ఆయన 22వ తేదీ రాజమండ్రి నుండి శ్రీకాకుళం చేరుకుని, వంశధార ఎడమ కాలువ (%హదీజ%) తో పాటు హిరమండలం రిజర్వాయర్ పనులను తనిఖీ చేస్తారు. అనంతరం, జిల్లా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత, విజయనగరానికి వెళతారు.

## ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



ఆముదాలవలస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి విజన్ ఉన్న నాయకుడని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు టీడీపీ నాయకులతో కలిసి కేక్‌ను కట్ చేశారు. అనంతరం మాజీ చైర్‌పర్సన్ గీత మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతరం పేదల కోసం పని చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అన్నారు. 75 సంవత్సరంలో కూడా చిరునవ్వుతో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో ముందు ఉంటారని అన్నారు. ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, కూన సత్యనారాయణ, సంపదరావు మురళీధర్, బోర గోవిందరావు, రెడ్డి గౌరీ, అన్నెపు భాస్కరరావు, బోనెల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తీర్ధం పుచ్చుకున్న తృప్తి రిసార్ట్ అధినేత

రాజాం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



రాజాం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, తృప్తి రిసార్ట్ అధినేత పివిజి కృష్ణంరాజు (మురళి మాస్టారు) భారతీయ జనతాపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ సారధ్యంలో ఇటీవల రాజమండ్రి భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంటరీ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎమ్మెల్సీ సోము వీర్రాజు సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన బిజెపిలో చేరిన విషయం తెలియడంతో అభిమానులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఛలో లుంబూరు బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



సీతంపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఛలో లుంబూరు బహిరంగ సభ ప్రచార పోస్టర్‌ను ఏపీ తూర్పు కాపు కార్పోరేషన్ డైరెక్టర్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు, జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులు గర్భాన సత్తిబాబు ఆదివారం సీతంపేటలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 23న లుంబూరులో జరగబోయే జనసేన పార్టీ బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు మండంగి విశ్వనాధం, ఉపాధ్యక్షులు సవర ప్రసాదరావు, శ్రీకాంత్, నరేష్, కోటి, సురేష్, రవికుమార్, తిరుమల, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## బీటీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

సంతకవిటి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



సంతకవిటి మండలంలోని బిల్లాని జంక్షన్ నుంచి తలతంపర గ్రామం వరకు 1.05 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తూర్పుకాపు చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు చేతుల మీదుగా ఆదివారం శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామాలకు రోడ్లు వేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకు పనులు చేస్తుందని ఆయన చెప్పడం జరిగింది. ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చెప్పడం జరిగింది. ఆ గ్రామానికి బీటీ రోడ్డు అవడంతో గ్రామస్తులంతా ఎమ్మెల్యేకు, అప్పలనాయుడుకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం సీఎం నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సంత గేట్ మండల నాయకులు కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. కోళ్ల అప్పలనాయుడు మండల అధ్యక్షుడు గట్టు భాను బొద్దురు ఎంపీటీసీ వల్లూరు గణేష్ , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పంట పొలాల్లో అక్రమంగా విద్యుత్ స్తంభాలు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మండలంలో లక్కివలసకు చెందిన శంకర మహేష్ అనే వ్యాపారి టెక్కలి మండలం నాయుడుపేటలో ఇటీవల రొయ్యల చెరువులను కొనుగోలు చేశారు. ఈ రొయ్యల చెరువులకు విద్యుత్ కనెక్షన్ కోసం వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలను కొంత వరకు దౌర్జన్యంగా వేశారు. ఈ విషయం తెలియడంతో నౌపడ, సీతానగరంనకు చెందిన పలువురు రైతులు సదరు వ్యాపారిని అడిగారు. కనీసం చెప్పకుండా మా వ్యవసాయ పొలాల్లో ఏ విధంగా విద్యుత్ స్తంభాలు వేశారని రైతులు విశ్వ గురుశర్మ, వాడరేవు గణపతి, కూర్మనాయకులు, బి.అప్పారావు, చిన్నబాబు తదితరులు సదరు వ్యాపారిని నిలదీశారు. మీ పంట పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలు తీసి వేసి ప్రభుత్వ భూమి మీదుగా విద్యుత్ స్తంభాలు వేయిస్తానని రైతులకు ఆ వ్యాపారి నమ్మబలికారు. ఆ వ్యాపారి మాటలు నమ్మి రైతులు వెనుతిరిగారు. రైతుల పంట పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను తీయకపోగా రాత్రి వేళ విద్యుత్ శాఖ సిబ్బందితో పని చేయించి హైటెన్షన్ విద్యుత్ వైర్లుతో కనెక్షన్‌ను రొయ్యల చెరువుకు ఇచ్చారు. అక్కడికి రెండు రోజులు అయిన తర్వాత వెళ్లి చూడగా విద్యుత్ స్తంభాలకు విద్యుత్ కనెక్షన్ కూడా ఇవ్వడంతో రైతులు షాక్ అయ్యారు. ఇదేంటని సదరు వ్యాపారి శంకరమహేష్‌ను రైతులు ప్రశ్నించగా మీకు ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ నాకు ఏమీ కాదంటూ సదరు వ్యాపారి బెదిరిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు వేసి హైటెన్షన్ వైర్లు వల్ల ఉప్పు గాలులకు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు నిలదీసిన సదరు వ్యాపారి దురుసుగా ప్రవర్తించడంతో రైతులు ఉసురుమంటూ వెనుతిరిగారు. దీంతో శనివారం ఆందోళన చేపట్టి రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్‌కు, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై న్యాయం జరగకపోతే కోర్టులో పోరాడుతామని రైతులు అంటున్నారు.

# మనకూ ఉన్నారు 'ఏఐ చెఫ్'లు

ఉదయం లేచింది మొదలు వంట వద్దకు వెళ్లడం ప్రతి ఇల్లాలికి సాధారణ విషయమే. ఏమేం ఉన్నాయి. ఏం చేయాలి అని ఆలోచిస్తుంటాం. వేపుడుతోపాటు పప్పు లేదా చారు చేయాలా అని ఆలోచిస్తాం. అయినా కూడా ఎప్పుడైనా ఈ రెండేనా అనేస్తారు. ఇంట్లో వాళ్లు. పోనీ కొత్తగా ఏమైనా చేయొచ్చా అని యూట్యూబ్ చేస్తే కొన్ని పదార్థాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. ఓ వైపు పిల్లల అవసరాలు చూస్తూ, మరోవైపు ఆఫీసుకు తయారవుతూ హడావుడి పడే బిజీ మహిళలకేమే అంత సమయం ఉండదు. దాంతో ఏదో ఒకటి చేసి వెళ్లిపోతుంటారు. ఇక కొందమందికి వంటకాల్లో ప్రయోగాలు చేయడం ఇష్టం. వంట్లో కొత్త కొత్తరుచుల్ని కోరుకునే వారూ ఉంటారు. ఇలాంటి వారందరి జిహ్వాచాప్యాన్ని తీర్చేందుకే ఏఐ అనుక్షణం మన వెంట ఉండే పర్సనల్ షెఫ్‌గా మారిపోయింది. కోరుకున్న రుచుల్ని కొంగొత్తగా పరిచయమూ చేస్తోంది. ఇప్పటికే వంటల పైన బోలేడన్ని యూట్యూబ్ ఛానళ్లు వెబ్‌సైట్లూ ఉన్నాయి. గూగుల్‌లోకి వెళ్లి ఓ వంటను టైప్ చేశామనుకోండి. సెకన్ల తేడాలో అది మన కళ్లముందుకు వచ్చేస్తుంది. మరి దానికీ దీనికి తేడా ఏముందనుకోవచ్చు. కానీ ఉంది. గూగుల్‌లో కోరుకున్న వంటకంతో పాటు సిద్ధం చేసుకోవాల్సిన పదార్థాల జాబితా కనిపిస్తుంది. అవన్నీ రెడీ చేసుకుని వండేసరికి చాలా సమయం పట్టడం ఖాయం కాబట్టి ఎక్కువ మంది ఆ ఆలోచనను పక్కన పెట్టేసి అందుబాటులో ఉన్న పదార్థాలతోనే వచ్చినట్లు వండేస్తారు. అలా కాకుండా ఉన్న కూరలూ, పప్పులూ మసాలా దినుసులతోనే కాస్త వెరైటీగా ఏదయినా చేస్తే ఇంట్లో వాళ్లు 'వావ్, సూపర్, యమ్మీ' అంటూ లొట్టలేసుకుంటూ తింటారు కదా. ఏఐ షేఫ్‌ల సాయంతో అలాంటి ప్రయోగాలెన్నో చేయ చేయొచ్చు. అంటే మన అవసరాలూ, ఆరోగ్యం, తీసుకోవాలనుకునే పోషకాలూ, ఇష్టాలు, సందర్భాలూ, అందుబాటులో ఉండే పదార్థాలూ, ఇలా ప్రతిదాన్నీ దృష్టిలో పెట్టుకుని మరీ వంటకాలనూ సూచిస్తారు ఏఐ షెఫ్‌లు. ఎలా వాడుకోవచ్చంటే.. వంటింట్లో ఉన్న పదార్థాలతో ఏదో ఒకటి చేయడం వంట వచ్చిన వాళ్లకు చిటికెలో పని. అయినా కూడా కొత్తగా



చేయాలనుకున్నప్పుడు ఏఐ షెఫ్‌లను ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు ఇంట్లో ఓట్స్, పెసర పప్పు ఉన్నాయి. ఆ రెండింటితో పొంగల్ కాక కొత్తగా ఏం చేయొచ్చని ఓసారి ఏఐ షెఫ్‌ను అడిగి చూడండి. పాన్ కేక్, రోటీ, దోష వంటి ఆప్షన్లను ఇస్తూనే ఎలా చేయాలో కూడా చెప్పేస్తుంది. అదనంగా పోషక విలువలూ అడిగారనుకోండి. అవీ స్కీన్ మీద ప్రత్యక్ష మవుతాయి. మధుమేహం, అధికరక్తపోటు వంటి సమస్యలున్నా ఆ వివరాలను తెలియజేస్తూ వంట కాలను అడగొచ్చు.

అంతేందుకు వీగన్, కీట, జపనీస్, చైనీస్ ప్రొటీన్ వంటకాలను అడగొచ్చు. అంతెందుకు వీగన్, కీటో, జపనీస్ చైనీస్ ప్రొటన్ వంటకాలు.. ఇలా కోరుకున్న దాన్ని ఇట్టే తెలుసుకోవచ్చు. సూటిగా చెప్పాలంటే .. మన ఇంట్లో వాళ్లతో మాట్లాడు తున్నట్లుగానే 'ఈ రోజు డిన్నర్‌కి ఏం వండితే బాగుంటుందీ' 'చక్కెర వాడకుండా స్వీట్లు ఏమైనా చేయొచ్చా'.. ఇలా ప్రతి ఆలోచననూ ఏఐ షెఫ్‌తో పంచుకోవచ్చు. ఆ వంటకాలను స్కాన్ చేసి పెట్టుకునే సదుపాయం కూడా ఉంటుంది. అంటే మనకంటే సొంతంగా ఓ వంటల పుస్తకాన్నే రెడీ చేసుకోవచ్చు అన్నమాట. కాబట్టి 'మై షెఫ్ ఏఐ' 'షెఫ్ జీపీటీ', ఏఐ షెఫ్ రెసిపీ జనరేటర్, 'స్మార్ట్ లాగిన్ అయి చూడండి.. మన వెంట ఓ పర్సనల్ షెఫ్ ఉన్నట్టే! ఆలస్యమెందుకు ట్రై చేయండి మరి!

ఇప్పుడంతా స్మార్ట్ యుగం. హార్డ్‌వర్కర్ అన్న పేరుకన్నా స్మార్ట్ వర్కర్ అన్న పదానికే ఇప్పుడు క్రేజ్ ఉంది. తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తిని ఇవ్వడం అన్నది ఇటు పనిచేసేవారికీ హాయిగొలిపే అంశమే. మీరూ స్మార్ట్ వర్కర్‌టీ మారి పోవాలనుకుంటే రోజును ప్రారంభించబోయే ముందే ఆ రోజు ఏం చేయాలి అన్నదాని మీద అవగాహన ఉండాలి. స్టాండప్ కాల్స్, రివ్యూ, క్లయింట్ మీటింగ్, ఇంటర్నల్‌డిస్కషన్స్.. ఇలాంటివన్నీ ఎప్పుడెప్పుడు ఉంటాయి అన్నది ఒకసారి అవలోకించుకుంటే మంచిది.

# చర్మకాంతికి..



కాంతులీనే చర్మం కావాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందుకోసం మార్కెట్లో దొరికే క్రీమ్‌లు, ఫేస్ ప్యాక్‌లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఇవి కొన్నిసార్లు చర్మానికి హాని కలిగిస్తుంటాయి. అలాకాకుండా మన ఇంట్లో దొరికే వస్తువులతో నిగనిగలాడే చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు.

హెర్బల్ ఫేస్ ప్యాక్‌లు ఒక బౌల్‌లో ఒక చెంచా శనగపిండి, ఒకచెంచా పెరుగు, అరచెంచా తేనే వేసి బాగా కలిపి ఒక చెంచా పెరుగు, అరచెంచా తేనె వేసి బాగా ముఖానికి , మెడకి రాసుకోవాలి. ముని వెళ్లతో మృదువుగా మర్దన చేయాలి. పావు గంట తరవాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. మెత్తని టవల్‌తో సున్నితంగా అద్దుకుంటూ తుడవాలి. ఈ ప్యాక్ వల్ల చర్మానికి తేమ అంది నిగారింపు సంతరించు కుంటుంది. ముఖాన్ని సహజంగా మెరిపించడంలో ముల్తానీ మట్టి ప్రముఖ పాత్ర పోషిస్తుంది. టీనేజ్‌లో మొటిమలకు కారణమైన సైబర్ ఉత్పత్తిని ఇది అడ్డుకుంటుంది. రెండు చెంచాల ముల్తానా మట్టిని కొంచెం పెరుగు, కొన్ని చుక్కల రోజ్ వాటర్ వేసి ప్యాక్‌లా చేసి ముఖమంతా పట్టించాలి. ఇరవై నిమిషాల తర్వాత నీళ్లతో కడిగేసుకోవాలి. ఈ ప్యాక్ వల్ల చర్మ రంధ్రాలు శుభ్రపడి మొటిమలు, మచ్చలు తగ్గుతాయి.

హోమ్ మేడ్ స్కబ్ బౌల్ ఒక చెంచా బియ్యంపిండి, ఒక చెంచా పెరుగు, ఒక చెంచా తేనే వేసి బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, చేతులకు, పాదాలకు పట్టించాలి. ఆరిన తర్వాత వేళ్లతో ఒక దిశలో మర్దన చేస్తూ ప్యాక్‌ను తొలగించాలి. తరవాత చల్లని నీళ్లతో కడగాలి. ఇలా రెండు వారాలకు ఒకసారి చేస్తే మృతకణాలు తొలగి పోతాయి.

చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తప్పని సరి. ప్రతి రోజు విటమిన్లు, మినరల్స్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఇ అనే సూర్యరశ్మిలోని అల్ట్రా వయోలెట్ కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. ఇది ఎక్కువగా బాదం, వాల్‌నట్స్‌లో దొరుకుతుంది. వీటితో పాటు ఒత్తిడి ఆందోళన దరిచేరకుండా చూసుకోవాలి. ప్రశాంతంగా ఉండడం వల్ల హార్మోన్ల పనితీరు సక్రమంగా ఉండి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

# తమలపాకుతీగ పెంపకం

హిందూ సంస్కృతి పూజల్లో, శుభ సందర్భాల్లో తమలపాకుది అగ్రస్థానం. ఈ మొక్కను నాటడానికి నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. అయితే, నేల పొడిబారకుండా తేమగా ఉంచుకోవడమూ ముఖ్యమే. కొద్దిగా ఆమ్లతత్వం ఉంటే ఇవి చక్కగా ఎదుగుతాయి. ఇది పెప్పర్ కుటుంబానికి చెందినది కావడంతో మాస్ పోల్స్, ఎత్తైన చెట్లు, గ్రిల్స్ వంటివాటిపైకి సులువుగా ఎగబాకుతుంది. సులువుగా పెరుగుతుందిలా... తమలపాకు మొక్కను నాటితే ఎక్కువ శ్రద్ధ పెట్టాలేమా అన్న భయం అక్కర్లేదు. దీన్ని పెంచేందుకు నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. నీళ్లూ రోజు పోయాలి. తేమ నిలిచి ఉండేం దుకు మొక్క చుట్టూ ఉన్న మట్టిలో కోకోపీట్ కలిపితే సరి.

దీనికి ప్రత్యక్ష సూర్యకాంతి అవసరం లేదు. నీడలోనూ ఆరోగ్యంగానే ఎదుగుతుంది. తమలపాకు మొక్కకు ఎరువుల అవసరం పెద్దగా లేకపోయినా పెద్దగా, నాణ్యంగా ఆకులు రావాలంటే మాత్రం ప్రతి ఇరవై రోజులకోసారి నైట్రోజన్ ఎక్కువగా ఉండే ఫెర్టిలైజర్‌ని వేయాలి. దీన్ని కొమ్మ కత్తిరింపుల ద్వారానూ పెంచుకోవచ్చు. ఎండిన కొమ్మలు, కింది భాగంలో ఉన్నవి తీసేస్తూ ఉంటే పైవి నిగనిగలాడుతూ వస్తాయి. చెంచా వేపనూనెను లీటరు నీటిలో కలిపి స్ప్రే చేస్తే సరి.

## ఆధ్యాత్మికం

# వరుణుడి కరుణ

సకల జీవరాశికీ మేలుచేసేది భగవంతుడు ఒక్కడే కరువు కాటకాలు సంభవించే దేవుడికే మొర పెట్టు కుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే ఈ లోకాన్ని సదా సంరక్షి ంచే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే. నీళ్లను జాగ్రత్తగా విని యోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిరక్ష్యంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని వాటితో విశ్వాన్ని గమనిస్తూ, ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తే పురాణ కథలు చెబుతు న్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదేరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు... వరుణుడి సంతానం. వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టి, అనావృష్టి ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూ

# బిసిబేలె బాత్!



అప్పటికప్పుడు అన్ని దినుసులనూ వేయించి, నూరాలంటే కొంచెం పెద్ద ప్రహసనమని.. పౌడర్ కొనుక్కుంటాం. అందులో నిలవుండేందుకు రసాయనాలు కలుపుతారు. అందువల్ల ఈ పొడిని ఇంట్లోనే చేసుకుందామా.. ఇది చేసేందుకు.. శనగ పప్పు, ధనిరియాలు 4 చెంచాల చొప్పున, ఎండుకొబ్బరి తురుము 3 చెంచాలు, మినప్పప్పు, గసగసాలు 2 స్పూన్ల చొప్పున, నువ్వులు, ఆవాలు, జీలకర్ర చెంచా చొప్పున ఎండుమిరపకాయలు 12, లవంగాలు 3, యాలకులు 2, ఇంగువ ముప్పావు చెంచా, మిరియాలు అర చెంచా, దాల్చినచెక్క అంగుళం ముక్క, కరివేపాకు ఒక కట్ట, పావు చెంచా మెంతులను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎలా చేయాలంటే.. కడాయిలో ఆవాలు, శనగ పప్పు, మినప్పప్పు, మెంతులు, జీలకర్ర, ధనియాలను ఒక దాని తర్వాత ఒకటి చొప్పున వేసి వేయించాలి. అవి మంచి వాసన వస్తుండగా పల్లెంలోకి తీసి, నువ్వులు, గసగసాలను వేయించి తీయాలి. తర్వాత.. దాల్చినచెక్క, లవంగాలు, మిరియాలు, యాలకులకు వేయించాలి. వాటినికూడా తీసి.. కరివేపాకు, ఎందు మిరపకాయలను.. అవీ వేగాక..కొబ్బరి తురుమును వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఇంగువ జతచేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీన్ని తడిలేని, గాలిచొరబడని సీసాలో భద్రం చేసుకుంటే సిర.. ఎప్పుడంటే అప్పుడు 'బిసిబెలెబాత్' చేసుకోవచ్చు.

# ఏడ్చే పిల్లలను పట్టించుకోవద్దు..

ఏదైనా కావాలి అని పిల్లలు ఏడవడం ఆలస్యం.. 'అమ్మ మ్మా.. వద్దమ్మా' అని బతిమా లేస్తాం. అన్నం తిననో మరింకెలాగో మొండికేస్తే చాలు కోరిందల్లా తెచ్చి చేతిలోపెడతాం. ఇలాగైతే వాటి విలువ వాళ్లకెలా తెలుస్తుంది? కాబట్టి.. కిందపడో ఏదైనా గాయం తగిలో ఏడుస్తుంటే వాళ్ల ధ్యాస మళ్లించాలినసందే. బుజ్జగించి ఏడుపు ఆపేలా చూడాల్సిందే. వద్దన్న పనిచేసో.. లేదన్న వస్తువు కావాలనో ఏడు స్తోంటే మాత్రం వాళ్లనలా వదిలే యండి. మనసు చివుక్కు మ న్నా.. ఆ గోలకి తల నొప్పి వచ్చినా పట్టించుకోవద్దు. అప్పుడే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం, తమని తాము సంభాళించుకోవడం వంటివి పిల్లలకు తెలుస్తాయి. అలాగే ప్రతి చిన్నదానికీ ఏడుపే పరి ష్కారం కాదని తెలుస్తుంది. ఇక అలక! వాళ్లకి వాళ్లు హాని తలపెట్ట చేయనంతవరకూ దాన్నీ పట్టించు

# దక్షిణాది నుంచి తూర్పుకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా దక్షిణాది నుంచి తూర్పుకు అస్సాం-బెంగళూరు సెక్టార్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. న్యూటిన్సుకియా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 05952ప్రత్యేక రైలు జూన్ 26వరకు ప్రతి గురువారం సాయంత్రం 6.45గంటలకు న్యూటిన్సుకియానుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 9గంటలకు బెంగళూరు చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి న్యూటిన్సుకియా వెళ్లే నెంబర్ 05951ఎక్స్‌ప్రెస్ జూన్ 29వరకు ప్రతి ఆదివారం రాత్రి 11.20గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి బుధవారం మధ్యాహ్నం 1.50గంటలకు న్యూటిన్సుకియా చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు రాష్ట్రంలో గూడూరు, విజయవాడ, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలస స్టేషన్లలతోపాటు తమిళనాడు, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలోని అన్ని ముఖ్యమైన స్టేషన్ల లో నిలుస్తాయి.

# సాంకేతికతను అందిపుచుకుంటున్న ఎపి

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంచాలకులు ఎస్. ఢిల్లీరావు



**విజయవాడ.ఏప్రిల్20.ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో వస్తున్న ప్రతి సాంకేతికతను ఆంధ్రప్రదేశ్ అందిపుచ్చుకుంటుందని ఏపీ వ్యవసాయ సంచాలకులు ఎస్. ఢిల్లీరావు స్పష్టం చేసారు. తిరువనంతపురంలో భారత ప్రభుత్వం నిర్వహించిన ప్రధానమంత్రి ఫాసల్ భీమా యోజన రెండు రోజుల జాతీయ సమీక్ష సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున వ్యవసాయ సంచాలకులు ఎస్. డిల్లి రావు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఫాసల్ భీమా యోజన సాంకేతిక వినియోగం , అమలు పై జరిగిన ముఖాముఖి చర్చలో డిల్లి రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫాసల్ భీమా యోజన పథకం అమలులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక అంశాలను వినియోగిస్తూ అమలు పరుచటములో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు. దిగుబడి అంచనా కొరకు ఉపగ్రహ సాంకేతికత ద్వారా యస్ టెక్ సాంకేతిక విధానం, వాతావరణ ఆధారిత బీమా అంచనాల కొరకు విండ్స్ సాంకేతిక అంశం, భవిష్యత్ కార్యాచరణ పై చర్చా కార్యక్రమంలో వివరించారు. ప్రధాన మంత్రి ఫాసల్ భీమా యోజన పథకం రైతులకు మరింత సులభతరంగా చేరువ అవ్వటానికి , పరిధిని పెంచుకోవటానికి తీసుకోవాల్సిన చర్యలు, వివిధ రాష్ట్ర ముల లో పంటల భీమా అమలు తీరు ,మార్గదర్శక నియ మాలలో సవరణలు, ఆధునీకరించవలసిన అంశములపై చర్చించారు. ఈ సందర్భంగముగ డిల్లీ రావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలను 2023-24 నుండి దిగుబడి అంచనాలు కొరకు యస్ టెక్ స్త్రీల్గి విధానం రాష్టంలో అమలవుతోందని పేర్కొన్నా రు. 2024-25 నుండి ఉపగ్రహ ఆధారిత దిగుబడి అంచనా సాంకేతికత ను కాకినాడ మరియు నంద్యాల జిల్లాల్లో వరి పంటపై విజయవంతంగా అమలవుతోంది అని తెలిపారు . ఈ విధానం ద్వారా దిగుబడి అంచనాలో ఖచ్చితత్వం, పారదర్శకత పెరిగిందని తెలిపారు. దాని సానుకూల ఫలితాలతో సంతృప్తి చెంది, 2025-26 లో ఈ సాంకేతికతను ఐదు వరి సాగుచేసే జిల్లాల్లో విస్తరించేందుకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదనంగా వాతావరణ ఆధారిత బీమా పథకం అమలు లో విండ్స్ కార్యక్రమము జూవిదీళీ ద్వారా వాతావరణ నమోదు కేంద్రాల నెటవర్క్ ను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని కోరడం జరిగింది దీనికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం జరిగింది అని తెలుపుతూ ఈ చర్యల వల్ల భీమా యోజన పథకం మరింత సమర్ధవంతంగా అమలు చేయడంలో కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉపసంచాలకులు భీమా పథకం డి వేణుగోపాల్ వివిధ అంశములపై డిల్లీ రావు కి సహకరించారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతాదికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ,వివిధ భీమా సంస్థల ప్రతినిధులు ,నిపుణులు పాల్గొన్న ఈ ముఖాముఖి చర్చాలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# భార్య వేధింపులకు టెకీ ఆత్మహత్య

## నా బూడిదను డ్రైనేజీలో కలపండి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్20:** ఉత్తరప్రదేశ్‌లో టెకీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భార్య, ఆమె కుటుంబం తనను మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తోందని ఆరోపిస్తూ ఆత్మహత్య చేసుకున్నాడు. తన మరణం తర్వాత కూడా న్యాయం జరగకపోతే తన బూడిదను డ్రైనేజీలో కలుపాలని చెబుతూ ఒక సెల్ఫీ వీడియో తీసి దగ్గరి బంధువుకు షేర్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. మోహిత్ యాదవ్ అనే వ్యక్తి ప్రియ అనే యువతిని ఏడేళ్లుగా ప్రేమించాడు. పెద్దలను ఒప్పించి రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ఒక సిమెంట్ కంపెనీలో ఫీల్డ్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే దంపతుల మధ్య గొడవలు తలెత్తాయి. భార్య తరఫు కుటుంబం తనను వేధింపులకు గురిచేస్తోందని, బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ మోహిత్ ఒక వీడియో రికార్డు చేశాడు. ఆ తర్వాత ఆ వీడియోను దగ్గరి బంధువుకు షేర్ చేసి ఒక హోటల్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

'2 నెలల క్రితం నా భార్య ఒక ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా ఉద్యోగంలో చేరింది. ఆ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెకు మా అత్తయ్య అబార్షన్ చేయించింది. ఆమెపై ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా దగ్గర పెట్టుకుంది. మా పెళ్లి సమయంలో వారి నుంచి నేను ఒక రూపాయి కట్నం కూడా తీసుకోలేదు. కానీ నాపై తప్పుడు కేసులు పెట్టారు. నాకు నా తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఆస్తులను తన పేరిట బదిలీ చేయాలని నా భార్య కూడా తరచూ గొడవలు పెట్టుకునేది. ఈ విషయంపై ఆమె, ఆమె కుటుంబసభ్యులు నన్ను మానసికంగా చిత్రహింసలకు గురిచేశారు. వారు చెప్పినట్లు చేయకపోతే నా కుటుంబసభ్యులపై కూడా కేసులు పెడతామని బెదిరించారు' అని మోహిత్ ఆ వీడియోలో చెప్పాడు.

'నా కుటుంబం గురించి నేను ఎంతో ఆందోళన చెందుతున్నాను. వారి వేధింపులు తట్టుకోలేక పోతున్నా. అమ్మానాన్న నన్ను క్షమించండి. నేను చనిపోయాక కూడా న్యాయం జరగకపోతే నా బుడిదను కాలువలో కలుపండి'అని వీడియోలో ఆవేదన వ్యక్తంచేశాడు. మోహిత్ ఆత్మహత్య సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జెడియు-బిజెపిది అవకాశవాద కూటమి

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**బక్సర్, ఏప్రిల్ 20:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. రాష్ట్రంలో జెడియు-బిజెపి కూటమిని 'అవకాశవాద' కూటమిగా పేర్కొన్నారు. బక్సర్‌లోని దాల్‌సాగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఖర్గే ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ యేడాది చివరలో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 'నితీశ్ కుమార్, బిజెపి మధ్య పొత్తు అవకాశవాద పొత్తు. ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు. నితీశ్‌కుమార్ కేవలం కుర్చీ (సీఎం సీటు) కోసమే పార్టీలు మారుతుంటారు. మహాత్మాగాంధీ హంతకుల ఐడియాలజీ కలిగిన వారితో ఆయన చేతులు కలిపారు' అని ఖర్గే విమర్శించారు. ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలను ఆయన ప్రస్తావిస్తూ.. అభివృద్ధి అంశాలపై కంటే విభజన అంశాలపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని చెప్పారు. పార్లమెంట్ సెషన్‌లో ఎక్కువ సమయం వక్ఫ్ బిల్లుపై చర్చతోనే నడిచిందన్నారు. హిందువులు, ముస్లింల గురించి మాట్లాడి ప్రజలను తప్పుదారి పట్టిస్తే ఓట్లు పడతాయనే అభిప్రాయంతో మోడీ, బిజెపి నేతలు ఉంటారని, ఇక పనిచేయాల్సిన అవసరం ఏముందని ఖర్గే ప్రశ్నించారు.

**మోడీ ఇస్తామన్నా ఆర్థిక ప్యాకేజీ ఏమైంది?**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యేడాది క్రితం ఇచ్చిన వాగ్దానం ఏమైందని ఖర్గే నిలదీశారు. '2015 ఆగస్టు 15న బీహార్‌కు రూ. 1.25 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని ప్రధానమంత్రి ప్రకటించారు. ఆ సంగతేమైందని నితీశ్‌కుమార్‌ను రాష్ట్ర ప్రజలు నిలదీయాలి. మోడీ అబద్దాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు' అని ఖర్గే విమర్శించారు. ఇందుకు సంబంధించిన విడియోను సభికులకు చూపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమికి ప్రజలు ఓటు వేయాలని కోరుతూ ఖర్గే తన ప్రసంగాన్ని ముగించారు.

**నేషనల్ హెరాల్డ్ కేసుపై..** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియగాంధీ, రాహుల్‌గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల ఛార్జిషీటు నమోదు చేయడాన్ని కూడా ఖర్గే ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా టార్గెట్ చేసేందుకే ఇలా చేశారని, తమ నాయకులు వీటికి బెదిరిపోరని, దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ తన ప్రాణాలను అర్పించారని అన్నారు. పేదలకు బిజెపి, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, మెరుగైన సమాజం కెసం వారెప్పుడూ ఆలోచించరని, కులం, మతం పేరుతో సమాజాన్ని విడగొట్టాలని చుస్తాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లును ఆమోదించడం వెనుక మతపరమైన విభజనలు సృష్టించే కుట్ర ఉందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు.

# కేన్సర్‌పై ప్రతిఒక్కరూ అవగాహనతో ఉండాలి

## ఎపి బిజెపి అధ్యక్షురాలు ఎంపి పురందేశ్వరి



**విజయవాడ ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రమాదకర క్యాన్సర్ నివారణకు ప్రతిఒక్కరూ అవగాహనతో ఉండాలని ఎపీ బిజెపి అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి పిలుపునిచ్చారు. విజయవాడ పడమటలో సిటిజన్ ఫోర్స్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి ఆమె వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. పామర్రు నియోజకవర్గం మూళ్లపూడిలో ఈ క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తన తల్లి బసవతారకం 1984లో క్యాన్సర్‌తో మృతి చెందారని ఆమె పడిన బాధను కళ్లారా చూశామని ఎంపీ గుర్తుచేసుకున్నారు. ఆ ఆవేదనతోనే బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటైందని చెప్పారు. క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. 2022లో 14 లక్షల మంది క్యాన్సర్‌తో మృతి చెందారు. ప్రతి 9 మందిలో ఒకరు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. గుట్కాలు, ధూమపానం వల్ల క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. అయినా వీటిని నిషేదించలేకపోతున్నాం. క్యాన్సర్ వైద్యానికి అయ్యే ఖర్చును భరించేలా చాలా మంది పేదరికంలో కూరుకుపోతున్నారు. క్యాన్సర్ వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకురావాల్సిన అవసరం ఉంది. వైద్య సదుపాయాలు పట్టణాలు, నగరాలకే పరిమితమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు పెరగాలి. క్యాన్సర్ కేసులు పెరగకుండా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలి. ప్రతి జిల్లాల్లో క్యాన్సర్ కేర్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది అని ఎంపీ పురందేశ్వరి తెలిపారు.

# నీటిలో పడిన బాలుడిని కాపాడిన యువకుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్20:** తమిళనాడులో జరిగిన ఒక ఘటన తాలూకు వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. స్కూల్ నుంచి ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో ఓ బాలుడు విద్యుత్ షాక్‌కు గురికావడం... అదే సమయంలో అటువైపుగా వచ్చిన ఓ యువకుడు అది చూసి బాలుడిని తన ప్రాణాలకు తెగించి కాపాడటం ఆ వీడియోలో ఉంది. వర్షం నీటిలో కరెంట్ తీగ తెగిపడడంతో బాలుడు విద్యుత్ షాక్ బారిన పడ్డాడు. ఈ ఘటన ఈ నెల 16న జరగగా శనివారం వీడియో బయటకు రావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. అరుంబాక్కంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. 24 ఏళ్ల కన్నన్ తమిజ్ సెల్వన్ అనే యువకుడు కజాడెన్ ర్యాన్ (9) అనే మూడో తరగతి చదువుతున్న బాలుడిని రక్షించారు. కరెంట్ షాక్‌కు గురై వర్షపు నీటిలో పడి ఉన్న ర్యాన్‌ను అక్కడి నుంచి బయటకు తీసి, సీపీఆర్ చేశారు. అనంతరం ఆసుపత్రికి తరలించడంతో అతడు బతికాడు. ఇక తన ప్రాణాలను పణంగా పెట్టి బాలుడిని కాపాడిన సెల్వన్‌పై తమిళనాట ప్రశంసలు కురుస్తున్నాయి. అలాగే నెటిజన్లు కూడా అతడిని మెచ్చుకుంటున్నారు. సమయస్ఫూర్తితో బాబును కాపాడిన సెల్వన్ రియల్ హీరో అని కొనియాడుతున్నారు.

# 25న రానున్న 'సూర్యాపేట్ జంక్షన్'



ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న థియేటర్‌లలో విడుదల కాబోతుంది. ప్రముఖ నటుడు అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించారు. గ్లోబల్ సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగు రాష్ట్రాలలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ... ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌కు డిజిటిల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్‌గా రిలీజైన "మ్యాచింగ్.. మ్యాచింగ్ష్ సాంగ్‌తో పాటు టీజర్ ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా చాలా సహజంగానే ఉంటాయి. ఈ నెల 25న రిలీజ్ అయ్యే ఈ సినిమాను థియేటర్ లలో చూసి మీరందరూ మమ్మల్ని అదరిస్తా రని ఆశిస్తు న్నాను అన్నారు. ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... "మా సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈనెల 25న ఆంధ్రా, తెలంగాణలలో గ్లోబల్ సినిమా డిస్ట్రిబ్యూషన్‌లో విడు దల కావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా సునీల్‌కి, రాంమోహన్‌కి ధన్య వాదాలు తెలుపు తున్నాం. మా సినిమాని థియేటర్‌లలో చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

# అర్జున్ S/o. వైజయంతి బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్



నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ S/o. వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌లో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ, ఈరోజు సినిమా హిట్ అయిందంటే ఆ క్రెడిట్ మొత్తం ప్రేక్షకులదే. డైరెక్టర్ ప్రదీప్ ప్రతి క్యారెక్టర్ని చాలా బ్యాలెన్స్‌గా డీల్ చేశారు. ఈ సినిమా క్లైమాక్స్‌లో ఒక సీన్ ఉంది. ఆ సీన్‌ని వేరే హీరో అయితే ఒప్పుకోరు. ఈ సినిమాలో కళ్యాణ్ బాబు అంతా రిస్క్ తీసుకుని లాస్ట్ 20 నిమిషాల్ని అద్భుతంగా మలచడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ సినిమాలో ఫస్ట్ ఫైట్ చూసి అభిమానులు చాలా కొత్తగా ఉంది చాలా అద్భుతంగా చేశారు అక్క అని చెబుతుంటే ఆనందం అనిపించింది. ఈ సినిమాతో నాకు కళ్యాణ్ బాబుకి ఒక మంచి బాండింగ్ ఏర్పడింది. ఈ సినిమాలో బాబు అద్భుతంగా చేశాడు. ఈసందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ కి థాంక్స్ చెప్తున్నాను. ఈ సినిమాని ఇంకా పెద్ద హిట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులకు, నందమూరి అభిమానులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మంచి సినిమాని అందిస్తే మమ్మల్ని ఆదరించడానికి తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. ఈ కథ ఫస్ట్ డే చెప్పినప్పుడే ఇది ప్యూర్ అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఫిల్మ్ అని చెప్పాడు ప్రదీప్. తనకి కమర్షియల్ సినిమా మేకింగ్‌లో మంచి టేస్ట్ ఉంది. ఈ సినిమాలో చివరి 20 నిమిషాలు ఆడియన్స్ అంతలా కనెక్ట్ అవుతున్నారంటే అది డైరెక్టర్ ఈ కథని అంత ఎమోషనల్‌గా నడిపిన విధానం. ఇంత మంచి కథని అందించిన ప్రదీప్‌కి థాంక్యూ. సినిమా చాలా అద్భుతంగా రావాలి మంచి విజయం సాధించాలని నిరంతరం తపనతో పనిచేసిన మా ప్రొడ్యూసర్స్ అశోక్ సునీల్ కి థాంక్యూ అన్నారు.

యాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, ఈ సినిమాని విజయవంతం చేసిన ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. ఈ సినిమాలో నేనుకీ రోల్ ప్లే చేశాను. డైరెక్టర్ చాలా ఎక్స్పీరియన్స్ డైరెక్టర్ లాగా సినిమాని ట్రీట్ చేశారు. ప్రదీప్ చాలా అద్భుతంగా డీల్ చేశాడు. చాలా సంవత్సరాల తర్వాత విజయశాంతితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. కళ్యాణ్ వర్క్ చేయడం ఫస్ట్ టైం. చాలా డౌన్ టు ఎర్త్ పర్సన్. సీనియర్స్ అంటే చాలా రెస్పెక్ట్. చాలా డెడికేషన్ తో ఈ సినిమా చేశారు. ఇంత మంచి కమర్షియల్ సినిమాతో రావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత అశోక్ వర్ధన్ ముప్పా మాట్లాడుతూ, ఆడియన్స్ ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది మదర్ అండ్ సన్ ఎమోషనల్ కథ. ఈ విజయానికి కారణం ఆ పాత్రలు చేసిన కళ్యాణ్ రామ్ విజయశాంతి. వారికి చాలా థాంక్స్. వారిద్దరి పెర్ఫార్మెన్స్ వలనే ఈ సినిమా ఇంత పెద్ద విజయం సాధించింది. డైరెక్టర్ ప్రదీప్ ఈ సినిమాని అద్భుతంగా రూపొందించారు. ఎడిటర్ తమ్మి రాజుకి మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్‌కి, ఫైట్ మాస్టర్స్, డిఓపి రాంప్రసాద్‌కి ఈ సినిమాల్లో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి మాట్లాడుతూ...మేము ఏం ఎచీవ్ చేస్తామని అనుకున్నామో, అది ఈ సినిమాతో సాధించాం. ఆడియన్స్ ప్రతి సీక్వెన్స్ బాగుందని చెప్తుంటే చాలా హ్యాపీగా అనిపించింది. క్లైమాక్స్ గూస్ బంప్స్ అంటున్నారు. అలాంటి క్లైమాక్స్‌ని ఒప్పుకున్న కళ్యాణ్ రామ్‌కి థాంక్యూ. మాఎడిటర్ తమ్మి రాజుగారు మొదట్నుంచి సపోర్ట్‌చేశారు. సినిమాకి ఆడియన్స్ రివ్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ఆడియన్స్‌కి సినిమా చాలాబాగా నచ్చింది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరు పేరునా థాంక్యూ అన్నారు.



రుహాని శర్మ

# 'సోదరా సినిమా అందరిని నవ్విస్తుంది..ఏడిపిస్తుంది'

## - హీరోలు సంపూర్ణేష్ బాబు, సంజోష్



వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా మరో హీరోగా నటిస్తున్నాడు. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటిస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర కథానాయకులు సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు మీడియాతో ముచ్చటించారు.

సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇది నా గత చిత్రాల తరహాలో ఉండదు. ఇది కుటుంబ కథ ఇద్దరూ అన్నదమ్ముల కథ. అన్నగా బరువు బాధ్యతలు ఉన్న పాత్రను ఈ చిత్రంలో పోషించాను. ఈ సినిమా చూస్తున్నంత సేపు అందరికి తమ రియల్‌లైఫ్ సంఘటనలు గుర్తుకు వస్తాయి. ఈ చిత్రంలో జనరల్‌గా నా సినిమాలో ఉండే వినోదంతో పాటు కుటుంబ భావోద్వేగాలు కూడా ఉంటాయి. సినిమా చూసిన తరువాత ప్రతి ఒక్కరూ తమ అన్నాదమ్ములకు ఫోన్ చేస్తారు. హృదయకాలేయంలో ఉన్న కామెడీ మాత్రం ఉండదు. ఇందులో ఉండే వినోదం కూడా ఎంతో ఆహ్లాదంగా ఫ్యామిలీ మొత్తం నవ్వుకునేలా ఉంటుంది. అందరూ హృదయ కాలేయం లాంటి సినిమాలు మళ్లీ మీ నుంచి ఎందుకు రావడం లేదు? అంటున్నారు. అయితే ఆ స్థాయికు తగ్గ కథలు దొరకడం లేదు. ఈ మధ్య కథలు విన్నాను. కానీ పెద్దగా నాకు ఎక్కలేదు. హృదయాకాలేయం మించిన కామెడీ కథ దొరికితే చేస్తాను. నటుడిగా చాలా తరహా పాత్రలు చేయాలని ఉంది. ఏ అనే సినిమాలో ఉపేంద్ర లాంటి పాత్ర చేయాలని ఉంది. అన్నారు.

మరో కథానాయకుడు సంజోష్ మాట్లాడుతూ,నేను ఇంతకు ముందు బేవరస్ అనే సినిమాలో హీరోగా నటించాను. సంపూతో కలిసి ఓ బ్రదర్‌గా ఈ సినిమా చేయడం ఎంతో ఆనందంగా ఉంది. అన్నదమ్ముల అనుబంధాన్ని తెలిపే కథ ఇది. ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఉన్న ప్రేమను వ్యక్తపరచడానికి దర్శకుడు ఈ సినిమాకు బ్రోమాంటిక్ అని ట్యాగ్ పెట్టాడు. ఇది అమాయకుడైన అన్న, అప్‌డేట్ అయినా తమ్ముడి కథ. ఇలాంటి అన్నదమ్ముల కథతో ఇప్పటి వరకు తెలుగులో ఏ సినిమా రాలేదు. ఈ సినిమా చూసిన తరువాత అందరూ కనెక్ట్ అవుతారు. సినిమా పూర్తవగానే అన్నకు తమ్ముడు, తమ్ముడు అన్నకు తప్పనిసరిగా ఫోన్ చేసి మాట్లాడుతాడు. అంతలా అందరి హృదయాలకు హత్తుకునే సినిమా ఇది. ఎమోషనల్ అన్నదమ్ములు కలిసి ఉండాలి అనికోరుకునే కథ ఇది. అందరికి తమ రియల్‌లైఫ్ గుర్తుకు వస్తుంది. ఈ చిత్రంలో బాబుమోహన్ పాత్ర చాలా బాధ్యత గల రోల్. మాకు ఫాదర్‌గా నటించాడు, నాకు ఇంతకుముందే సంపూతో పరిచయం ఉన్నది. ఈ పాత్రకు సంపూకు సరిపోతుందని, ఆయన చేస్తే సర్‌ప్రైజ్‌గా ఉంటుందని అనుకున్నాం. సంపూ కూడా కథ వినగానే ఒకే అన్నాను. రేపు ప్రేక్షకులు కూడా అదే ఫీలవుతారు. స్వచ్ఛతకు మారుపేరుగా అన్నదమ్ముల అనుబంధంగా ఉండాలి. ఈ రోజుల్లో మాత్రం అలాంటి అనుబంధం కరువైపోయింది. ఎక్కడో కానీ అలాంటి అనుబంధాలు చూడటం లేదు. ఈ సినిమా చూసిన తరువాత ఒకరిద్దరూ మారిన మాకు సంతోషమే. ఈ సినిమాలో అన్నదమ్ముల అనుబంధం అందరిని నవ్విస్తుంది. ఏడిపిస్తుంది. సంపూ ,నేను మంచి వ్యక్తిత్వాలు ఉన్న మనుషులం. మా ప్రయాణ బాగుంది. ఇక త్వరలోనే నేను సోలో హీరోగా రియల్ ఇన్‌సిడెంట్ కథతో సినిమా చేస్తాను. ఒక ఇగోయిస్ట్ పోలీస్‌ఆఫీసర్‌కు కామన్ మ్యాన్‌కు జరిగే కథతో సినిమా ఉంటుంది అన్నారు.

# 'బ్లైండ్ స్పాట్ష్' ట్రైలర్ లాంచ్



వరుస ప్రాజెక్ట్స్‌తో బిజీగా వున్న వెరీ ట్యాలెంటెడ్ నవీన్ చంద్ర 'బ్లైండ్ స్పాట్' అనే మరో ఎక్సయిటింగ్ మూవీతో వస్తున్నారు. రాకేష్ వర్మ దర్శకత్వంలో మ్యాంగో మాస్ మీడియా బ్యానర్‌పై రామకృష్ణ వీరపనేని నిర్మించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ అంచనాలను క్రమంగా పెంచుతోంది. నిర్మాతలు ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను ఈరోజు లాంచ్ చేశారు. ట్రైలర్ ఒక థ్రిల్లింగ్ సన్నివేశంతో ప్రారంభమవుతుంది. పనిమనిషి తన భుజాలపై ఒక బిడ్డతో బెడ్‌రూమ్‌లోకి వెళుతుంది. ఓమహిళ నిర్జీవంగా ఉరి వేసుకున్న దృశ్యం చూసి భయపడుతుంది. పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ వచ్చి కేసుని పరిశీలిస్తాడు. ఇది ఆత్మహత్య కాదు హత్యని చెబుతాడు. తరువాత ప్రతిపాత్ర సిక్రెట్ కలిగి వుంటుంది. నిజమైన హంతకుడు ఎవరు? అనే క్యురియాసిటీని క్రియేట్ చేస్తూ చాలా ఎక్సయిటింగ్ ప్రజెంట్ చేశారు.

దర్శకుడు రాకేష్ వర్మ ట్రైలర్‌ను తొలి ఫ్రేమ్ నుంచే ఉత్కంఠను పెంచుతూ, ప్రేక్షకులను ఆద్యంతం థ్రిల్ లో ఉంచారు. నవీన్ చంద్ర తన పాత్రకు ఇంటెన్స్ అండ్ డెప్త్ యాడ్ చేసి సూపర్బ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో రాశిసింగ్, అలీ రెజా, రవివర్మ, గాయత్రి భార్గవి కీలక పాత్రలో కనిపిస్తున్నారు.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ... రాకేష్ లాంటి డైరెక్టర్స్ ఇంకా ముందుకు రావాలి. తను చెప్పిన కథ చాలా గమ్మత్తుగా ఉంది. తను కథ చెప్పినప్పుడే సీట్ ఎడ్జ్ కూర్చున్న ఫీలింగ్ కలిగింది. ఈ స్క్రీన్ ప్లే చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. రాశి చాలా ఇంటెన్స్ క్యారెక్టర్ చేసింది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఇంత బాగా రావడానికి కారణం సినిమాలో యాక్టర్స్. వీళ్లంతా అద్భుతంగా పెర్ఫామ్ చేయడంతో నా క్యారెక్టర్ కూడా అద్భుతంగా ఎలివేట్ అయింది. కథను నమ్మి ఒక్కొక్క సినిమా చేసుకుంటూ ముందుకు వస్తున్నాను. ఎప్పటిలాగే మీ సపోర్టు ఉండాలని కోరుకుంటున్నాను. ఇది చాలా మంచి థ్రిల్లర్. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం. ఈ సినిమా పోస్టర్లో ఒక క్లూ ఉంది. అది కనిపెట్టి నాకు మెసేజ్ చేస్తే వాళ్లతో కలిసి నేను సినిమా చూస్తాను. రాకేష్ ఆలోచన నన్ను కట్టిపడేసింది. రాకేష్ ఒక ఛాలెంజ్ గా తీసుకుని ఈ సినిమా చేశాడు. ఈ సినిమా మిస్ అవ్వకండి. చాలా మంచి థ్రిల్లర్ ఇది అన్నారు.

హీరోయిన్ రాశి సింగ్ మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ ఎక్స్పీరియన్స్. ఫస్ట్ డేనుంచే చాలా డిఫికల్ట్ సీన్స్ పెట్టారు. రాకేష్ పర్ఫార్మెన్స్ విషయంలో చాలా పర్టికులర్. ఈ సినిమా అంతా నా క్యారెక్టర్ క్రై చేస్తూనే ఉంటుంది. నవీన్ చంద్రతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. ఈ సినిమా రిలీజ్ కోసం చాలా ఎక్సైటింగ్‌గా ఎదురు చూస్తున్నాను అన్నారు. డైరెక్టర్ రాకేష్ మాట్లాడుతూ.. నవీన్ చంద్ర వన్ ఆఫ్ ది ఫైనెస్ట్ యాక్టర్. ఆయన ఎప్పుడూ క్యారెక్టర్ లోనే ఉంటారు మా సినిమా అంతా ఒక సింగల్ నైట్‌లో జరుగుతుంది ఆ కంటిన్యూటిని అర్థం చేసుకోవడం చాలా యీజ్‌తో పెర్ఫార్మ్ చేశారు. ఆయన ప్రతి ఆర్టిస్టుతో చాలా సపోర్టివ్‌గా ఉంటారు. చాలా ఇన్వాల్వ్మెంట్ తో వర్క్ చేస్తారు. రాశి సింగ్ గ్లిజరిన్ లేకుండా కన్నీళ్లు తెచ్చుకునే నటి. ఈ సినిమాల్లో తన క్యారెక్టర్ కి రెండు వేరియేషన్స్ ఉన్నాయి. ఈ రెండు వేరియేషన్స్‌ని అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. గాయత్రి ఇందులో చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు.

# 'జింఖానా' ట్రైలర్ విడుదల



మలయాళ బ్లాక్‌బస్టర్ ప్రేమలుతో అలరించిన నస్లెన్ 'జింఖానా'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇది ఇప్పటికే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద బిగ్ హిట్ అయ్యింది. ఇప్పుడు ఈ స్పోర్ట్స్ ప్యాక్డ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25న తెలుగు థియేటర్లలోకి రానుంది. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ మొత్తం వైబ్ ఫన్ , ఫైట్‌లతో అదిరిపోయింది. కొంతమంది యువకులు బాక్సింగ్ క్లాస్ కోసం సైన్ అప్ చేస్తారు, ఇదంతా సరదా, ఆటలు అని భావిస్తారు. వారు తమ నో నాన్సెన్స్ కోచ్‌ను కలిసినప్పుడు సీరియస్ బిజినెస్‌గా మారుతుంది. శిక్షణ ప్రారంభమైన కొద్దీ జీవిత పాఠాలు తెరపైకి వస్తాయి. బాక్సింగ్ అంటే పంచ్‌లు విసరడం మాత్రమే కాదని ఇది క్రమశిక్షణ, విల్ పవర్ అని తెలుసుకుంటారు. వారిలో నిజంగా ఫైర్ పడుతుంది? తర్వాత ఏం జరిగిందనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. దర్శకుడు ఖలీద్ రెహమాన్ హ్యూమర్, సోల్, ఎక్సయిట్మెంట్, హై ఎనర్జీతో కూడిన పోరాట సన్నివేశాలను బ్లెండ్ చేసి, దీనిని అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌గా రూపొందించారు. నస్లెన్ తన చార్మ్‌తో గ్యాంగ్‌ని నడిపిస్తాడు మొత్తం తారాగణం అమాయకత్వం, రియలిజంని తెరపైకి తెస్తుంది. ఖలీద్ రెహమాన్, జోబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి ఈ చిత్రాన్ని నిర్మించారు. జిమ్షి ఖలీద్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, నిషాద్ యూసుఫ్ ఎడిటింగ్‌తో ఈ చిత్రం ఒక విజువల్ ట్రీట్ అందిస్తుంది. విష్ణు విజయ్ నేపథ్య సంగీతం బిగ్ ఎసెట్. ఏప్రిల్ 25న తెలుగులో విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ అంచనాలని పెంచింది.

# నాలుగైదు రోజులపాటు మాట్లాడుకునేలా చేసిన సినిమా 'సారంగపాణి జాతకం': దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ



వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం 'సారంగపాణి జాతకమ్'. 'జెంటిల్ మ్యాన్', 'సమ్మోహనమ్' చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా రూపా కొడవాయూర్, కీలక పాత్రల్లో వెన్నెల కిషోర్, వైవా హర్ష, అవసరాల శ్రీనివాస్, సాయి శ్రీనివాస్ వడ్లమాని తదితరులు నటించారు. సినిమాటోగ్రాఫర్‌గా పీజీ విందా, మ్యూజిక్ డైరెక్టర్‌గా వివేక్ సాగర్, ఎడిటర్‌గా వెంకటేశ్‌కే మార్తాండ్ బాధ్యతలను నిర్వర్తించారు. ఇటీవల ఆవిష్కరించిన మూవీ ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తున్నది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మీడియాతో మాట్లాడారు.

**చాలా రోజుల తర్వాత జంధ్యాల, ఈవీవీ గార్ల మాదిరిగా ఒక పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రాన్ని తీసుకొస్తున్నారు..**

ఒకప్పుడు తెలుగులో సంవత్సరానికి కనీసం ఐదారు పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రాలు వచ్చేవి. ఇప్పుడు వాటి సంఖ్య తగ్గింది. ఎక్కువ యాక్షన్ వైపే వెళ్తున్నాము. ఒకటి రెండు కామెడీ చిత్రాలు వస్తున్నప్పటికీ.. కథ, క్యారెక్టర్ డిపెండెడ్ హ్యూమర్ కాకుండా కేవలం రెండు మూడు సీన్లకు కామెడీని పరిమితం చేస్తున్నారు. అలా కాకుండా ఒక కథ ఆధారంగా చేయాలనే కోరిక గత ఐదారు ఏళ్లుగా ఉంది. యశోద సినిమా తర్వాత ఒక రోజు నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సమ్మోహనం చేసి ఐదేళ్లు అయిపోయాయి. మళ్ళీ మనం ఒక సినిమా చేద్దామని నాతో అన్నారు. అప్పుడే నా దగ్గర ఉన్న ఐడియా గురించి చెప్పాను. ఆయనకు కూడా బాగా నచ్చింది. సినిమా చేద్దామన్నారు. కరెక్ట్‌గా అదే సమయంలో నేను ప్రియదర్శి నటించిన బలగం అనే సినిమా చూశాను. ఆ తర్వాత సేవ్ ద టైగర్స్ అనే వెబ్ సిరీస్, ఆహా కోసం అతను చేసిన మెయిల్ అనే సినిమా చేశాను. అవన్నీ చూసాక దర్శితో ఒక హ్యూమరస్ సినిమా చేయొచ్చని నాకు అనిపించింది. దర్శికి కాల్ చేసి విషయం చెప్పగా.. తప్పకుండా చేస్తా సార్ అని చెప్పడం జరిగింది. 2023 నవంబర్‌లో సినిమా చేద్దామని నిర్ణయించుకున్న తర్వాత పనులన్నీ టకటక జరిగిపోయాయి.

**'సారంగపాణి జాతకం'ఎలా ఉండబోతుంది?**

సాధారణంగా కామెడీ అనగానే ఒక స్టాండర్డ్ బంచ్ ఆఫ్ కమెడియన్స్ ఉంటారు. అలా కాకుండా ఈ సినిమాలో అందరూ అంతకు ముందు వేయనటువంటి కొత్త పాత్రలను చేశారు. ఇదొక ఫుల్ ఫ్లెడ్జ్ లైట్ హార్టెడ్ ఫన్ ఫిల్మ్. సమ్మర్‌లో సరదాగా సినిమాకు వెళ్లి చూసి నవ్వుకుంటూ అక్కడికక్కడే దులుపుకుని వచ్చేసేలాగా కాకుండా.. ఇంటికి వెళ్లాక కూడా నాలుగైదు రోజుల పాటు పాత్రలు, డైలాగ్స్ గురించి మాట్లాడుకునేలా ఉండాలి అనుకుని తీసిన సినిమా ఇది. అలాగే నాకు చాలా తృప్తిని ఇచ్చిన సినిమా ఇది.మ్యాగ్జిమం అనుకున్నట్లుగా సినిమాను తీయగలిగాను. మంచి నటులు దొరికారు.. వ్యక్తిగతంగా 'సారంగపాణి జాతకమ్' సినిమాతో చాలా సంతోషంగా ఉన్నాను.

**మీరు జాతకాలను ఎంతవరకు నమ్ముతారు..? ఈ సబ్జెక్ట్ కోసం మీరు చేసిన హోమ్ వర్క్ ఏంటి..?**

సబ్జెక్ట్ ఏదైనా హోమ్ వర్క్ అయితే కచ్చితంగా చేయాలి. అయితే జాతకాల విషయంలో నేను మధ్యంగా ఉన్నాను. ఎందుకంటే నాకు చెప్పినవి కొన్ని జరిగాయి.. కొన్ని జరగలేదు. అయితే ఈ సినిమాలో నేను నమ్మకాన్ని ప్రశ్నించడం లేదు. ఏ నమ్మకాన్ని అయినా మీరు నమ్ముకోవచ్చు. అది దేవుడు అవొచ్చు .. వాస్తు అవొచ్చు.. జాతకం అవొచ్చు. కానీ నమ్మకం మూఢ నమ్మకం అయినప్పుడు మనిషిని బలహీనగా మార్చేస్తుంది. మామూలు నమ్మకం మనిషిని బలవంతుడిని చేస్తే.. మూఢనమ్మకం బలహీనుడిని చేస్తుంది. అప్పుడు ఆ మనిషి పిచ్చిపిచ్చి గా ప్రవర్తిం చడం స్టార్ట్ చేస్తాడు. తన జీవితంతో పాటు తన చుట్టూ ఉన్నవారి జీవితాలను సైతం అస్తవ్యస్తం చేస్తాడు. అలా జరిగినప్పుడు ఎంత గందరగోళం ఏర్పడుతుంది అనేదాన్ని కామికల్ వేలో ప్రెసెంట్ చేశాము. ఈ సినిమాలో సూక్తులు, ఉపన్యాసాలు ఉండవు. దేనికైనా లిమిట్ ఉండాలి.. అది నమ్మకానికి కూడా వర్తిస్తుంది. నమ్మకం మనకు బలాన్ని ఇచ్చే విధంగా ఉండాలి.. కానీ పిచ్చోడ్ని చేయకూడదు. అదే నేను ఈ కథ ద్వారా చెప్పాలి అనుకున్నాను. ఈ చిత్రంలో ప్రతి పాత్ర కొత్తగా ఉంటుంది. ఆటోమొబైల్స్ లో హీరో దర్శి, హీరో ఫ్రెండ్ వెన్నెల కిషోర్ పని చేస్తారు. ఒకరు సేల్స్ మెన్.. మరొకరు సేల్స్ సర్వీసింగ్ కన్సల్టెంట్. కిషోర్ మాట్లాడే అన్ని మాటలు ఆటోమొబైల్స్ రిఫరెన్స్ లోనే ఉంటాయి. అలా ప్రతి పాత్రకు ఒక క్యారెక్టరైజేషన్ ఉంటుంది. ప్రతి పాత్ర గుర్తుండాలని వీలైనంత వరకు ఇంట్రెస్టింగ్‌గానే క్రియేట్ చేయడం జరిగింది. అలాగే ఎవరి నమ్మకాలను వ్యక్తిగతంగా హేళన చేయకుండా చూపించాము.

**ఈ విషయంలో ఒకప్పటితో పోలిస్తే ఇప్పటి క్రియేటివ్ ఫ్రీడమ్ కి ఎక్స్ట్రా కేర్ యాడ్ అయినట్లుందా సార్..?**

అంత ప్రమాదకర కంటెంట్ ఈ సినిమాలో లేదు. అయినా కూడా చాలా కేర్ తీసుకున్నాను. నా ఉద్దేశం అనవరమైన కంట్రవర్సీ రేకెత్తించడం కాదు. నమ్మకం అనేది వ్యక్తిగతం.. మీకున్న నమ్మకాన్ని పదిమంది జీవితాలను చిన్నాభిన్నం చేసేలా నమ్మొద్దు అన్నదే నా ఐడియా. ఆ పాయింట్‌నే కామెడీగా చూపించాము. జాతకాలన్ని మూఢనమ్మకాలు.. నమ్మేవాళ్లందరూ దద్దమ్మలు అని నేను అనడం లేదు. ఎందుకంటే నాకే కొన్ని జరిగాయి.. కొన్ని జరగలేదు. అందుకే నేను జ్యోతిష్యులను కామెడియన్స్‌గా కాకుండా సీరియస్‌గానే చూపించాను.

**ఈ సినిమాలో హీరో జాతకాలు చెబుతారా? లేక జాతకాలను నమ్ముతాడా?**

ఈ చిత్రంలో హీరో జాతకాలను నమ్ముతాడు. జ్యోతిష్యం అంటేనే ఒక విచిత్రమైన కల్ట్ సైన్స్. పంచాంగం ఓపెన్ చేస్తే ఎన్ని డీటైల్స్ ఉంటాయో. అటువంటి దాన్ని బోగస్ అని అనలేము. నా ఐడియా అనేది ప్రశ్నించడం కాదు.. దుమ్మెత్తిపోయడం కాదు. నమ్మడం, నమ్మకపోవడం మీఇష్టం.. కానీ ఇలా చేస్తే కష్టాలు వస్తాయని ఆడియెన్స్‌కు చెప్పడమే ముఖ్య ఉద్దేశం.

**శ్రీదేవీ మూవీస్‌లోను, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్‌తో ఇది మూడో సినిమా. మీకు ఎలాంటి సహకారం లభించింది?**

గతంలో రెండు విజయవంతమైన సినిమాలు మా కాంబినేషన్‌లో వచ్చాయి. మా ఇద్దరి మధ్య దర్శకుడు, నిర్మాతకు ఉండాల్సిన అవగాహన చక్కగా కుదిరింది. ఈ సినిమా విషయంలో ఆయన పూర్తిగా సహకారం అందించారు. ఈ సినిమా తీసిన తర్వాత నాకు ఎలాంటి అసంతృప్తి కలుగలేదు. నేను అనుకొన్నట్టుగా, నాకు నచ్చినట్టు సినిమా తీశాను. అందుకు శివలెంక కృష్ణప్రసాద్ గారికి సినిమా పట్ల ఉన్న అభిరుచికారణం. 'సారంగపాణి జాతకమ్ సినిమా ఎందుకు చూడాలంటే? ఇటీవల కాలంలో యాక్షన్, మితిమీరిన హింసతో సినిమాలు వస్తున్నాయి. ఈ మధ్య పూర్తి వినోదభరిత చిత్రం రాలేదు. అన్ని వయసుల వారు, అన్ని వర్గాలు వారి హ్యాపీగా, ఆహ్లాదకంగా ఫ్యామిలీ మెంబర్స్ అందరూ కలిసి చూసే సినిమా.

## ప్రపంచకప్ షూటింగ్‌లో
# సురుచికి మూడో స్వర్ణం
### స్టార్ షూటర్ మనూ రజతానికే పరిమితం



**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత్ యువషూటర్ 18 ఏళ్ల సురుచి సింగ్ దూసుకొచ్చింది. మనూ భాకర్‌ను వెనక్కి నెట్టిన సురుచి ఆదివారం స్వర్ణపతకాన్ని సొంతం చేసుకుంది. దీంతో సురుచి ఖాతాలో మూడో స్వర్ణం చేరింది. పెరూ రాజధాని లిమా నగరంలో ప్రపంచ కప్ షూటింగ్ టోర్నీలో భారత్ స్టార్ షూటర్, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మనూ భాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బరిలో నిలిచింది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత మొదటిసారిగా బరిలోకి దిగిన మనూ స్వర్ణ పతకం గెలవడం ఖాయమన్న అంచనాలు అమెపై ఉన్నాయి. కానీ చివరకు అనూహ్య ఫలితం వచ్చింది. భారత్ షూటర్ సురుచి పసిడి కాంతులు వెదజల్లింది. ఒలింపిక్ మెడలిస్ట్ మనూ రజతానికి పరిమితం కావాల్సి వచ్చింది. మనూ భాకర్‌పై గెలిచిన రెండో రోజు సురుచి పిస్టల్ మళ్లీ మెరిసింది. ఈ సారి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్‌కే చెందిన సౌరభ్‌తో కలిసి సురుచి మరో పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. కాగా అంతకు ముందు వారమే అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జరిగిన ప్రపంచ కప్‌లో స్వర్ణం నెగ్గిన సురుచి ఓవరాల్‌గా ఇది మూడో స్వర్ణం. అయితే మొదటి స్వర్ణంతో పోలిస్తే మనూ భాకర్‌ను ఓడించి సాధించిన పసిడి పతకం విలువ పెద్దదిగా మారింది.

## జాతీయ రేస్ వాకింగ్‌లో..
# రామ్ బాబు, సెబాస్టియన్లకు పసిడి





**న్యూఢిల్లీ:** జాతీయ ఓపెన్ రేస్ వాకింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇరువురు అథ్లెటిక్స్ పసిడి పతకాలతో మెరిశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రామ్ బాబు పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. చండీగఢ్‌లో జరిగిన రేస్‌లో రామ్ 35 కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల 32 నిముషాల 53.50 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్ర స్థానంలో నిలిచాడు. 2022 ఆసియా క్రీడల్లో మంజు రాణితో కలిసి మిక్స్‌డ్ రేస్ వాక్‌లో కాంస్యం నెగ్గిన రామ్ బాబు జాతీయ పోటీల్లోనూ అదే జోరును కనపర్చాడు.

అయితే తన పేరిట ఉన్న జాతీయ రికార్డు 2 గంటల 29 నిముషాల 56 సెకన్లను మాత్రం సవరించ లేకపోయాడు. అదేవిధంగా 20 కిలోమీటర్ల విభాగంలో సెబాస్టియన్ స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకునానడు. 1 గంట 21 నిముషాల 46.47 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే అమిత్ 1 గంటల 21 నిముషాల 51.46 సెకన్లతో రజత పతకాన్ని దక్కించుకోగా, అమన్ జ్యోతి సింగ్ 1 గంట 22 నిముసాల 12.72 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని కాంస్య పతకాన్ని సాధించాడు.



# రాయల్ ఛాలెంజర్స్ హ్యాట్రిక్
### పంజాబ్‌పై 7 వికెట్ల తేడాతో ఆర్సీబీ ప్రతీకార విజయం

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతీకార విజయం సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో తమను చిత్తుగా ఓడించిన పంజాబ్ కింగ్స్‌పై 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. తొలుత సుయాశ్ శర్మ(2-26), కృనాల్ పాండ్యా(2-25)ల విజృంభణతో పంజాబ్‌ను 157 కట్టడి చేసిన బెంగుళూరు ఛేదనలో చెలరేగింది. ప్రత్యర్థి బౌలర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వని విరాట్ కోహ్లి (73 నాటౌట్), ఇప్యాక్ట్ ప్లేయర్ దేవ్‌దత్ పడిక్కల్ (61)లు హాఫ్ సెంచరీలతో హోరెత్తించారు. జితేశ్ శర్మ (11) సిక్సర్ బాదడంతో మరో 7 బంతులు ఉండగానే లక్ష్యాన్ని 18.5 ఓవర్లలో ఛేదించింది. ఇక సాల్ట్ 1, రజత్ 12, జితేశ్ 11.. పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, హార్‌ప్రీత్, చాహల్ తలో వికెట్ తీశారు. ఇక సొంత ఇలాకాలో పంజాబ్ కింగ్స్ ఆరంభం అదిరినా భారీ స్కోర్ కొట్టలేకపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు విజృంభించడంతో టాపార్డర్ విఫలమైంది. ఆదివారం తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన పంజాబ్ కింగ్స్‌కు శుభారంభం లభించినా కూడా పెద్ద స్కోర్ చేయలేకపోయింది. నాలుగు ఓవర్లలోనే 42 రన్స్ చేసిన పంజాబ్‌ను రాయల్ ఛాలెంజర్స్ స్పిన్నర్లు దెబ్బకొట్టారు. పవర్ ప్లే తర్వాత చకచకా వికెట్లు తీసి ఆతిథ్య జట్టును ఒత్తిడిలోకి నెట్టారు. రెండో ఓవర్ నుంచే ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (33)లు దంచారు. యశ్ దయాల్ బౌలింగ్‌లో ప్రభ్ బౌండరీ బాదగా, ప్రియాన్స్ 6, 4తో విజృంభించాడు. ఆ తర్వాత భువీని ఉతికేస్తూ ప్రభ్ మూడు ఫోర్లు సాధించి పంజాబ్ స్కోర్ 30 దాటించాడు. స్పిన్నర్ కృనాల్ పాండ్యాను రంగంలోకి దింపిన ఆర్సీబీ కెప్టెన్ ఈ జోడీని విడదీశాడు. తొలి వికెట్ పడినా పంజాబ్ బ్యాటర్లు జోరు తగ్గించలేదు. హేజిల్‌వుడ్ వేసిన పవర్ ప్లే ఆఖరి ఓవర్లో ప్రభ్ ఫైన్ లెగ్ దిశగా సిక్సర్ బాదాడు. పవర్ ప్లేలో 6-22తో పటిష్టంగా నిలిచిన పంజాబ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. రొమారియో షెపర్డ్ బౌలింగ్‌లో శ్రేయస్ పెద్ద షాట్ ఆడగా కృనాల్ పరుగెడుడూ చక్కని క్యాచ్ అందుకున్నాడు. దాంతో పంజాబ్ వికెట్ల పతనం మొదలైంది. టిమ్ డేవిడ్ త్రోతో నేహల్ వధేరా(5) రనౌటయ్యాడు. సుయాశ్ శర్మ 14వ ఓవర్లో ఇంగ్లిస్ (29), మార్కస్ స్టోయినిస్ (1)ను బౌల్డ్ చేసి పంజాబ్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు. 114కే 6 వికెట్లు పడిన దశలో శశాంక్ సింగ్ (31 నాటౌట్), మార్కో యాన్సెన్ (25 నాటౌట్)లు విలువైన ఇన్నింగ్స్ ఆడారు. ఏడో వికెట్‌కు అభేద్యమైన 43 రన్స్ జోడించి పంజాబ్‌కు పోరాడగలిగే స్కోర్ అందించారు. ఆఖరి బంతికి శశాంక్ సిక్సర్ బాదడంతో పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 రన్స్ కొట్టింది.

# ఐపిఎల్‌లో యూత్ హవా






### అదర గొడుతున్న ప్లేయర్లు
### టీమిండియాలో పోరెల్, ఆర్య, సుదర్శన్‌లకు ఛాన్స్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, సీజను 18 భారత జాతీయ జట్టుకు కొత్త రక్తాన్ని అందించేలా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఈ టోర్నీలో కనిపించిన యువ ప్రతిభ భారత్ టీ20 జట్టులోకి ప్రవేశించేందుకుతగినంత అర్హతను సంపాదించింది. మూడు అన్‌క్యాప్డ్ యువ బ్యాట్స్‌మెన్ అదరగొడుతున్నారు. వీరిలో ఒక్కొక్కరి ఆటతీరు భారత జట్టులో తగిన స్థానం దక్కించుకునేలా ఉంది. ఈ యువత తళుక్కుమంటే భవిష్యత్ టీమిండియాకు కొత్త శక్తిని అందిస్తుందని స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో భారతబ్యాటింగ్ లైనప్ఇప్పటికే బలంగా ఉన్నప్పటికీ,ప్రస్తుత ఐపీఎల్‌లో వెలుగులోకి వచ్చిన ముగ్గురు అన్‌క్యాప్డ్ బ్యాటర్లు సెలక్టర్లను ఆకర్షించడంలో విజయవంతమయ్యారు. వీరిలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన అభిషేక్ పోరెల్, పంజాబ్ కింగ్స్ తరఫున ఆడుతున్న ప్రియాంష్ ఆర్య, గుజరాత్ టైటాన్స్‌ను ప్రతినిధ్యం వహిస్తున్న సాయి సుదర్శన్‌లు ఉన్నారు. ఇక అభిషేక్ పోరెల్ ఇప్పటి వరకు 7 మ్యాచ్‌లలో 174 పరుగులు చేసి, 147.46 స్ట్రైక్ రేట్‌తో ఆకట్టుకున్నాడు. తన వికెట్ కీపింగ్ నైపుణ్యాలతో పాటు ఎడమచేతి బ్యాటింగ్ స్టైల్ ద్వారా జట్టులో వైవిధ్యం తీసుకురాగలడు. మ్యాచ్ పరిస్థితులను బట్టి తన ఆటను సర్దుబాటు చేయగలగడం అతనికిప్రత్యేకత. అతనిప్రదర్శనను చూసిన వారెవరికైనా ఇదిభవిష్యత్ భారతటీ20 జట్టుకు ఉపయోగపడే విలువైన స్కిల్‌సెట్‌గా అనిపించకమానదు. ఇక టోర్నమెంట్‌ను ఊపెత్తేలా చేసిన మరో పేరు ప్రియాంష్ ఆర్య. అతను కేవలం 7 మ్యాచ్‌ల్లోనే 232 పరుగులు చేసి, 209.01 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌ను నమోదుచేశాడు.నాణ్యమైన బౌలింగ్‌ను ధైర్యంగా ఎదుర్కొంటూ, ఎలాంటి వెనుకడుగు వేయకుండా ఆటను సాగిస్తున్న అతని ధోరణి ఆకర్షణీయంగా మారింది. ఆర్యలాంటి ఆటగాడు టాప్ ఆర్డర్‌లో త్వరిత పరుగులకు దారితీసే సామర్థ్యాన్ని కలిగి ఉండటం జట్టుకు పెద్దలాభం. కాగాతొలుత 2023 ఫైనల్‌లో నిలిచిన సాయి సుదర్శన్, ఇప్పుడు ఈ ఐపీఎల్‌లో తన స్థిరమైన ప్రదర్శనతో మళ్లీ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్ తరపున కేవలం 7 మ్యాచ్‌లలోనే 365 పరుగులు చేసి, 52.14 సగటుతో పాటు 153.36 స్ట్రైక్‌రేట్‌తో చెలరేగి ఆడాడు.ఎడమచేతి బ్యాట్స్‌మెన్‌గా స్పిన్,పేస్ రెండింటినీ ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో రాణిస్తున్న సుదర్శన్, భారత బ్యాటింగ్‌లో యాంకర్ పాత్ర పోషించగలవాడు. అతని శాంతమైన తత్వం, సాంకేతిక పరంగా పటుత్వం అతన్ని మెగా టోర్నీలకు సిద్ధంగా ఉన్న ఆటగాడిగా నిలబెడుతోంది. ఈ ముగ్గురు ఆటగాళ్లను చూస్తే, భారత క్రికెట్‌కు ఎదురుగా ఉన్న భవిష్యత్ ఎంతో ఉజ్వలంగా కనిపిస్తోంది. వీరి లాంటి యువత ఎంట్రీ ఇవ్వడం జట్టుకు నూతన శక్తిని, పోటీని కలిగించడమే కాకుండా, ప్రస్తుత ఆటగాళ్లను తమ స్థానాన్ని నిలుపుకునేందుకు మరింత కష్టపడేలా చేస్తుంది. ఐపీఎల్ వేదికగా తళుక్కుమన్న ఈ యువ బ్యాట్స్‌మెన్ త్వరలో టీమిండియా బ్లూ జెర్సీలో దర్శనమిచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.





# వరల్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫయింగ్‌లో ఫైనల్స్‌కు అనాహత్, చోత్రాని

**న్యూఢిల్లీ:** ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ ఆసియా క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో భారత్ రైజింగ్ స్టార్స్ అనాహత్ సింగ్, వీర్ చోత్రాని ఫైనల్లోకి దూసుకెళ్లారు. కౌలాలంపూర్‌లో భారత్ కాలమానం ప్రకారం ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్లో ఐదో సీడ్, 17 ఏళ్ల అనాహత్ 11-2, 11-7, 11-6తో హాంకాంగ్‌కు చెందిన హెలెన్ టాంగ్‌పై విజయం సాధించింది. 21 నిముసాల్లో ముగిసిన పోరులో అనాహత్ తన ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. ఇప్పటి వరకూ ఈ ఇద్దరి మధ్య ఐదు మ్యాచ్‌లు జరగ్గా, అన్నింటిలోనూ అనాహత్ విజయం సాధించడం విశేషం. ?ఇక ఫైనల్లో హాంకాగ్‌కు చెందిన టోబీ ట్సెతో అనాహత్ తలపడనుంది. కాగా భారత్ మరో ప్లేయర్, రెండో సీడ్ ఆకాంక్ష పరాజయం పాలైంది. ఆకాంక్ష 3-11, 10-12, 12-10, 8-11తో టోబీ ట్సె చేతిలో ఓడింది. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ ప్లేయర్ వీర్ చోత్రాని కూడా ఫైనల్లో అడుగుపెట్టాడు. సెమీ ఫైనల్లో వీర్ చోత్రాని 11-7, 11-6, 7-11, 11-4తో ఎనిమిదో సీడ్, హాంకాంగ్‌కు చెందిన సీడ్ చి హిమ్ వాంగ్‌పై విజయం సాధించాడు. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన ప్లేయర్లు మే 9 నుండిఇ 17 వరకూ చికాగోలో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధిస్తారు.

# మధ్యతరగతికి అందని ద్రాక్ష పసిడి

**ముంబై, ఏప్రిల్ 20:** ఇవాళున్న పరిస్థితుల్లో ఫంక్షన్లొస్తే టెన్షన్లే. సగటు తండ్రి గుండెల్లో గులకరాయి పడ్డట్టే. ఇకమీదట కాసుబంగారమైనా స్టేటస్ సింబలే. ముఖ్యంగా ఆడపిల్ల పెళ్లికి పూనుకుంటే.. ఆ కుటుంబం బడ్జెట్ లెక్కలు పూర్తిగా మారిపోతాయి. అమ్మాయి నగలకు ఎన్ని లక్షలు ఖర్చు పెట్టావని చూడరు.. మీ అమ్మాయికి ఎన్ని తులాలు పెడుతున్నావనే లెక్కలే ఆరా తీస్తారు అవతలి వాళ్లు. అందుకే పెళ్లికి జ్యుయెలరీ షాపింగ్ అంటే ఆషామాషీ కాదు. పైగా బంగారం ధరలు పెరిగినంత వేగంగా మధ్యతరగతి కుటుంబాల



ఆదాయం పెరగడం లేదు. వేతన జీవుడి జీత భత్యాలు ఏటా పది లేదా పదిహేను శాతమే పెరుగుతాయి. ముఖ్యంగా అల్పాదాయ వర్గాల వారైతే అంతకంతకూ ఆర్థికంగా కుంగిపోతూనే ఉన్నారు.ఒక సర్వే ప్రకారం ఒక మధ్యతరగతి కుటుంబం సగటు వార్షికాదాయం 5 లక్షలకు అటూఇటూనే. లోయర్ మిడిల్‌క్లాస్ మంత్లీ యావరేజ్ ఇన్‌కమ్ 33 వేలు. వీటిలో 19 వేల దాకా నెలవారీ ఖర్చులు పోనూ మిగతాది పొదుపు చేసుకోవడమో, బంగారం కొనిపెట్టుకోవడమో చేసేవాళ్లు. కానీ.. అంతంత మాత్రంగా నడిచే అనేక రంగాల్లో శాశ్వత ఉపాధి అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. పడుతూ లేస్తున్న రియలెస్టేట్ లాంటి కొన్ని సెక్టార్స్‌లో ఐతే కూలీనాలీ చేసుకుని బతికేవాళ్లు, చిన్నసైజు జీతగాళ్లు ఆర్థికంగా అంతకంతకూ చితికిపోతున్నారు. ఒక నెల్లో వచ్చిన రాబడి మరుసటి నెల్లో వస్తుందన్న గ్యారంటీ ల్లేవు. అయితే పదోపదిహేనో వేలకు నెలంతా పనిచేసుకుని ఆ జీతంరాళ్ల మీదే బతుకుబండిని లాగేవాళ్లు.. బంగారం వైపు చూసే అవకాశాలే లేవిప్పుడు. బ్రాండెడ్ బంగారం కొనుక్కునే బడా ఫ్యామిలీలు సైతం ఇప్పుడున్న ధరలతో బెంబేలెత్తిపోతున్నాయి. మరి.. పదికాసుల గొలుసు లేందే మెడ బోసిపోయినట్టుండే మధ్యతరగతి మగువల పరిస్థితి మరీ దారుణం. నెలకు వెయ్యో రెండువేలో మిగలబెట్టుకుని.. జ్యుయెలరీ షాపుల్లో పొదుపు స్కీములు కట్టుకుని.. ఏడాది కాగానే ఏదైనా వస్తువు కొనుక్కునేవాళ్లు కొందరు. పుట్టినరోజుకో పెళ్లిరోజుకో రెండుగ్రాముల ఉంగరమైనా తీసుకుందామని ఆశపడే వాళ్ల గుండెలు గుభేల్ మంటున్నాయిప్పుడు. సాంప్రదాయం కోసమో, కుటుంబ గౌరవం కోసమో, బంధుగణంలో పరువు పోతుందన్న బెంగతోనో కొన్నిసార్లు బంగారం కొనుగోలు చేయడం తప్పదు. తులమో అరతులమో కొనుక్కోవాల్సిన ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో మధ్యతరగతి జీవుడు ఏం చేస్తాడు.. అప్పోసప్పో చేసైనా సరే జ్యూవెలరీ షాపింగ్ చేస్తాడు.. ఆవిధంగా చేతులారా ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయి ఇల్లు గుల్ల చేసుకోకతప్పదా..? అందుకే.. లక్ష అనే ఆ రెండక్షరాలూ సగటు మధ్యతరగతి జీవుణ్ణి పీడకలలా వెంటాడుతున్నాయి.

# బ్యాంక్ ఖాతా లేకున్నా చెల్లింపులు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం పెరగడంతో నేడు డబ్బు లావాదేవీలలో భారీ మార్పు వచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నాయి. చిన్నపాటి చెల్లింపుల నుంచి ఫీజు చెల్లింపుల వరకు కూడా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. డిజిటల్ చెల్లింపు సౌకర్యాలను అందించే ప్లాట్‌ఫామ్‌లు ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడానికి కొత్త లక్షణాలను కూడా ప్రవేశపెడుతున్నాయి. లక్షలాది మంది వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే ఒక ఫీచర్‌ను కూడా ఫోన్‌పే ప్రవేశ పెట్టింది. అవసరమైన సమయాల్లో తన వినియోగదారులకు సహాయం చేయడానికి ఫోన్‌పే యుపిఐ సర్కిల్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ సహాయంతో వినియోగదారులు తమ కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు యుపిఐ చెల్లింపులు చేయగలుగుతారు. బ్యాంకు ఖాతా లేని లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఉపయోగించని వారికి ఈ ఫీచర్ ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.





అలాంటి వినియోగదారులు యుపిఐ ఉపయోగించే వారి స్నేహితులకు చెల్లింపులు చేయగలుగుతారు.

**ఎన్‌పిసిఐ ఒక పెద్ద సమస్యను పరిష్కరించింది:** ఈ ఫీచర్‌ను యుపిఐ ప్రారంభించింది. ఎన్‌పిసిఐ గతంలో దీన్ని గూగుల్ పే యాప్‌కు మాత్రమే పరిమితం చేసింది. కానీ ఇప్పుడు దీనిని ఫోన్‌పేలో కూడా అందుబాటులోకి తెచ్చారు. ఫోన్‌పే తన అధికారిక ఎక్స్ ఖాతా నుండి ఒక పోస్ట్ ద్వారా యుపిఐ సర్కిల్ ఫీచర్ రాకను ప్రకటించింది. బ్యాంక్ ఖాతా లేదా నెట్ బ్యాంకింగ్ సౌకర్యం లేని సభ్యులకు మీరు ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలనుకుంటే మీరు ముందుగా ఆ సభ్యుడిని ఫోన్‌పే ఖాతాకు జోడించాలి. దీని తర్వాత మాత్రమే మీరు వారికి యుపిఐ చెల్లింపులు చేయగలుగుతారు. ప్రకటన సభ్యులందరూ చెల్లింపు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే, చెల్లింపు అభ్యర్థన ప్రాథమిక సభ్యునికి చేరుతుంది. ఆ తర్వాత మీరు చెల్లింపును సులభంగా చేయగలుగుతారు. యూపీఐ సర్కిల్ ఫీచర్‌ను ఉపయోగించడానికి ముందుగా మీ స్మార్ట్‌ఫోన్‌లో ఫోన్‌పే యాప్‌ను తెరవండి.ఇప్పుడు మీరు యాప్‌లో కిందికి స్క్రోల్ చేసినప్పుడు మీకు యుపిఐ సర్కిల్ ఎంపిక కనిపిస్తుంది. యుపిఐ సర్కిల్ ఎంపికపై క్లిక్ చేసిన తర్వాత మీరు మీ సన్నిహితులు, కుటుంబ సభ్యులను మీ ఖాతాకు జోడించవచ్చు. ప్రాథమిక వినియోగదారులు తమ యాప్‌కు ద్వితీయ వినియోగదారులను జోడించడానికి యుపిఐ ఐడి లేదా క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించవచ్చు. సభ్యులను జోడించిన తర్వాత మీరు ఇతరులకు ఆన్‌లైన్ చెల్లింపులను సులభంగా చేయవచ్చు. ఇక్కడ ప్రాథమిక వినియోగదారుడు యూపీఐ సర్కిల్‌ను సృష్టించవచ్చు.

## వాణిజ్యం

# లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి

**ముంబై, ఏప్రిల్ 20:** దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్‌ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించి పోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ.50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షిం చడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధికవిలువ కొనుగోళ్లకు రసీదులు,



ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులుచెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణా సరిహద్దుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షి తంగా ఉండటానికి ఆదాయ వనరు ల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి. అవ సరమైనప్పుడు మీపన్ను రిటర్న్‌లలో ఎల్లప్పుడూ అధిక విలునవైన లావాదేవీలను వెల్లడించడం మంచిది.

# మార్కెట్‌కు 'ఇవి' కార్ల క్యూ..

**ముంబై, ఏప్రిల్ 20:** ఎంజీ విండ్సర్ ఈవీ సెప్టెంబర్ 2024లో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. టాటా నెక్సాన్ 'ఇవి' అధిగమించి తనదైన ముద్ర వేసింది. ప్రస్తుతం విండ్సర్ 'ఇవి' 37.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో అమర్చబడిఉంది. ఈ కారు 331 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. అయితే తాజాగా ఎంజీ విండ్సర్ 50 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికను ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ నెలలో అంటే ఏప్రిల్ 2025లో ప్రారంభించాలని భావిస్తున్న ఈ లాంగ్‌రేంజ్ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 460 కిలోమీటర్లు ప్రయాణించే అవకాశం ఉంది. హ్యుందాయ్ భారత మార్కెట్లో టాటా నెక్సాన్ 'ఇవి' వంటి వాటికి పోటీగా కొత్త కాంపాక్ట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీను లాంచ్ చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి వివరాలు తక్కువగా ఉన్నప్పటికీ ఎలక్ట్రిక్ వెన్యూ 2025 చివరి నాటికి దేశంలో విడుదల కానున్న నెక్స్ట్‌జెన్ ఐసీఈ వెన్యూ ఆధారంగా ఉంటుందని భావిస్తున్నారు. వెన్యూ ఈవీ బహుశా ఈజీఎంపీ(కే) ప్లాట్‌ఫారమ్ ఆధారంగా పని చేస్తుంది. ఇది రాబోయే ఇన్‌స్టర్ ఆధారిత ఈవీ కోసం కూడా ఉపయోగించే ఉంది. అయితే ఈ కారు గురించి ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. వెన్యూ 'ఇవి' ఒకే చార్జ్‌పై దాదాపు 400 కిలోమీటర్ల క్లెయిమ్ రేంజ్‌తో వస్తుందని నిపుణులు అంచనా వేస్తుంది. కియా ఫిబ్రవరి 2025లో భారత మార్కెట్లో సైరోస్‌ను ప్రారంభించింది. ఈ సంవత్సరం చివరి నాటికి లేదా 2026 ప్రారంభంలో ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ భారత మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. సైరోస్ 'ఇవి' అప్‌డేటెడ్ బంపర్లు, కొత్త ఏరోఎఫిషియన్సీ అల్లాయ్ వీల్స్, కొన్ని 'ఇవి' నిర్దిష్ట బ్రాండింగ్‌లను పొందుతుందని అంచనా వేస్తున్నారు.

# భారత జాబ్ మార్కెట్ భేష్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** అంతర్జాతీయ అనిశ్చితుల్లోనూ భారత ఉద్యోగ మార్కెట్ బలంగా నిలబడిందని, పలు రంగాల్లో నియామకాలు మెరుగ్గా సాగాయని మైఖేల్ పేజ్ ఇండియా (అంతర్జాతీయ నియామకాల సంస్థ) ఎండి నిలయ్ ఖండేల్‌వాల్ తెలిపారు. సాంకేతిక నైపుణ్యాల్లో లోతైన అనుభవం, వ్యయ నియంత్రణలు, సిబ్బంది కొత్త నైపుణ్యాలను వేగంగా అలవరుచుకోవడాన్ని భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి మందగమనంతో అంతర్జాతీయంగా కొన్ని ప్రాంతాల్లో నియామకాల పట్ల అప్రమత్త ధోరణి నెలకొనగా, భారత్‌లో మాత్రం నిపుణులకు డిమాండ్ ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా టెక్నాలజీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ఈ పరిస్థితి ఉన్నట్లు తెలిపారు. స్టెమ్ విభాగంలో ఆధిపత్యంతో భారత్ నైపుణ్య కేంద్రంగా కొనసాగుతోందని, పోటీతో కూడిన వేతనాలు, ప్రభుత్వ మద్దతుతో నైపుణ్యాల కల్పన, అంతర్జాతీయ క్యాపబులిటీ కేంద్రం (జిసిసిలు) విస్తరణ



ఇందుకు మద్దతుగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. జిసిసిలు ఎఐ, ఆటోమేషన్, ఆర్‌అండ్‌టిపై దృష్టిసారించడం వల్ల ఆవిష్కరణలకు భారత్ కీలక కేంద్రంగా మారినట్లు చెప్పారు. స్కిల్ ఇండియా, ఎఐ ఆధారిత నైపుణ్యాల అభివృద్ధి నిపుణులకు ఉపాధి అవకాశాలను పెంచుతాయన్నారు. భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించాలంటే, నైపుణ్యాల అభివృద్ధిని వేగవంతం చేయాలంటూ, ఎఐ, సెమీ కండక్టర్ పరిశ్రమల్లో అధిక నైపుణ్య మానవ వనరుల అవసరం ఉంటుందని సూచించారు. ఉద్యోగం-వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం పెరుగుతున్నందున ఉత్పాదకత ఆధారిత పని నమూనాలపై కంపెనీలు దృష్టిసారించాల్సి ఉంటుందన్నారు. ఈవై జిసిసి సర్వే, 2024ను ఉదహరిస్తూ, అంతర్జాతీయ సంస్థల్లో 50శాతం భారత్‌లో తమ జిసిసి కార్యకలాపాలను విస్తరించాలని చూస్తున్నట్లు తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.